# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

గురువారము, మార్చి 20, 2003

11వ శా. స. X స. వాల్యూం -- IV నంబరు --4

శక సంవత్సరము - 1924, ఫాల్గుణం - 29

**THURSDAY, THE 20th MARCH, 2003**

**11 L.A. X S. VOL-- IV No. - 4**

29 - PHALGUN , 1924 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**

**PUBLIC GARDENS**

**HYDERABAD**

**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

# ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ ఆర్. ప్రకాష్ రెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా. కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| | | శ్రీ ఎస్. వెంకటేష్ |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ యు. జగదీశ్వర్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎం. పాండురంగాచార్య |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

## ( పదవ సమావేశము )
**గురువారము, మార్చి 20, 2003**

**సభ ఉ. గం. 8.30 ని.లకు సమావేశమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు )**

----------

### విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
4. జీరో అవర్
5. అర్జీల సమర్పణ

6. స్పెషల్ మెన్షన్

7. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

1. రాష్ట్రంలో పాఠశాల విద్యాభివృద్ధికై ప్రభుత్వం తీసుకొన్న చర్యల గురించి

8. ప్రకటన

కొన్ని బిల్లులకు సవరణల ప్రతిపాదనలను స్వీకరించడంపై

9. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

2. రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాలలోని గిరిజనులకు సంబంధించిన సమస్యల గురించి

10. ప్రభుత్వం దృష్టికి తేబడిన అత్యంత ప్రజా ప్రాముఖ్యము గల విషయము

అనంతపురం జిల్లాలోని నల్లమడ, తనకల్లు మండలాలలో తిప్పయ్యగారి పల్లి, నాయనిచెరుపల్లి సమీపాన వంతెనలను నిర్మించుట గురించి

11. 2003-04 సం.నకు గాను వార్షిక ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్)

డిమాండ్లపై చర్చ

| | | |
|---|---|---|
| అభ్యర్థన నెం. XXX (30) | – | సహకారం |
| అభ్యర్థన నెం. XXVII (27) | – | వ్యవసాయం |
| అభ్యర్థన నెం. XXXVIII (38) | – | పౌర సరఫరాల నిర్వహణ |
| అభ్యర్థన నెం. XXVIII (28) | – | పశుసంవర్ధన, మత్స్యాగారములు |

---------

## సభా కార్యక్రమము

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి(మడకశిర): నల్లబెల్లం

( అధికార పక్షం నుండి నవ్వులు)

అధ్యక్షా, రైతుల సమస్య అంటే నవ్వులాట క్రింద వుంది. రైతులు అనేటువంటి పదం ఈ సభలో అన్‌పార్లమెంటరీ వర్డ్ అయిపోయింది. నల్లబెల్లం వాళ్లకు గిట్టుబాటు ధర లేక ఆందోళన చెందుతుంటే, వాళ్లను పట్టించుకోకపోవడం ఇది ఎక్కడి న్యాయం అండి? ఈ గవర్నమెంటు ఏమి చేస్తుందండి?

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రెకల్): అధ్యక్షా, ఎస్.సి, ఎస్.టి లకు సంబంధించిన రిజర్వేషన్లు లేకుండాపోయింది. ఇది .....

MADAM SPEAKER: I have received two notices of Adjournment Motion.

1. Adjournment Motion given notice of by Dr.Y.S.Rajasekhara Reddy and others regarding failure of the Government in providing the minimum support price in purchase of the black jaggery through MARKFED and also foisting false cases on the farmers who produced black jaggery, causing huge loss to the farmers and are constrained to commit suicides and

2. Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah and Sri Sunnam Rajaiah regarding withdrawal of reservations for SCs and STs for admission into Business School, IIIT and Hyderabad public schools at Begumpet and Ramanthapur, which is followed since 30 years have been disallowed.

(అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, వారికి రిజర్వేషన్లు లేకుండా చేయడం న్యాయం కాదు కదా. వాళ్లు మాకు చాలా రిప్రసెంటేషన్స్ ఇచ్చారు.

మేడమ్ స్పీకర్: డిమాండ్స్‌లో మాట్లాడండి. I will allow you to discuss.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, ఈ నల్లబెల్లం విషయమై ప్రభుత్వాన్ని స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. వాళ్ల సమస్యలు ప్రభుత్వం తీర్చకపోతే ఎవరు తీరుస్తారండి?

మేడమ్ స్పీకర్: క్వశ్చన్ అవర్ ఏమి చేద్దాం, ఎట్లా జరిపిద్దాం? What is this? డిమాండ్స్‌లో మాట్లాడండి. I will allow you to discuss. It is not proper. ప్రతిరోజు ఒక ఇరవై నిమిషాలు పోవాలని పెట్టుకున్నారా.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, అడ్‌జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చే అధికారం మాకు వుంది కదా.

మేడమ్ స్పీకర్: రూల్ చదువుకోండి. I will be very happy.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: మేడమ్, దయచేసి ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, రైతుల సమస్య అంటే వాళ్లకు నవ్వులాటగా వుంది.

మేడమ్ స్పీకర్: మీరు డిమాండ్స్‌లో మాట్లాడండి లేదంటే నోటీసు ఇవ్వండి . మీ పార్టీకి ఎప్పుడు అవకాశం వస్తుందో, అప్పుడు ఇస్తాము. అంతా మీరే చెబితే ఎట్లా అండి. Come in another form. I will allow you to discuss.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: మేడమ్ , రైతుల మీద కేసు పెట్టడం ఎక్కడి అన్యాయం అండీ, నల్లబెల్లం పండించుకోవడం తప్పో చెప్పండి. ఇది చట్ట వ్యతిరేకమా?

శ్రీ నోముల నరసింహయ్య: మేడమ్, ఏదో ఒక మాట చెప్పమనండి.

మేడమ్ స్పీకర్: మీకు డిమాండ్స్ ఉన్నాయి కదా. డిమాండ్స్‌లో మాట్లాడండి, లేదంటే నోటీస్ ఇవ్వండి, ఇంకొక ఫార్మ్‌లో రండి అప్పుడు అలవ్ చేస్తాను, మీకు నచ్చినట్లు మాట్లాడండి, ఎవరూ వద్దనరు. ఇప్పుడు క్వశ్చన్ అవర్ వుంది కదా?

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: అధ్యక్షా, దయచేసి స్టేట్‌మెంట్ ఇప్పించండి.

మేడమ్ స్పీకర్: స్టేట్‌మెంట్ ఇస్తారా అండీ, Minister for Revenue, are you ready to give a Statement?

SRI P.ASHOKGAJAPATHI RAJU: Madam Speaker, I would like to bring the rule position clearly to you because we have been wasting the time of the House. Now, I would like to draw your attention to Page 496 of Kaul and Shakdher. This is the Ruling given by the first Speaker, Malvankar with regard to Adjournment Motion.

An Adjournment Motion is really a very exceptional thing, because Hon'ble Members will see that to allow a matter to be discussed in the House in respect of which no previous notice is given and which is not placed on the Order Paper, is doing injustice to a large number of absent Members. Therefore, the practice has been that nothing will be introduced extraneously in the Order Paper of the day unless the occasion is of such a character that something very grave, something which affects the whole country, its safety, its interests and all that is happening, and the House must pay its attention immediately. Then only an Adjournment Motion can be conceived. Adjournment Motions are not included in the Order Paper unless the extent of the matter, its importance, its gravity justifies it.

Then I also draw your attention to Page 498 of Kaul and Shakdher.

The contents of the notice are kept secret and are not divulged to members or to the press. It is also not open to a member to give publicity to his notice of an Adjournment Motion or to give it to the press to publish it before it is brought before the House, and any lapse in this regard is treated as a Breach of Rules.

Besides this, I also draw the attention of the House to Rule 38 of the Rules. Madam Speaker, Rule 38 talks of inviability of the Question Hour.

Rule 38 is unless the Speaker otherwise directs, the first hour of every sitting shall be available to the asking and answering of questions.

శ్రీ నోముల నర్సింహయ్య: ఈ రూల్స్ అనేవి ఇతరులకి తప్ప, వారికి అక్కరలేదు.

శ్రీ పి. అశోక గజపతి రాజు: అధ్యక్షా, ప్రతిరోజు మాకు ఇదే సమస్య, ఈ ఇష్యూ ఏమిటి? Does this endanger the safety of the country? Rules are there to be followed. This is nothing but total diversion of the Rules. The Government will do as the Speaker directs.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి(పులివెందుల): అధ్యక్షా, మంత్రి గారేమో, కౌల్ అండ్ షక్దార్ కోట్ చేశారు. ఇది అడ్జర్న్‌మెంట్ మోషన్ కేవలం సేఫ్టీ ఆఫ్ ది కంట్రీ ఇన్‌వాల్వ్ అయినప్పుడు మాత్రమే తీసుకురావాలని మంత్రి గారు వక్కాణించారు. అవి పార్లమెంట్ గురించి ఫ్రేమ్ చేసిన రూల్స్. రాష్ట్రానికి సంబంధించిన పరిస్థితులు మనం అనుభవించుకోవలసి ఉంటుంది. కన్వెన్షన్స్‌ను బట్టి పోవలసిన అవసరం వుంది. రాష్ట్రంలో అడ్జర్న్‌మెంట్ మోషన్ అత్యంత ప్రజా ప్రాముఖ్యం గల విషయమని దీని ద్వారా తీసుకురావడానికి రూల్స్ పర్మిట్ చేస్తున్నాయి. ఆ మేరకు మా దృష్టిలో రైతులు నల్లబెల్లం అమ్ముకోలేక ఆత్మహత్యలకు దారి తీస్తున్నాయని, దానిని గురించి ప్రజాప్రాముఖ్యం గల విషయమని అనుకొని మేము తీసుకొచ్చాము. కాని, మీరు అలా అనుకోవడం లేదు. రైతుల ఆత్మహత్యలు మీకు లెక్క లేదు, ఇది ఎక్కడి అన్యాయం? మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వవలసిన అవసరం చాలా వుందని గట్టిగా చెబుతున్నాము. వారి ఇబ్బందులను ఇక్కడికి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నాము. ఇది తప్పెలా అవుతుంది. అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వడమే తప్పని మంత్రి గారు అంటే దానికి మేము ఏమి చేయాలి?
ఉ.8.40

ఇది చాలా అవసరమని చెప్పడానికి ప్రయత్నం చేస్తు న్నాము . సబ్జెక్టులోకి వెళ్లడం లేదు . ఆయన, కేవలం సైన్యం వున్నంతమాత్రాన యుద్ధం చేయాలని చెప్పడం లేదు . న్యాయమైన కోరికల కోసం రైతులు పోరాడుతుంటె అరెస్టు చేస్తున్నారు, జైళ్లకు పంపుతున్నారు . ఇబ్బందులు కలుగచేస్తున్నారు . కాబట్టి, దీనికి సంబంధించి ఒక ఎడ్జురన్‌మెంటు మోషన్ ఇచ్చాము . మీరు రిజెక్టు చేశారు . కనీసం స్టేటుమెంటు అయినా ఇప్పించండి? రైతుల సమస్యల గురించి పట్టించుకోకపోతే ఈ హౌసు ఎందుకు? ఈ హౌసు వుండి ప్రయోజనం ఏమిటి? ఏ విధంగా ప్రజలకు మేలు చేస్తారు?

శ్రీ ఇ . దయాకరరావు (వరదన్నపేట):- ప్రతి రోజు కూడా చాలా టైమ్ వెస్టు చేస్తున్నాము . ఇవాళ డిమాండ్సు ఉన్నాయి . డిమాండ్సు మూవ్ చేసినప్పటి నుంచి కేవలం ఎగ్రికల్చరులో శ్రీ చిన్నారెడ్డిగారు ఒక్కరు మాత్రమే మాట్లాడారు . ఇంకా అన్ని పార్టీల వారు మాట్లాడాలి . మాట్లాడాల్సినవి ఇంకా 18 డిమాండ్సు వున్నాయి . వాటి మీద మాట్లాడడానికి అవకాశం వుంది . మ . 12 .00 గంటల తరువాత డిమాండ్సు మీద మాట్లాడవచ్చు . దయచేసి, అర్థం చేసుకోవాలి . అన్ని డిపార్టుమెంట్లు వున్నాయి. దేనిమీద కావాలంటె, దాని మీద మాట్లాడవచ్చు . శ్రీ రాజశేఖరరెడ్డిగారు కోపరేట్ చేస్తామని నిన్న చెప్పారు . రోజూ టైమ్ వేస్టు అవుతున్నది . డిమాండ్సు ఉన్నాయి, వాటి మీద మాట్లాడడానికి అవకాశం వుంది . దయచేసి అర్థం చేసుకోవాలని కోరుతున్నాను .

శ్రీ నోముల నర్సింహయ్య :- శ్రీ అశోకగజపతిరాజుగారికి ధన్యవాదాలు . నోరు లేని ఎస్‌సి, ఎస్‌టి వారికి సంబంధించిన అంశం ఇన్‌వాల్వు అయింది . లార్జర్ ఇంటరెస్టు ఇన్‌వాల్వు అయింది . వ్యక్తులకు సంబంధించి అధికార పక్షం వారు వాయిదా తీర్మానం ఇచ్చారు . ఆరోజు లేనిది – ఆ రోజు వారి కళ్లకు అగుపించదా? అర్జెన్సి కాదా? అలా ఇంటర్‌ప్రిట్ చేయడం ఏమిటి? ఇదిసరైనది కాది . ఎట్లా తోస్తే అట్లా ఇంటర్‌ప్రిట్ చేస్తే ఎట్లా?

శ్రీ పి . అశోకగజపతిరాజు :- మూడు రోజులలో చర్చ పూర్తి కావాలి . అయిపోయింది . ఈరోజు 11వ రోజు, ఎగ్రికల్చరు డిమాండు వుంది . అంతేకాకుండా, ఎన్నో సార్లు చర్చ అయింది . రికార్డు చూస్తే అర్థం అవుతుంది . మనం అన్ని విషయాలు చర్చించే అవకాశం వుంది . అది ఒక పద్ధతి . ఆ పద్ధతి అవలంభిస్తే బాగా వుంటుంది . నేను తమద్వారా ఫోర్ లీడర్సుకు ప్రత్యేకంగా నా ప్రార్థన అదే . దయచేసి, let us make this Assembly vibrant and accountable. Through this House, the Government is accountable to the people.

డా . ఎస్ . రాజశేఖరరెడ్డి ః-ఇప్పుడు సమయం వేస్టు చేసిరిది ఎవరు అనేది తేటతెల్లం గా అర్థం అయింది . గవర్నమెంటు స్టేటుమెంటు ఇవ్వాలని అడిగాము . దానికి కౌల అండ్ షక్దర్ నుంచి పుంఖానుపుంఖాలుగా కోట్ చేసి, సమయాన్ని ఎవరు వేస్టు చేశారు . ఇప్పటికైనా ఒక మాట చెప్పండి? స్టేటుమెంటు కావాలని అడిగాము – ఇస్తారా లేదా? రైతుల సమస్య పట్ల స్పందించే విధి ఈ ప్రభుత్వానికి వుందా లేదా? ఒక మాట చెప్పండి? కౌల్ అండ్ షక్దర్ మాకూ తెలుసు . మీ అంత కాకపోయినా ఎక్కువో తక్కువో తెలుసు .

శ్రీ పి . అశోకగజపతిరాజు ః- తమరికి మొదటే మనవి చేశాను . తమరు ఎట్లా డైరెక్టు చేస్తే అట్లా చేస్తుంది ఈ ప్రభుత్వం ....

మేడమ్ స్పీకరు ః- డిమాండ్సుపై మ . 12 .00 గంటలకు రెగ్యులర్‌గా బిజినెస్ తీసుకోవాలి అనుకున్నాము . మీరు ఎట్లాగూ డిమాండ్సుపై డిస్కస్ చేయవచ్చు . ఎగ్రికల్చరు వుంది, సోషల్‌వెల్ఫేర్ వుంది . మీరు మాటాడవచ్చు . మీకు అవకాశం ఇస్తాను . క్వశ్చన్ అవర్‌కు పోదాము .

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వ్రాత పూర్వక సమాధానములు

## వరంగల్ జిల్లా పెద్దకోడెపాక గ్రామంలో మహిళలపై విచక్షణా రహితంగా లాఠీఛార్జి

ప్రశ్న నెం.201( 6737)

సర్వశ్రీ ఎం . వి . మైసూరారెడ్డి(కమలాపురం), జే .సి . దివాకరరెడ్డి(తాడిపత్రి), బి . సారయ్య(వరంగల్) – గౌరవనీయులైన హోంశాఖ మంత్రిగారు దయచేసి ఈ కింది సమాచారం తెలియచేసారాః

అ) వరంగల్ జిల్లా, శాయంపేట మండలం, పెద్దకొడెపాక గ్రామంలో 9 .1.2003 తేదీన మహిళలు, పిల్లలు, వృద్ధులను వారి గృహాల నుండి బయటకి లాగి పోలీసులు విచక్షణారహితంగా కొట్టి లాఠీఛార్జికి పాల్పడిన విషయం వాస్తవమేనా,

ఆ) పోలీసులు జరిపిన క్రూరమైన లాఠీచార్జీలో 45 సంవత్సరాల వయస్సు గల దళితుడు మరణించిన విషయం కూడా వాస్తవమేనా,

ఇ) అయితే, పోలీసు సిబ్బంది పై తీసుకొన్న చర్య ఏమిటి?

**హోంశాఖ మంత్రి(శ్రీ టి . దేవేందర్ గౌడ్ )ః**

అ) లేదండి.

ఆ) లేదండి .

సి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు .

శ్రీమతి కొండ సురేఖ (శాయంపేట)ః- అధ్యక్షా, వరంగల్‌జిల్లా, శాయంపేట మండలం, పెద్దకొడెపాక గ్రామంలో ది . 9.1.2003 న మహిళలు, వృద్ధులు, పిల్లలను గృహాల నుంచి బయటకి లాగి పోలీసులు వచక్షణారహితంగా కొట్టి లాఠీచార్జికి పాల్పడిన విషయం వాస్తవమా అంటె, లేదు అండి అని సమాధానం ఇచ్చారు . చనిపోలేదని, ఈ ప్రశ్న ఉత్పన్నం కాదని

సమాధానం చెప్పారు . ఆ రోజు ఎస్పి . గారు ఇచ్చిన పేపరు స్టేటుమెంటు వుంది . మృతి యాదృచ్ఛికంగా జరిగిందన్నారు . అక్కడ శైలజ అనే అమ్మాయిని రేప్ చేసి హత్య చేశారు . ఇద్దరు మీద అనుమానం వచ్చి గ్రామస్తులు వారిపై ఏక్షన్ తీసుకోవాలని ధర్నా కూర్చున్నారు . అప్పుడు పోలీసు వారు వచ్చి వెళ్లిపోవలిసిందిగా కోరారు . అప్పుడు వారు, అమ్మాయికి న్యాయంచేయాలని అన్నారు . బ్రతుకుదెరువు కోసం నల్లగొండ నుంచి వచ్చిన కుటుంబం అది . వెళ్లిపోవాలని ఫోర్సు చేయడం జరిగింది . వారందరు కూడా, ఆవేదనతో, ఎమోషనల్‌గా వుండి, వారి మీద చర్య తీసుకోవాలని పట్టుపట్టారు . అమ్మాయి శవాన్ని ఎఎస్పి గారు డిపార్టుమెంటు వెహికిల్‌లో తీసుకెళ్లడానికి ప్రయత్నం చేశారు . తీసుకెళ్లకూడదని గ్రామస్తులు తిరగబడితే, వారిపై ఎటువంటి డైరెక్షన్ లేకుండా లాఠీ చార్జి చేసి, డెడ్ బాడీని తీసుకెళ్లడం జరిగింది . లాఠీ చార్జి చేసినప్పుడు ఇళ్లలో తలుపులు పెట్టుకుని వున్నారు . ముగ్గురు ఎస్.ఐ. లను చుట్టుప్రక్కల నుంచి పిలిపించడం జరిగింది . దాదాపు 50 మందిని పోలీసులు తలుపులు పగుల కొట్టి, ఇంట్లో వున్నవారిని బయటకు లాగి ముసలివారు, పిల్లలు, మహిళలు అని చూడకుండా విచక్షణారహితంగా వారి మీద దాడి చేయడం జరిగింది . ఆ దాడిలో చనిపోయింది వాస్తవం కాదా? ఎస్పి . గారు చెదరగొట్టిన మాట వాస్తవమే, లాఠీ చెయలేదని అంటున్నారు . లాఠీ చార్జిలో బొచ్చు సమ్మయ్య మరణించారు . ఇందులో ఎస్సి, ఎస్టి కి చెందినవారు వున్నారు . చనిపోవడం జరిగింది . ఈ విషయంలో న్యాయం చేయాలని అడిగారు . మేము ధర్నా చేయడం జరిగింది . కలెక్టరు ఆఫీసు ముందు దర్నా చేస్తుంటే , ఎసిపిగారు ఏమి చేశారంటే , ఇది వినాలి . ఒక మహిళా ఎంఎల్ఏ ,ఒక దళిత కుటుంబానికి న్యాయం చేయాలని కలెక్టరు ఆఫీసు ముందు దర్నా చేస్తుంటే , నా గన్‌మెన్‌ను విత్‌డ్రా చేసుకోవడం జరిగింది . ఈ విధంగా ఎస్పి. ఎందుకు చేశారు . నా నియోజకవర్గానికి చెందిన దళితులకు అన్యాయం జరిగిందని ఎంఎల్ఏగా ఆరోజు ధర్నా నేను చేస్తుంటే , ఈ విధంగా బ్లాక్‌మెయిల్ చేసి, రాజకీయాల్లో ముందుకు రాకుండా చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు . అసలు సమ్మయ్య ఎందుకు చనిపోయాడు? రిపోర్టు రాలేదు . రిపోర్టు బయట పెట్టాలి? దానికి సంబంధించి బాధ్యులైన వారిపై చర్య తీసుకోవాలి . ఇలా అయితే పోలీసు వ్యవస్థ మీద ప్రజలకు నమ్మకం పోతున్నది . ఎందుకంటె, తప్పు చేసినవారు పోలీసు వారు , బయటివారి మీద కూడా తప్పకుండా చర్య తీసుకోవాలి .

మేడమ్ స్పీకర్ :- ప్రశ్న అడగండి? .... అర్థ గంట ఇవ్వమంటారా? ఎట్లా .....

శ్రీమతి కొండా సురేఖ :- పోలీసుల మీద చర్య తీసుకోకుంటే, మీ మీద నమ్మకం కలుగదు . ఈరోజు పోలీసు వారు తప్పు చేస్తే సపోర్టు చేస్తారా? బయటవారు తప్పు చేయకుండా నే, పోలీసులు లాఠీ చార్జి చేశారు . లాఠీ చార్జి చేయకుంటే ఎందుకు చనిపోయాడు . రిపోర్టు వచ్చిందా? అమ్మాయిని రేప్ చేసినవారు బయటకు తీసుకెళ్లారు . కేసు పెట్టారా, హోం మినిస్టరుగారు సమాధానం చెప్పాలి .

శ్రీ టి . దేవేందర్ గౌడ్ :- మేడమ్ స్పీకర్, ఇది 304 వేస్తే బాగా వుండేది . అభిప్రాయాలు క్లియర్‌గా చెప్పుకునే అవకాశం వుండేది . ఇది క్వశ్చన్ అవర్ కాబట్టి, లిమిటేషన్స్ వున్నాయి . ఇబ్బంది వుంటుంది . ఆ రోజు దురదృష్టకరమైన సంఘటన జరిగింది . అక్కడ ఒక అమ్మాయి డెడ్‌బాడీ అగుపించడం, గ్రామస్తులు గం. 6 .30 మధ్యలో చెప్పారు . 9వ తారీఖున . అర్థగంటలో రీచ్ అయి, ఇన్వెస్టిగేషన్ కంప్లీట్ అయింది . పోస్టుమార్టం చేయడానికి పోలీసులు ప్రయత్నం చేశారు . చేస్తే, వారు బాడీని తీసుకెళ్లడానికి వీలు లేదని అన్నారు . ఈ చిన్న అమ్మాయి మర్డరు అయిందని తీసుకెళ్లడానికి వీలు లేదని గొడవ చేశారు . అంతవరకు కూడా పోలీసు వారు సంయమనంతో వున్నాయ . మీన్‌వైల్ బాడీని తీసుకెళ్లాలి – ఎవరు అయితే ఇద్దరు అనుమానితులు వున్నారో , వారి ఇళ్లపై వెళ్లి తలుపులు పగలుగొట్టి, డామేజ్ చేయడం , చివరకు ఇద్దరిని పట్టుకుని శిక్షిస్తామని చెప్పడం , ఇళ్లను డామేజ్ చేయడమే కాకుండా కాల్చడానికి ప్రయత్నం చేశారు . ఇవన్ని జరుగుతుంటే , ఫోర్స్‌ఫుల్‌గా కాకుండా వారిని డిస్‌బర్స్ చేశారు . చేసి, ఆ బాడీని తీసుకెళ్లడం జరిగింది . అవసరం

అనుకుని , ఫోర్స్‌ఫుల్‌గా డిస్‌బర్స్ చేశారు . చెదరగొట్టారు . లాఠీ ఛార్జి కూడా అయింది . లాఠీ ఛార్జి చేసి వుండవచ్చు . To control the situation, they might have resorted to lathi charge. మోబ్‌ను డిస్‌బర్స్ చేసి బాడీని తీసుకెళ్లారు . ఆ విధంగా జరిగిందా? అక్కడ ఒక సమస్య ఏమంటే అనే వ్యక్తి చనిపోయాడని మళ్లీ ఒక రిపోర్టు చేశారు . వరంగల్‌కు తీసుకువచ్చరు . జిల్లా కలక్టరు ఆఫీసు దగ్గర లాఠీ ఛార్జి చేశారని ఎం.ఎల్.ఏగారు ధర్నా చేశారు . వీరందరు రిపోర్టు చేయడం జరిగింది . కేసు బుక్ చేశారు . ఎఫ్ ఐఆర్ . ఇష్యూ చేశారు . పోస్టుమార్టెమ్ చేశారు . రిపోర్ట్సు కూడా వచ్చాయి . బాడీలో ఎలాంటి ఇన్‌జూరిస్ లేవు . నేచురల్ డెత్ అని వచ్చింది . మళ్లి ఆర్గాన్సు డిసీజ్ వున్న వ్యక్తి యని రిపోర్టు వచ్చింది . ఆ విధంగా చనిపోయారు అని రిపోర్టులో ఇచ్చారు . ఈ అమ్మాయి కేసు ఇన్‌వెస్టిగేషన్‌లో వుంది . ఫైనల్ రిపోర్టు కోసం వేట్ చేస్తున్నారు . ఇన్‌వెస్టిగేషన్ జరుగుతా వుంది .

ఉ.8.50

డా . ఎం .వి .మైసూరారెడ్డి :– అధ్యక్షా, మంత్రిగారు నో సార్, నో సార్ , ఉత్పన్నం కాదు అని చెప్పారు . సమాధానం చెప్పేటప్పుడు లాఠీచార్జి జరిగిందని ఒప్పుకున్నారు . ఇది చాలా చిన్న ఇష్యూ . ఎటువంటి డైరెక్షన్ లేకుండా పోలీసు సిబ్బంది వ్యవహరించడం చాలా తప్పు . ఈ ఇన్‌సిడెంటు జరగడానికి కారణం తెలుసుకోవడానికి శవాన్ని పోస్టుమార్టంకు తీసుకెళ్లాలి . పెద్ద తప్పు ఏమీ లేదు . కన్‌విన్స్ చేయవచ్చు . మైనర్ బాలిక కాబట్టి, ఆందోళన చెందుతారు అక్కడ . తగాదాలు లేవు . కేసులో నిందితులను పోలీసు వారు సప్రెస్ చేశారని ఆందోళన చెందారు . అర్థం అయింది . ఎఫ్ఎస్ఎల్. రిపోర్టు రాలేదు . కేసు ఇన్‌వెస్టిగేషన్‌లో వుంది . ఎవరిని అరెస్టు చేశారు? ఎవరిని జుడిషియల్ రిమాండుకుపంపారు? నిందితులను పట్టుకోవాలి . వారి పేర్లు రావాలి . నిందితులను గుర్తించి వారిని అరెస్టు చేసి, రిమాండుకు పంపించారా లేదా? మినిస్టీరియల్ ఎంక్వయిరీ జరిపించాలని అన్నారు . లాఠీ చార్జి ఏమి అయింది. బాధితులకు సహాయం ఇస్తున్నారా? ఎస్‌సి, ఎస్‌టి వారు వున్నారు . రేపు జరిగితే చనిపోయింది అని తెలిసింది కాబట్టి, మీరు ఆ బాలిక కుటుంబానికి సహాయం చేస్తారా? రెండు విషయాలు చెప్పండి? 304 అవసరం లేదు. You must come out with facts. క్రాస్ ఎగ్జామినేషన్ చేయాల్సిన అవసరం లేదు . అన్సర్ చెబితే సరిపోతుంది .

శ్రీ టి . దేవేందర్ గౌడ్ :– నేను ఫాక్ట్స్ చెబుతాను . నాకు తెలిసినంతవరకు, నాకు ఇచ్చిన సమాచారాన్ని ఆధారం చేసుకుని చెప్పుతాను . ఒకసారి ప్రశ్న చూడండి అధ్యక్షా .... కొట్టారా అని ప్రశ్న వేసినందుకు లేదు అన్నాను . డిస్‌బర్స్ చేసినది వాస్తవమని నేను చెప్పుతున్నాను . ఎఫ్ఎస్ఎల్ . , అమ్మాయి మర్డర్ కేసులో రిపోర్టు అఫిషియల్‌గా తొందరగా వస్తుంది . తొందరగా ఇవ్వాలని కోరడం జరిగింది . 19 మందిని ఇంటరాగేషన్ చేశారు . ఆ కేసు ఇన్‌వెస్టిగేషన్ లో వుంది . తప్పనిసరిగా నిందితులను పట్టుకోవడం జరుగుతుందని తెలియచేస్తున్నాను . కేసు రిజిస్టరు చేశారు . ఇన్‌వెస్టిగేషన్ చేస్తున్నారు . 19 మంది స్టేటుమెంట్స్ రికార్డు చేశారు . The case is under investigation. They are waiting for FSL Report.

డా . ఎం .వి .మైసూరారెడ్డి :– ఇప్పటికే దాదాపు రెండు మాసాలు అయింది . నిందితులను అరెస్టు చేయలేదు . జుడిషియల్ రిమాండు లేదు . గుర్తించలేదు అంటే, ప్రజలకు పోలీసు శాఖ మీద కాన్ఫిడెన్సు లేకనో ఎందుకో, శవాన్ని తెసుకెళ్లకుండా అడ్డు పడ్డారు . ఇది శాసనసభకు వచ్చేసరికి రెండు మాసాలు పట్టింది . ఇప్పటికీ నిందితులను గుర్తించలేని దశలో పోలీసు సిబ్బంధి వున్నారంటె, ఆ సిబ్బంది మీద ప్రజలకు ఏమి కాన్ఫిడెన్స్ వుంటుంది . బయట వారిపై కేసులు పెట్టారు . ఆ కేసులను విత్‌డ్రా చేస్తారా? సహజంగా గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు . వారి మీద కేసులు బనాయించారు . వాటిని విత్‌డ్రా చేయండి? ఎవరు నిందితులు, వారిని అరెస్టు చేశారా? జుడిషియల్ రిమాండుకు పంపారా? సమాధానం చెప్పండి?

శ్రీ టి . దేవేందర్ గౌడ్ ః– కేసు ఇన్వెస్టిగేషన్ లో వుంది . గ్రామస్థులపై పెట్టిన కేసుల గురించి చెప్పారు . అక్కడ ఆరోజు ఒక ఎస్ .ఐ, ఒక హెడ్ కానిస్టెబుల్, 6 కానిస్టెబుల్స్ ఇంజూరి అయ్యారు . ఆ విధంగా .....

(అంతరాయం )

వారిపై అటాక్ చేశారు . ఎమోషన్స్ ఉన్నాయి అంతవరకు ఒప్పుకుంటాను . ఏమి చేయాలని ఆలోచన చేయవచ్చు . కేసు ఇన్వెస్టిగేషన్లో వుంది . ఎఫ్ఎస్ఎల్ . రిపోర్టుకోసం వెయిట్ చేస్తున్నాము . తప్పకుండా నింధితులను పట్టుకోవడం జరుగుతుంది . తగినవిధంగా శిక్షించడం జరుగుతుంది .

MADAM SPEAKER: Question No.202(7208) is postponed at the request of the Member. Question No.203(6365) is postponed at the request of the Member.

## మాడుగుల నియోజకవర్గంలో బొడ్డేరుపై వంతెన నిర్మాణం

ప్రశ్న నెం. 204(7378)

శ్రీ రెడ్డి సత్యనారాయణ (మాడుగుల)– గౌరవనీయులైన రోడ్లు, భవనాలు, ఓడరేవుల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ ) విశాఖపట్నం జిల్లా, మాడుగుల నియోజక వర్గంలోని శ్రీ జైన్ గ్రామం సమీపంలోగల బొడ్డేరుపై వంతెనను నిర్మించే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద వుందా,

ఆ) అయితే, ఎప్పటిలోగా దానిని పూర్తి చేస్తారు?

**రోడ్లు, భవనాలు, ఓడరేవుల శాఖ మంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ) ః**

అ) అవునండి .

ఆ) బొడ్డేరుపై వంతెన నిర్మాణానికి రూ . 360 లక్షల అంచనా వ్యయంతో ప్రతిపాదనను నా బార్డుకు పంపడమయింది . మంజూరు అందిన తరువాత, పనిని ప్రారంభించడమవుతుంది . పూర్తిచేయడానికి 15 నెలలు పడుతుంది .

శ్రీ రెడ్డి సత్యనారాయణ ః– మేడమ్ స్పీకర్, ఈ బ్రిడ్జి గురించి సుమారు 15 సంవత్సరాల నుంచి కార్యక్రమం తీసుకోవడం జరుగుతున్నది . ఎప్పుడూ ఇన్వెస్టిగేషన్ అంటున్నారు . కాని పనులు ప్రారంభించడం జరగలేదు . శంకుస్థాపన చేశారు . ఇప్పటివరకు పని ప్రారంభించలేదు . రెండవ వంతెన చాలా అవసరం . అనేక మంది గిరిజనులకు ఉపయోగపడుతుంది .

ఉ 9.00

అదే మండలమయిన జీడికాడ మండలంలో కటివా అనే గ్రామంలో కూడా వంతెన తీసుకోవాలని అనేక సార్లు వారి దృష్టికి తెస్తున్నాను. కలిగొట్ల గ్రామం వద్ద కూడా ఒక వంతెన కావాలని అడిగాము. దేవరాపల్లి మండలం. ఈ మూడు వంతెనలు త్వరితంగా పూర్తి చెయ్యాలని కోరుతున్నాను. నిధులు లేకపోయినా, నాబార్డ్ నుంచి కానీ ప్రపంచ బ్యాంకు నుంచి కానీ తెచ్చి, చెయ్యాలి. రిజర్వాయర్లు ఇచ్చారు. కానీ వంతెనలు లేక చాలా ఇబ్బంది పడుతున్నారు.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావుః వారు చెప్పిన వంతెనలను పంచాయతీరాజ్ నుంచి టేకోవర్ చేసిన వాటిలో ఉంది. సభ్యులు చాలా సార్లు చెప్పారు. తప్పకుండా నాబార్డ్ కింద తీసుకుంటాము.

## కర్నూలు డి. సి.సి.బిలో దుర్వినియోగం

ప్రశ్న నెం. 205 ( 7274)

సర్వశ్రీ జె.సి. దివాకర రెడ్డి, ఎం.వి. మైసూరా రెడ్డి, టి. జీవన్ రెడ్డి (జగిత్యాల)- గౌరవనీయులైన సహకార శాఖ మంత్రిగారు దయచేసి ఈ కింది సమాచారం తెలియచేస్తారాః

అ) కర్నూలు జిల్లా సహకార బ్యాంకులో 2000-01వ సంవత్సరంలో ఖరీఫ్ పంటకు వేసిన లోన్ల మంజూరులో సుమారు 2 కోట్ల రూపాయలు దుర్వినియోగమైన విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, అవినీతి అధికారుల మీద తీసుకున్న చర్య ఏమిటి?

**సహకార శాఖ మంత్రి (శ్రీ చిక్కాల రామచంద్ర రావు)ః**

అ) లేదండీ
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ జె.సి. దివాకర రెడ్డిః కర్నూలు బ్యాంకు గురించి అడిగాను కానీ రాష్ట్రవ్యాప్తంగా ఈ విధంగా జరుగుతోంది. కరవు వస్తే లోన్స్ రీషెడ్యూల్ చెయ్యాలంటారు. ఉదాహరణకు రు. 10 వేలు ఉంటే వడ్డీ రు. 1500 అవుతుంది. రు. 11,500 శాంక్షన్ చేసినట్లు చూపిస్తారు. వడ్డీ మాత్రం పట్టుకుంటారు. ఎన్‌హ్యాన్స్‌మెంట్ మొత్తంలోని డిఫరెన్స్ రైతులకు ఇవ్వడం లేదు. కర్నూలు డి.సి.సి.బిలో రు. 12 కోట్లు శాంక్షన్ చేశారు. 2001-02లో ఎన్‌హ్యాన్స్‌మెంట్ కింద శాంక్షన్ చేస్తే, రు. 2 కోట్లు రైతులకు ఇచ్చేది ఇవ్వకుండా, అక్కడ గల కార్యదర్శులు, మేనేజిమెంట్ అంతా స్వాహా చేశారు. ఈ ఒక్క బ్యాంకులోనే కాదు. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే రకంగా ఉంది. దీనిపై ప్రభుత్వం తీసుకునే చర్యలేమిటి? లేదని మంత్రిగారు చెప్పడం సరైనది కాదు.

శ్రీ చిక్కాల రామచంద్ర రావుః ఒక దినపత్రికలో 2.8.02న వచ్చిన వార్తలో కర్నూలు డి.సి.సి.బిలో కృష్ణా నగర్‌లో పత్తికొండ, సిరివల్ల బ్రాంచిలలో ఖరీఫ్ లోన్స్ విషయంలో 2000-01లో రుణాలలో అవకతవకలు అని వచ్చిన వార్తకు కర్నూలు జిల్లా కలెక్టరు స్పందించి, ఎం.ఆర్.వొ, సి.ఎస్.ఆర్, బ్యాంకు మేనేజర్‌తో ఒక కమిటీ వేశారు. ఆ రకంగా మూడు కమిటీలు అటువంటివి వేశారు. దర్యాప్తు చెయ్యాలని ఆదేశించారు. కృష్ణానగర్ బ్రాంచి పరిధిలోని గాగ్గేయపురంను సందర్శించి, విచారణ చేసి, 16.8.02న జిల్లా కలెక్టరుకు నివేదిక ఇచ్చారు. దానిలో దుర్వినియోగం, అవకతవకలు జరిగినట్లు ధృవీకరించలేదు. దీని వల్ల రైతులకు ఆందోళన లేదు. వారిని అడిగితే డబ్బు ముట్టినట్లు చెప్పడం జరిగింది.

శ్రీ జె.సి. దివాకర రెడ్డిః సి.ఎస్.ఆర్ ద్వారా ఎంక్వయిరీ చేయిస్తే ఏమొస్తుంది? నాకు అర్ధం కావడం లేదు. ఈ బ్యాంకులోనే కాదు. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే రకంగా ఉంది. ఇక్కడ గల ప్రజాప్రతినిధులందరికీ తెలిసిన విషయమే. ఎవరో తప్పు చేస్తే, ప్రభుత్వం నింద వేసుకుని, మరొక రకంగా చెప్పే అవసరం ఏమిటి? అర్ధం కావడం లేదు. పాలకపక్షాన్ని మార్చి, వేరే వారిని వేసి, ఎలక్షన్స్

జరపమంటే పెడచెవిన పెడుతున్నారు. ప్రతి జిల్లాలో ఉంది. కోఆపరేటివ్ అధికారిని కాకుండా వేరే వారితో ఎంక్వయిరీ చేయిస్తారా? కోఆపరేటివ్ అధికారుల వల్ల నిజం బయటకు రాదు. సభాసంఘం వెయ్యండి. అందరికీ సంబంధించినది. రామచంద్రరావుగారు చేశారనో, ముఖ్యమంత్రిగారు చేశారనో అనడం లేదు. ఎవరో చేసిన దానికి వారెందుకు బాధ్యత వహించాలి?

డా. ఎం.వి. మైసూరా రెడ్డిః కలెక్టర్ గారు స్పందించి ఎంక్వయిరీ వేశామన్నారు. మాకు తెలిసిన సమాచారం ప్రకారం ఎంక్వయిరీ వేసిన తరువాత ఆ డబ్బులు తీసుకున్న అధికారులు, పత్రికలలో ఆరోపణలు వచ్చాయని, రైతుల వద్దకు వెళ్లి డబ్బు చెల్లించారు. డబ్బు ముట్టిందని చెప్పించుకుని, ఎంక్వయిరీ మూసివేశారు. కనుక కోఆపరేటివ్ అధికారులను వేస్తే, న్యాయం జరగదు. వేరే అధికారిని వెయ్యండి. పత్రికలలో వచ్చింది కనుక రైతులకు డబ్బు చెల్లించారు. ముందు డబ్బు ఇవ్వకుండా, బుక్‌లో రాసుకున్నారు. రైతులకు చెల్లించలేదు. పత్రికలలో వచ్చిన తరువాత ఇచ్చారు. ప్రతి చోటా జరుగుతోంది. రైతులు కట్టకపోతే, వారే వడ్డీ కట్టి, పెంచుకోవడం జరిగింది. మిగతా డబ్బు రైతులకు ఇవ్వడం లేదు. అధికారులే తింటున్నారు. సీనియర్ ఆఫీసర్‌ను ఎంక్వయిరీకి వెయ్యాలి. ఆ రకంగా విచారణకు ఆదేశాలివ్వండి. మంచిది.

శ్రీ చిక్కాల రామచంద్ర రావుః గౌరవ సభ్యులు దివాకర రెడ్డిగారు, మైసూరా రెడ్డిగారు అడిగారు. సి.ఎస్.ఆర్ ను వేశారన్నారు. ఎం.ఆర్.వొ, సి.ఎస్.ఆర్. బ్యాంకు మేనేజర్‌లతో కలిపి వేశాము.

శ్రీ జె.సి. దివాకర రెడ్డిః వారే ఎక్యూజ్డ్. బ్యాంక్ మేనేజర్ ఎక్యూజ్డ్. వారే ఎంక్వయిరీ. ఏ రకంగా ఉంటుంది?

శ్రీ చిక్కాల రామచంద్ర రావుః వారు చెప్పినట్లు వేరే వారితో ఎంక్వయిరీ చేయిస్తాము.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః మొత్తం మీద కోఆపరేటివ్ చరిత్ర చాలా ఘనంగా ఉంది.

మేడమ్ స్పీకర్ః డిమాండ్స్ ఉన్నాయి. వాటిలో మాట్లాడండి. ఇది కర్నూలుకు సంబంధించిన ప్రశ్న.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః అపెక్స్ బ్యాంకులున్నాయి. దీనికి సంబంధించి ఒక ఛైర్మన్ ఉన్నారు. ఆయన పదవీ కాలం 2000 జులైలో అయిపోయింది. విపరీతమైన ఎలిగేషన్స్ ఆయన మీద వచ్చాయి. రు. 120 కోట్లు లోన్ శాంక్షన్ చేశారన్నారు. ఒక వైపున జి.వొ ఉంది. కంప్లయింట్స్ ఉన్న వారిని పొడిగించరాదని ఉంది. జనార్ధన రావుగారిని ఆప్కాబ్ ఛైర్మన్‌గా గడచిన మూడు సంవత్సరాలుగా పొడిగించవలసిన అవసరం ఏమిటి? ఎన్ని వందల కోట్లు మిస్‌ఎప్రాప్రియేషన్ చేస్తే , అంత పెద్ద యెత్తున వారికి రక్షణ ఉంటుందా? కేవలం ఒక పార్టీకి సంబంధించిన వారు కనుక ఈ విధంగా ఎందుకు చేస్తున్నారు? కోఆపరేటివ్ ఎన్నికలు పెడతామని ఈ సభలోనే మూడు సార్లు ప్రామిస్ చేశారు. ఈ నాటికీ లేదు. రైతుల వరకూ పోవడానికి ఇబ్బంది ఏమిటి? ఇప్పటికి నాలుగయిదు సార్లు వాయిదా వేశారు. ఇప్పటికయినా నిర్వహిస్తారా, లేదా?

మేడమ్ స్పీకర్ః మంత్రిగారూ, ప్రశ్నకు సంబంధించినంత వరకే చెప్పండి.

శ్రీ చిక్కాల రామచంద్ర రావుః కర్నూలు డి.సి.సి.బి గురించి అడిగారు. వేరే విషయాలు డిమాండ్స్ సందర్భంగా రిప్లయ్ ఇచ్చేటప్పుడు తప్పకుండా చెబుతాను.

శ్రీ ఎస్. రఘువీరా రెడ్డిః మేడమ్, ఇది బాగా లేదు. వందల కోట్ల దుర్వినియోగం అవుతోంది. ఈ విధంగా మంత్రిగారు సమాధానం చెప్పడమేమిటి?

మేడమ్ స్పీకర్ః కర్నూలుకు సంబంధించిన ప్రశ్న అయితే, ఇదంతా ఏమిటి?కూర్చోండి.

## శ్రీకాకుళం జిల్లా, కేతేపల్లి మండలంలోని మూసి ప్రాజెక్టు వద్ద గురుకుల పాఠశాల ఏర్పాటు

ప్రశ్న నెం. 206 ( 7641)

డా. కె. రేవతీపతి (టెక్కలి)– గౌరవనీయులైన ఉపాధి కల్పన, చిన్న తరహా పరిశ్రమల శాఖ మంత్రిగారు దయచేసి ఈ కింది సమాచారం తెలియచేస్తారాః

అ) శ్రీకాకుళం జిల్లాలో మత్స్యకారుల దారిద్ర్యాన్ని రూపుమాపడానికి ప్రత్యేక ప్రాజెక్టు ద్వారా నిధులను మంజూరు చేసిన విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, సదరు ప్రాజెక్టు క్రింద మినీ కోల్డ్ స్టోరేజి ప్లాంట్లు నిర్మించాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదా?
ఇ) నిర్మాణాన్ని ఎప్పుడు చేపడతారు?

**ఉపాధి కల్పన, చిన్న తరహా పరిశ్రమలు, డ్వాక్రా శాఖ మంత్రి ( శ్రీ బి. గోపాలకృష్ణా రెడ్డి)ః**

అ) అవునండీ
ఆ) లేదండీ. అయినప్పటికీ కోస్తా తీర మత్స్యకారుల ప్రయోజనార్థం ఐదు ఐస్‌ప్లాంట్లను నిర్మించడానికి ఏర్పాటు ఉన్నది.
ఇ) రాబోయే ఆర్థిక సంవత్సరంలో ఐస్ ప్లాంట్ల నిర్మాణాన్ని చేపట్టడమవుతుంది.

డా. కె. రేవతీపతిః అధ్యక్షా, మినీ కోల్డ్‌స్టోరేజిల బదులు ఐస్ ప్లాంట్లను నిర్మిస్తామన్నారు. ధన్యవాదాలు. మత్స్యకారుల పేదరిక నిర్మూలన కోసం శ్రీ కాకుళానికి రు. 15 కోట్లు మంజూరు చేశారు. అందుకు నా ధన్యవాదాలు. ఈ నాడు మత్స్యకారుల ప్రాడక్ట్స్ చాలా ఎక్కువగా వచ్చి, మధ్యదళారుల వ్యవస్థ నిర్మూలన కోసం, ఆ ప్రాడక్ట్స్‌ను వెంటనే మార్కెట్‌కు తరలించడానికి రవాణా సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందా?
ఉ. 9.10

అదే విధంగా రైతు బజార్లు మాదిరిగా, ఫిషర్‌మెన్ కొరకు కూడ ఫిష్ బజార్లను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైన ఉందా? పేదరిక నిర్మూలన ధ్యేయంగా పెట్టుకుని అమలుచేయబడుతున్న ఈ కార్యక్రమం వల్ల చాల చక్కటి ఫలితాలు అందుతున్నాయా ? అదే విధంగా మత్స్యకారుల్లోని యువకుల గురించి యూత్ గ్రూప్స్ కాని, యూత్ సొసైటీలను కాని ఏర్పాటు చేసి, వారికి ఆర్థిక సహాయం అందించడంలో గాని ఏమైన ప్రత్యేక చర్యలు తీసుకొంటుందా ? అదే విధంగా విశాఖపట్టణంలో సుమారు వేయి టన్నుల కెపాసిటీ గల కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం కొరకు గతంలో మత్స్య శాఖ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విన్నవించుకోవడం జరిగింది. దాని నిర్మాణం కొరకు ప్రభుత్వం ఏమైన చర్యలు తీసుకొంటున్నదా?

శ్రీ కె. అచ్చన్నాయుడు(హరిశ్చంద్రాపురం) : అధ్యక్షా, గత సంవత్సరం ముఖ్యమంత్రిగారి సహాయ సహకారాలతో కేంద్ర ప్రభుత్వం 15 కోట్ల రూపాయాలను శ్రీకాకుళం జిల్లా మత్స్యకారుల సోదరుల అభివృద్ధి గురించి మంజూరు చేయడం జరిగింది. అయితే ఇప్పటి వరకు ఆ నిధులు కేంద్ర ప్రభుత్వం నుండి మనకు వచ్చాయా? ఈ 15 కోట్ల రూ.లను ఎన్ని సంవత్సరాల్లో ఖర్చు చేయాలనుకొంటున్నారు? దీనికి ఏమైన ప్రత్యేక ప్రణాళిక తయారుచేయడం జరిగిందా? ఇప్పుడు గౌరవ సభ్యులు అడిగినట్లుగా, ఈ ప్రాజెక్టులోని ముఖ్యభాగం˜ కోల్ట్ స్టోరేజ్ . తమరికి కూడ తెలుసు మన జిల్లాలోని రణస్థలం నుండి ఇచ్ఛాపురం వరకు 140 కి.మీ తీరప్రాంతం ఉంది. సుమారు 2 లక్షల మంది మత్స్యకారుల సోదరులు దీనిపైనే జీవనం సాగిస్తున్నప్పటికీ వారి యొక్క పరిస్థితులు చాల దయనీయంగా ఉన్నాయి. కాబట్టి రెండు విషయాలను దృష్టిలో పెట్టుకొని మంత్రిగారు ఈ ప్రాజెక్టును అమలు చేయాలి. ఒకటి, మత్స్యకారుల గురించి, మనం రైతుల గురించి ఏ విధంగా అయితే రైతు బజార్లు నిర్వహిస్తున్నామో, అదే మాదిరిగా, పెద్ద పెద్ద పట్టణాల్లో మత్స్య బజార్లు ఏర్పాటు చేయాలి. రెండవది, సముద్ర తీర ప్రాంతంలో పట్టిన చేపలను బజారుకు తరలించడానికి గాను రవాణ సదుపాయం కల్పించాలి. సి.ఎం .ఇ.వై. గ్రూపుల ద్వారా కాని, వాళ్లల్లో ఉండే మహిళా గ్రూపుల ద్వారా కాని ఏర్పాటు చేస్తే తప్ప వారికి న్యాయం జరగదు. కాబట్టి ఈ రెండు విషయాలపైన మంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ బి. గోపాల కృష్ణారెడ్డి : అధ్యక్షా, రేవతిపతిగారు, అచ్చన్నాయుడుగారు చెప్పినట్లుగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు ఒక స్ట్రాటజీ పెట్టుకుని కోస్తా తీర ప్రాంతాల్లోని మత్స్యకారులకు అన్ని విషయాల్లో సహాయం చేయాలని, అన్ని రకాలుగా శిక్షణ వారికి ఇవ్వాలని, వాళ్లల్లో ఉన్న స్కిల్స్ ను వెలికి తీయాలని, వారికి కావలసిన ఫైనాన్షియల్ అసిస్టెన్స్, టెక్నలాజికల్ ఇన్నోవేషన్స్ తీసుకొని రావాలనే ఉద్దేశ్యంతోనే ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ రోజున 15 కోట్ల రూపాయాలను స్పెషల్ ఎస్‌జిఎస్‌వై క్రింద గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి శాంక్షన్ చేయించుకోవడం జరిగింది. దాంట్లో 75 శాతం కేంద్రం, 25 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తాయి. ఆ విధంగా 873 లక్షల రూ.లు కేంద్రం భరిస్తుంది. ఇందులో బ్యాంక్ గ్యారంటీ క్రింద 620 లక్షల రూ. మొత్తం 15 కోట్లరూ.లు వ్యయంతో ఈ ప్రాజెక్టును రూపొందించడం జరిగింది. ఇది 11-3-2002వ తేదీన శాంక్షన్ కాగా, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా 261 లక్ష రూ.లు రిలీజ్ చేసింది. స్టేట్ గవర్నమెంట్ మ్యాచింగ్ గ్రాంట్ కింద ఇవ్వవలసిన 87 లక్షల 30 వేల రూపాయాలను రిలీజ్ చేయడం జరిగింది. ఆ విధంగా ఇప్పటివరకు దీని గురించి రూ. 349.2 లక్షల రూ.లను ఆ జిల్లాకు రిలీజ్ చేయడం జరిగింది. దీనికి సంబంధించిన యాక్టివిటీస్ అంతా జరుగుతున్నాయి. అయితే దీనికి నిధుల కొరత లేకుండా ఎప్పటికప్పుడు డబ్బులు ఇస్తూ ఉన్నాం . దీనికి రావలసిన బ్యాంక్ లింకేజ్ రాకపోతే, వెలుగు పథకం ద్వారా నిధులు ఇచ్చే దానికి కూడ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. కోస్తా ప్రాంతంలోని దాదాపు 16 జిల్లాల్లో ఆంధ్రప్రదేశ్ రూరల్ పావర్టీ ఎరాడికేషన్ ప్రోగ్రామ్ క్రింద దాదాపు 14 కోట్లరూ.లతో ముఖ్యమంత్రిగారి కృషితో ఆంధ్రరాష్ట్రంలోనే ప్రప్రథమంగా వరల్డ్ బ్యాంక్ సహాయంతో ఖర్చు పెడుతున్నాం . వెలుగు ప్రాజెక్టు ద్వారా ఫిషర్‌మెన్ యొక్క స్థితిగతులను మెరుగుపరిచేందుకు , అచ్చన్నాయుడుగారు సలహా ఇచ్చినట్లుగా, సిఎంఇవై గ్రూప్‌లను, యూత్ ఫెడరేషన్‌లాంటి దానిని ఏర్పాటు చేసి స్ట్రెంథన్ చేసి, వారి యాక్టివిటీస్‌ను ఇంప్రూవ్ చేయడం జరుగుతుంది. అదే విధంగా వుమెన్ గ్రూప్స్ యొక్క యాక్టివిటీస్‌ను కూడ ప్రోత్సహించడం జరుగుతుంది. అదే విధంగా Transportation of fish to the market and creating market potentiality పెంపొందించి , పూరెస్ట్ ఆఫ్ ది పూర్ అయిన ఫిషర్‌మెన్‌కు అన్ని విషయాల్లో సహాయం చేసే దానికి ఒక్క శ్రీకాకుళం జిల్లాలోనే కాకుండా, కోస్తా జిల్లాలన్నింటిలో గల ఫిషర్‌మెన్‌ను ఆదుకోనేందుకు ప్రత్యేక పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతున్నది.

శ్రీ జె. రత్నాకరరావు (బుగ్గారం): అధ్యక్షా, మా నియోజకవర్గంలో కూడ గోదావరి తీర ప్రాంతంలో చేపలు పట్టుకునే వాళ్లు ఉన్నారు. ఒక్కొక్క గ్రామంలో 100 కుటుంబాలు వరకు ఉన్నాయి. కాబట్టి అక్కడ కూడ కోల్ట్ స్టోరేజ్ అవసరం ఉంది. మా

దగ్గర ఉన్న ఎస్ఆర్ఎస్పి వల్ల చెరువుల్లో నీళ్లు ఉంటాయి. అక్కడ చేపలను పట్టుకుంటూ ఉంటారు. కాబట్టి కోల్ట్ స్టోరేజ్ నిర్మాణానికి చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బి. గోపాలకృష్ణా రెడ్డి : నేను ఇంతకు ముందే చెప్పాను. ఐస్ ప్లాంట్ ఇచ్చే దానికి అభ్యంతరం లేదు. అయితే కోల్ట్‌స్టోరేజ్ అంటే చాల కాస్ట్ అవుతుంది. ఐస్ ప్లాంట్‌కు 10 లక్షల రూ.లు అయితే, కోల్ట్ స్టోరేజ్‌కు కోట్లాది రూపాయాలవుతుంది. కోల్ట్ స్టోరేజ్ నిర్మాణ విషయంలో ప్రయివేట్ పార్టిసిపేషన్‌తో ఏర్పాటు చేసుకొంటే, దానికి ఇన్‌సెంటివ్ ఇచ్చే దానికి రెడీగా ఉన్నాం .

## నల్గొండ జిల్లా, కేతేపల్లి మండలంలోని మూసి ప్రాజెక్టు వద్ద గురుకుల పాఠశాల ఏర్పాటు

ప్రశ్న నెం.207(5994)

సర్వశ్రీ ఎన్. నరసింహయ్య, సున్నం రాజయ్య(భద్రాచలం) – గౌ. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) 9-2-2002 తేదీ గల సి .ఎం .పి. నెం 01325 ద్వారా నల్గొండ జిల్లా నకిరేకల్లు నియోజకవర్గంలోని కొత్తపల్లి మండలంలో మూసి ప్రాజెక్టు వద్ద గురుకుల పాఠశాలను (వెనుకబడిన తరగతులు ) నెలకొల్పడానికి ముఖ్యమంత్రిగారు అంగీకరించిన విషయం వాస్తవమేనా?
ఆ) అయితే దానిని ఎప్పుడు నెలకొల్పడం జరుగుతుంది?

**వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ ఎన్. నరసింహారావు):**

అ)కొత్త నైవాసిక పాఠశాలలను మంజూరు చేసే సమయంలో పరిశీలన కోసం ప్రతిపాదనను నమోదు చేయడం జరిగింది
ఆ)దానిని ఏర్పాటు చేయడానికి నిర్దిష్ట గడువును నిర్ణయించడం సాధ్యం కాదు. కొత్త నైవాసిక పాఠశాలలను ఎపుడు మంజూరు చేయడం జరుగుతుందో అప్పుడు దీనిని పరిశీలించడం జరుగుతుంది.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెపుతూ బి ప్రశ్నకు ఇచ్చిన సమాధానం చాల గొప్పగా ఉంది. ఎప్పుడు వీలైతే అప్పుడు ఇస్తామంటున్నారు. ఒక నిర్దిష్టమైన గడువు దానికి లేకపోతే ఎట్లా? ఇది అబ్బాయి పెళ్లి మాదిరిగా ఉంది. నాన్న నా పెళ్లి ఎప్పుడు అంటే గోడ మీద రేపు అని వ్రాసి ఉంది అది చూడమన్నాడంట. నేను అడిగిన వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాల నకిరేకల్, సూర్యాపేట, తుంగుతుర్తి వంటి మూడు నియోజకవర్గాలకు కేంద్రంగా ఉంటుంది. మూసి ప్రాజెక్టు వద్ద 15 ఎకరాల ఖాళీ స్థలం ఉంది. బిల్డింగ్స్ ఉన్నాయి. మూడు నియోజకవర్గాలకు ఉపయోగపడుతుంది. నేను స్వయంగా ముఖ్యమంత్రిగారిని కలిసి చెప్పాను. మంత్రిగారికి కూడ అనేకమార్లు చెప్పాను. నల్గొండ జిల్లా అంతటకు ఒకే ఒక బిసి రెసిడెన్షియల్ స్కూల్ ఉంది, అది కూడ 10 జిల్లాల కోసం . ఒక్క నల్గొండ జిల్లాలోనే 50 శాతం వరకు బిసి విద్యార్థులు ఉంటారు. జూనియర్ కళాశాల గురించి కూడ నేను చాలమార్లు చెప్పాను. కనీసం దీని గురించి అయినా నిర్దిష్టమైన గడువు చెప్పండి.

శ్రీ ఎన్. నరసింహారావు (బందరు): అధ్యక్షా, గౌరవ సభ్యులు వారి యొక్క నియోజకవర్గంలో రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు గురించి అడగటం జరిగింది. ముఖ్యంగా ఈ రోజున రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాలలు 27 నడుస్తున్నాయి. గత సంవత్సరం కొత్తగా మూడు ఏర్పాటు చేయడం జరిగింది. ఒక రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేయాలంటే

మూడు కోట్ల రూ.లు వెచ్చించవలసి వస్తున్నది. ఇంకా 7 జిల్లాలో ఒక్క రెసిడెన్షియల్ స్కూల్ కూడ లేని పరిస్థితి ఉంది. కాబట్టి ఆ ఏడు జిల్లాల్లో కనీసం ఒకటి అయినా ఏర్పాటు చేయలనే ప్రతిపాదన ఉంది. అదే మాదరిగా మన రాష్ట్రంలో గురుకుల పాఠశాలల్లో చెప్పబడుతున్న విద్యా విధానం స్థాయిలో ఈ రోజున ప్రయివేట్ రెసిడెన్షియల్ స్కూల్స్ కూడ ఇవ్వకపోవడంతో వీటికి డిమాండ్ పెరిగింది. మన రెసిడెన్షియల్ల్ స్కూల్లో నూటికి నూరు శాతం రిజల్ట్సు వస్తున్నాయి. అందుకనే వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు కూడ 40 రెసిడెన్షియల్ స్కూల్స్ కావాలని ప్రతిపాదనలు ఇవ్వడం జరిగింది. ముఖ్యమంత్రిగారు కూడ ప్రతి జిల్లాలో ఒకటి విద్యార్థులకు, మరొకటి విద్యార్థినులకు గాను రెండు రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయాలని ఆలోచిస్తున్నారు. దానికి సంబంధించి ప్రతిపాదనలు రూపొందించడం జరుగుతున్నది. ముందుగా 9 రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఉంది. దాంట్లో నకిరేకల్‌ను కూడ ఇన్‌క్లూడ్ చేయడం జరిగింది.

ఉ.9.20

## కర్నూలు జిల్లా, కోయిలకుంట్ల వద్ద కుందూ నదిపై డబుల్ లేన్ రోడ్డు వంతెన నిర్మాణం

ప్రశ్న నెం.208(6220)

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి (కోయిలకుంట్ల)– గౌ.రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ)కర్నూలు జిల్లాలోని జమ్మలమడుగు––నంద్యాల ఆర్ అండ్ బి రోడ్డుపై కోయిలకుంట్ల పట్టణ శివారు ప్రాంతంలోని కుందు నదిపై బ్రిటీష్ హయాంలో నిర్మించిన ఇరుకు వంతెన శిథిలావస్థలో ఉన్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?
ఆ)అయితే, సదరు వంతెన స్థానంలో ఒక కొత్త వంతెన (రెండు లైన్ల)ను నిర్మించడానికి తీసుకున్న చర్యలేమిటి?

**రోడ్లు , భవనాల శాఖ మంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ):**

అ మరియు ఆ ) ఈ వంతెన పురాతనమైనది. దీని వెడల్పు 4.90 మీటర్లు . రద్దీ సాధ్యసాధ్యతల ఆధారంగా బి.ఓ.టి. ప్రాతిపదికపై చేపట్టేందుకు రెండు లేన్ల వంతెనను పరిశీలించడమవుతుంది.

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి : మేడమ్ స్పీకర్, ఇది పురాతనమైనదని మంత్రిగారు అంగీకరించారు. చాల సంతోషం . అట్లాగే వెడల్పు చెప్పారు 4.90 మీటర్లు అని అంటూ అది కూడ అంగీకరించారు ఈ బ్రిడ్జి చాల న్యారో అని. 4.90 మీటర్లు అంటే 15 అడుగులు. నేను అడుగుతున్నాను ఇది ఎంత పురాతనమైనది, దీనిని ఎప్పుడు నిర్మించారు ? అక్కడ ఎన్ని స్పాన్స్ ఉన్నాయి?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు : అధ్యక్షా, ఇది కోయిలకుంట్ల పట్టణం దగ్గర కుందు నదిమీద ఉంది. దీనియొక్క పొడవు 170 మీటర్లు . దీనిని గతంలో ఇనుప కడ్డీలతో నిర్మించడం దరిగింది. అదే విధంగా అక్కడ ట్రాఫిక్ అంతరాయాలు ఎక్కువుగా ఉన్నాయి. దీనిని ఎస్టిమేట్ వేయించాం రూ.2.70 కోట్లు వచ్చింది. రోడ్ యొక్క డెన్సిటీని దృష్టిలో పెట్టుకొని ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని బి.ఓ.టి.లో పెట్టాలని ప్రభుత్వం భావించడం జరిగింది.

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి : మేడమ్ నేను ఈ బ్రిడ్జి ఎంత పురాతనమైనదని అడిగాను. అది 1918 లో నిర్మించారు. అంటే దాదాపు 85 సంవత్సరాల కిందట కట్టారు. ఆ రోడ్డు ఏమో డబుల్ లేన్ రోడ్. ఈ రోడ్డు ద్వారా అటు నంద్యాల నుండి పసుపుల,

ఇటు నంద్యాల నుండి జమ్మలమడుగు వరకు వెళ్లడానికి వీలు ఉంది. రోడ్డు ఏమో డబుల్ లేన్ రోడ్డు, బ్రిడ్జి వచ్చి సింగిల్ లేన్. ఆర్ అండ్ బి నిబంధనల ప్రకారం ఆర్ అండ్ బి వారు కంప్లసరీగా డబుల్ లేన్ బ్రిడ్జి కట్టాలి. అంతేకాకుండా ఇది స్టేట్ హై వే. అందులో కుందు నది మీద ఉంది ఈ బ్రిడ్జి . ఇది చాల ఉధృతంగా ప్రవహించే నది. దానిపైన ఇంతటి న్యారో బ్రిడ్జి కట్టారు. దయ ఉంచి, పరిశీలించమని అడుగుతున్నాను. నేను స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను ఈ న్యారో బ్రిడ్జిని డబుల్ లేన్ బ్రిడ్జిగా ఎప్పుడు నిర్మిస్తారు? మీరే చెప్పారు 175 మీటర్లు పొడవు అని . అంటే చాల తక్కువ పొడవు. ఎస్టిమేట్ కూడ చెప్పారు. 2 కోట్ల 70 లక్షల రూ.లు వ్యయం అవుతుంది. పెద్ద కాస్ట్ కూడ కాదు. దయఉంచి, ఎప్పుడు దీనిని నిర్మిస్తారో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా, డబుల్ లేన్ రోడ్డ్ మీద సింగిల్ బ్రిడ్జి ఉన్న మాట వాస్తవమే. అది పురాతనమైనది కాబట్టే దానిని వెంటనే బి.ఓ.టి. కింద ప్రపోజ్ చేసి, టెండర్స్ పిలవడం జరుగుతుంది.

## ప్రబలిన మలేరియా

ప్రశ్న నెం.209(7228)

డా. ఎస్. అరుణ(గుంటూరు), శ్రీ కాగిత వెంకట్రావు(మల్లేశ్వరం), శ్రీ డి. నరేంద్ర కుమార్(పొన్నూరు) – గౌ. వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) మలేరియా ఎక్కువుగా వ్యాపించి ఉన్న జిల్లాలు ఏవి ?
ఆ) మలేరియా వ్యాధి కేసులు ఎక్కువుగా నమోదైన ఆసుపత్రులు ఏవి?
ఇ)అట్టి కేసులకు చికిత్స జరపడం కోసం కావలసిన మందుల పరిమాణం ఎంత?
ఈ)2002–03 సంవత్సరంలో ఖర్చు చేస్తున్న నిధుల మొత్తం ఎంత?

**వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి (డా.కోడెల శివప్రసాదరావు ):**

అ)ఈ క్రింది జిల్లాల్లో మలేరియా వ్యాధి ఎక్కువగా వ్యాపించి ఉంది.
విశాఖపట్టణం
తూర్పు గోదావరి
విజయనగరం
కర్నూలు
శ్రీకాకుళం
ఖమ్మం
ఆదిలాబాదు
వరంగల్లు
కృష్ణా
కడప జిల్లాలు .

ఆ) కె.జి. ఆసుపత్రి, విశాఖపట్టణం
ప్రభుత్వ ఆసుపత్రి, రంపచోడవరం

ప్రభుత్వ ఆసుపత్రి, పార్వతీపురం, సాలూరు, కురపం

ప్రభుత్వ ఆసుపత్రి , సీతంపేట

ప్రభుత్వ ఆసుపత్రి, పాలకొండ, కొత్తూరు

ప్రభుత్వ ఆసుపత్రి, భద్రాచలం

ఎం .జి. ఎం . ఆసుపత్రి , వరంగల్లు

ప్రభుత్వ ఆసుపత్రి, ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూరు

ప్రాజెక్టు ఆసుపత్రి, శ్రీశైలం

ప్రభుత్వ ఆసుపత్రి, విజయవాడ

గిరిజన ప్రాంతాలలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు

ఇ) సంవత్సరానికి 360 లక్షల క్లోరోక్విన్ టాబిలెట్లు

74.4 లక్షల ప్రైమాక్విన్ టాబిలెట్లు (7.5 ఎం .జి. ) అవసరమవుతాయి

| | | |
|---|---|---|
| ఈ ) ప్రణాళిక కింద నిధులు | -- | రూ. 13.87 కోట్లు |
| ప్రణాళికేతర కింద నిధులు | -- | రూ. 64.43 కోట్లు |
| మొత్తం : | | రూ. 78.30 కోట్లు |

డా.ఎస్. అరుణ : రెస్పెక్టెడ్ మేడమ్ స్పీకర్, రాష్ట్రంలో జరిగే మరణాల్లో 60 నుండి 70 శాతం వరకు గ్యాస్ట్రో ఎంటర్‌టీస్, జపనీస్ ఎన్‌కఫలిటీస్, మలేరియా వల్లే సంభవిస్తున్నాయి. దానిని దృష్టిలో పెట్టు కుని చంద్రబాబునాయుడుగారు ఈ మూడింటి మీద ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయ్ ఇవ్వాలనే ఉద్దేశ్యంతో నీరు-మీరు కార్యక్రమాన్ని తీసుకున్నారు. అదే విధంగా జన్మభూమి కార్యక్రమం కింద కూడ కొన్ని కార్యక్రమాలు తీసుకుని, చాల వరకు వీటి వల్ల సంభవించే మరణాలను తగ్గించారు. అదే విధంగా 1999 తరువాత నుండి మెదడువాపు వ్యాధిని కూడ చాల వరకు తగ్గించగలిగాము. అయితే మలేరియా వ్యాధి నివారణ గురించి మంత్రిగారు చెప్పిన సమాధానం చూస్తే, ఆ 10 జిల్లాల్లో వ్యాధి అట్లాగే ఉన్నట్లుగా ఉంది. అదే విధంగా గతంలో ఉన్న హాస్పిటల్సే ఇప్పటికీ అవే హాస్పిటల్స్ ఉన్నట్లుగా చూపించారు. అదనంగా వేరే ఏ హాస్పిటల్స్‌లోనూ మందుల లభ్యత గురించి చెప్పలేదు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజన ప్రాంతాల్లో మెదడు వాపు వ్యాధి, మలేరియా వ్యాధులు ఎక్కువుగా ప్రబలుతున్నాయి. వాటిని అరికట్టడానికి ప్రత్యేక శ్రద్ధ ఎట్లా తీసుకుంటున్నారు? ఈ వ్యాధుల నిర్మూలన కొరకు దాదాపు 2500 మంది వర్కర్స్ పనిచేస్తున్నారు. వారికి ఎటువంటి పని కల్పిస్తున్నారు? కరవు తరువాత ఈ మలేరియా వ్యాధే అతి భయంకరంగా ఉంది. అయితే ఈ వ్యాధి నిర్మూలన కొరకు ఎక్కువ నిధులు ఇచ్చినట్లుగా లేదు. ఎందుకు ఎక్కువుగా కేటాయించలేదు? మరి ఈ వ్యాధులను కంట్రోల్ చేయడానికి ఎటువంటి ప్రయత్నాలు చేస్తున్నారు ?

శ్రీ డి. నరేంద్ర కుమార్ : మేడమ్ స్పీకర్, మీ ద్వారా మంత్రిగారిని కోరేది మలేరియా కేసులు ఎక్కువుగా గిరిజన ప్రాంతాల్లో డిటెక్ట్ అవుతున్న మాట వాస్త వమేనా? రెండవది, మలేరియా కేసులను డిటెక్ట్ చేసిన తరువాత దాంట్లో 85 శాతం సెరిబ్రలా, ఫాల్సీపరా వ్యాధులుగా గుర్తిస్తున్న మాట కూడ వాస్తవమేనా? ఇప్పుడు మీరు ఈ వ్యాధులకు ఇచ్చే మందులు కాకుండా, సెరిబ్రెలా వ్యాధికి ట్రీట్‌మెంట్ ఇవ్వడానికి ఏమి చర్యలు తీసుకొంటున్నారు? అట్లాగే బ్లడ్ అనాలిసిస్ చేయడానికి గిరిజన ప్రాంతాల్లో సరైన ఫెసిలిటీస్ లేనందువల్ల ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లా వాళ్లు విశాఖపట్టణానికి రావలసి వస్తున్నది. కాబట్టి గిరిజన

ప్రాంతాల్లో బ్లడ్ అనాలిసిస్ చేసేందుకు గాను తగిన సౌకర్యాలు ఏర్పాటు చేస్తారా? చివరగా, ఈ వ్యాధిని ప్రివెంట్ చేయడానికి ప్రభుత్వం ద్వారా మస్కిటో నెట్స్ సప్లయ్ చేసే ఆలోచన చేస్తారా?

డా . ఎం. తిప్పేస్వామి(పలమనేర్) : మేడమ్ స్పీకర్ మంత్రిగారి సమాధానం చూస్తే, మలేరియా వ్యాధి ఎక్కువుగా అటవీ ప్రాంతాల్లోనూ, కోస్తా జిల్లాల్లో అంటే నీళ్లు ఎక్కువుగా ఉండే ప్రాంతాల్లో వ్యాపిస్తున్నది అని తెలుస్తున్నది. Nowadays we are getting more cases of resistant malaria. They are not responding to routine chloroquine tablets. So we require medicines to all the hospitals for the resistant malaria cases. We are also having injections. కాని ఈ ఇంజక్షన్స్ హాస్పిటల్స్‌లో ఉండటం లేదు. ఈ వ్యాధిని పూర్తిగా నిర్మూలించడానికి మీరు ఏమి చర్యలు తీసుకొంటున్నారు.

శ్రీ ఆర్.పి. భాంజ్‌దేవ్ (సాలూర్): అధ్యక్షా, ఈ వ్యాధి నిర్మూలన కొరకు ప్రభుత్వం ఇతోధికంగా నిధులు ఖర్చు చేస్తున్నప్పటికీ, మా ఏజెన్సీ ప్రాంతాల్లో ఈ వ్యాధి రోజు రోజుకు ఎక్కువ అవుతున్నది. ముఖ్యంగా గిరిజన గ్రామాల్లోనూ, కొండ ప్రాంతాల్లోనూ వ్యాపిస్తున్నది. కొండపైకి సరైన సౌకర్యాలు లేక వైద్య సదుపాయాలు అందడంలేదు. అలాగే సకాలంలకో బ్లడ్ శాంపూల్స్ తీసుకోలేకపోవడం, మందులు ఇవ్వలేకపోవడం జరుగుతున్నది. కాబట్టి దయచేసి గిరిజన, కొండ ప్రాంతాల్లో ప్రత్యేక సిబ్బందిని నియమించి వ్యాధి నిర్మూలన కొరకు చర్యలు తీసుకోవలసిందిగా మీ ద్వారా మంగ్రారిని కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య : మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఏజెన్సీ ప్రాంతాల్లో మలేరియా వ్యాధి ఎక్కువుగా ఉంటున్నది. ఈ వ్యాధి రాకుండా ఉండేందుకు గాను గతంలో మందును స్ప్రే చేసేవారు. ఇప్పుడు చేయడం లేదు. దానిని వేగవంతం చేస్తారా లేదా? అట్లాగే ఏజెన్సీ ప్రాంతాల్లో మలేరియా వ్యాధి నిర్ధారణకుగాను బ్లడ్ శాంపూల్స్ తీసుకొనే పరిస్థితి లేదు. దానిని అధిగమించేందుకు ప్రత్యేక సిబ్బందిని నియమిస్తారా?

డా. జి. ఉమ(తెనాలి) : మేడమ్ స్పీకర్, మలేరియా వ్యాధి నివారణకు సంబంధించిన డిపార్టుమెంట్ మరియు మున్సిపాల్టీ డిపార్టుమెంట్ ల మధ్య కో ఆర్డినేషన్ లేకపోవడం వల్ల పాజిటివ్ కేసులు ఎక్కువుగా నమోదు అవుతున్నాయి. ముఖ్యంగా ఈ వ్యాధి రాకుండా ఉండాలంటే యాంటీ లారా మెజర్స్ తీసుకోవలసి ఉంటుంది. దీని మీద ప్రత్యేక శ్రద్ధతో ముందుకు వెళ్లడానికి ఎటువంటి చర్యలు తీసుకొంటున్నారో తెలియచేయవలసిందిగా మీ ద్వారా గౌ.మంత్రిగారిని కోరుతున్నాను.

డా. కోడెల శివ ప్రసాదరావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు అరుణగారు, నరేంద్రకుమార్‌గారు, భాంజ్‌దేవ్‌గారు, ఉమగారు, తిప్పేస్వామిగారు మలేరియా వ్యాధి నిర్మూలన గురించి అడిగారు. ఈ రాష్ట్రంలో మలేరియా ఎండోమిక్. కొండ ప్రాంతాల్లో, అటవీ ప్రాంతాల్లో దోమలు ఎక్కువుగా తిరుగుతుండటం వల్ల ఈ వ్యాధి ప్రబలుతున్న మాట వాస్తవం .

ఉ.9.30

గత రెండు, మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం తీసుకున్న ప్రివెంటివ్ మరియు క్యూర్ మెజర్స్ వల్ల మలేరియా వ్యాధి గణనీయంగా తగ్గింది. ఆ వ్యాధితో మరణించే వారి సంఖ్య పూర్తిగా తగ్గింది. మలేరియా ఒక్కటే కాదు, గ్యాస్ట్రోఎంటరైటిస్, జపనీస్ ఎన్‌సైఫలిటిస్ మొదలైన కమ్యూనికబుల్ డిసీజెస్ కూడా గతం కంటే తగ్గుముఖం పట్టాయి. పాల్సీఫారం, వైవాక్స్ అనే రెండు రకాల దోమలు వున్నాయి. పాల్సీఫారం వల్ల వచ్చే వ్యాధి ప్రమాదకరంగా , తీవ్రంగా వుంది. వైవాక్స్ వల్ల వచ్చే వ్యాధి మైల్డ్‌గా , తక్కువగా వుంటుంది. మలేరియా కేస్‌లలో 20 శాతం వరకు పాల్సీఫారం వల్ల, మిగతా 80 శాతం వైవాక్స్ దోమల వల్ల వస్తాయి. ప్రభుత్వ గణాంకాలను తీసుకున్నట్లయితే 2001 సంవత్సరంలో 57,735 మలేరియా కేసులు నమోదైనాయి. 2002లో 35,498 కేసులు అంటే 40 శాతం తక్కువగా నమోదైనాయి. ఈసంవత్సరం చూసినట్లయితే ఈ మూడు నెలల కాలంలో జనవరి నుండి

మార్చ్ వరకు 2066 కేసులు నమోదైనాయి. పోయిన సంవత్సరం యిదే మూడు నెలల కాలంలో 3929 కేసులు నమోదయ్యాయి. దేర్ ఈజ్ గ్రాస్ రిడక్షన్. కానీ దీనివల్ల సంతోషపడవలసిన అవసరం లేదు. ఇంకా జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం వుంది. సిరిబ్రల్ మలేరియా కేసు పోయిన సంవత్సరం ఒకటి నమోదయింది. ఈ సంవత్సరం యింతవరకు నమోదు కాలేదు. ఈ వ్యాధి గురించి ప్రజలలో అవగాహన కలిగించడం కోసం గిరిజన ప్రాంతాలలో, అటవీ ప్రాంతాలలో, క్వారీ ప్రాంతాలలో ఎక్కువగా ఈ వ్యాధి ప్రబలుతుంది కనుక అక్కడి ప్రజలలో అవేర్‌నెస్ కలిగించడం జరుగుతోంది. వారికి వ్యాధి లక్షణాలను గురించి చెప్పి, మలేరియా లక్షణాలు కనిపించగానే డాక్టరు దగ్గరకు వెళ్లాలని, పరీక్షలు చేయించుకొని , మందులు తీసుకోవాలనే అవేర్‌నెస్ కలుగజేస్తున్నాము. ప్రత్యేకంగా మలేరియా నిర్ధారక శాఖను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసి తగు విధంగా నిధులు ఖర్చుచేయడం జరుగుతోంది. మలేరియా దోమలు పెరగకుండా ప్రివెన్షన్ కోసం పెస్టిసైడ్స్, డిడిటి, ఫాగింగ్ చేస్తున్నాము. మలేరియా అని నిరూపణ కాకపోయినా, ఆ వ్యాధి లక్షణాలు వుంటే మందులు వెంటనే యిచ్చి నివారించడానికి ప్రయత్నిస్తున్నాము. దాదాపు 8500 మంది కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ ట్రైబల్ ఏరియాస్‌లో, గ్రామాలలో పనిచేస్తూ వారిలో ఎవేర్ నెస్ తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. మురుగునీరు వున్నచోట, మురుగునీటి పాండ్స్‌లో గంబూషియా చేపలను వేయడం వల్ల అవి లార్వాను తినివేసి వ్యాధి ప్రబలకుండా చేస్తున్నాయి. అదేవిధంగా పాల్సీఫారం వ్యాధి తీవ్రమైంది కాబట్టి , ఖరీదైన మందులు యిస్తున్నాము. ఇయంఆర్ ఇంజక్షన్, క్వినైన్ మొదలైనవి సెరెబ్రల్ మలేరియాకు యిస్తున్నాము. ఈ ప్రాంతాలలో ఆ మందులను విస్తారంగా ఉపయోగిస్తున్నారు.

## చెన్నూరు నియోజకవర్గంలో చెక్ డ్యాం నిర్మాణం

ప్రశ్న నెం . 210(5903 జి.)

డా. యన్. సుధాకరరావు(చెన్నూరు) – గౌరవనీయులైన చిన్నతరహా సాగునీరు, భూగర్భ జల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) అనావృష్టి పీడిత ప్రాంతమయిన వరంగల్ జిల్లా చెన్నూరు నియోజకవర్గంలోని పాలేరు, ఆఖేరు నదులపై
చెక్ డ్యాములను నిర్మించాలనే ప్రతిపాదన ఏదయినా వుందా?
ఆ) అయితే దానిని ఎప్పుడు మంజూరు చేయడం అవుతుంది?
ఇ) వరంగల్ జిల్లా, చెన్నూరు నియోజకవర్గం ,నరసింహుల పేట మండలంలో కొమ్మలవంచ ఆనకట్టను
నిర్మించాలనేప్రతిపాదన వుందా?
ఈ) అయితే మంజూరు చేసిన మొత్తం ఎంత? అది ఎప్పటిలోగా పూర్తి అవుతుంది?

**చిన్నతరహా సాగునీటి శాఖా మంత్రి ( శ్రీ కె. ఇ. ప్రభాకర్):**

అ)అవునండీ.
ఆ)ఆర్ఐడియఫ్ 8 క్రింద నాబార్డు సహాయంతో చేపట్టాలనే ప్రతిపాదనలు పరిశీలనలో వున్నాయి.
ఇ) లేదండీ. నరసింహులపేట మండలం, కోములవంచ వద్ద ఆఖేరు నదిపై ౦ంపస్థుతం ఒక ఆనకట్ట వున్నది.
ఈ)ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డా. యన్. సుధాకరరావు: అధ్యక్షా, మంత్రిగారు పరిశీలనలో వుందన్నందుకు ధన్యవాదాలు. గత రెండు సంవత్సరాలుగా పరిశీలనలోనే వుందా? ముఖ్యమంత్రిగారు ప్రామిస్ కూడా చేసి వున్నందున సెంట్ పర్సెంట్ పనులు

అవుతాయని అనుకున్నాము. ఇది ఒక్కటి మాత్రం గత రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో వుంది. కరువు పీడిత ప్రాంతాలలో వరంగల్ జిల్లాలోని చెన్నూరు నియోజకవర్గం ఒకటి. ప్రతి ఏటా కరువు పీడిస్తూనే వుంటుంది. పాలేరు, ఆఖేరు నదులపై చెక్ డ్యామ్స్ కడితే వాటర్ లెవెల్ పెరుగుతుంది. ఆమండలంలోని ఆరింటిలో నాలుగు వన్ అండ్ టు కేటగిరీస్‌లో వున్నాయి. వాటిని స్టేట్‌ప్లాన్‌లో పెట్టవలసిందిగా సియం చెప్పారు. డిస్ట్రిక్ట్ ప్లాన్‌లో పెడితే సరిపోదు. స్టేట్ ప్లాన్‌లో పెట్టి రు. 2 కోట్లు శాంక్షన్ చేయవలసిందిగా కోరుతున్నాను. అదేవిధంగా కొమ్మలవంచ ఆనకట్ట శిధిలావస్థలో వుంది. 1600 ఎకరాలకు బదులు 200 ఎకరాల ఆయకట్ మాత్రమే వస్తోంది. అది కూడా కరువు పీడిత ప్రాంతమైనందున అక్కడ కూడా నిర్మిస్తే బాగుంటుంది. ఈ యిస్యూను కడియం శ్రీహరి గారి దృష్టికి, ప్రభాకర్ గారి దృ ష్టికి కూడా గతంలో తీసుకురావడం జరిగింది. కోటి రూపాయల ఎస్టిమేట్‌తో నాబార్డ్‌కు ప్రపోజల్ పంపినట్లుగా తెలిసింది. నాబార్డ్ వారు అంగీకరించనట్లయితే కొమ్మలవంచ ఆనకట్టను ఏ ఫండ్స్ ద్వారా తీసుకొని20 03-04 సంవత్సరంలో కంప్లీట్ చేస్తారు? 2003-04 సంవత్స రంలో రు. 2 కోట్లు కేటాయించి చెక్ డ్యామ్స్ కట్టవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె.ఇ. ప్రభాకర్: అధ్యక్షా, గౌరవసభ్యులు కోరినమీదట పాలేరు, ఆఖేరు నదులపై చెన్నూరు నియోజకవర్గంలో రు. 490 లక్షల అంచనాతో 19 చెక్ డ్యామ్స్ కొరకు ప్రతిపాదించడమైనది. అదేవిధరగా కొమ్మలవంచ గ్రామం దగ్గర 1964లో ఆనకట్ట నిర్మాణం జరిగిన విషయం గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. 1372 ఎకరాలు దీనిక్రింద సాగవుతోంది. కుడికాల్వ పొడవు 17 కిలోమీటర్లు, సాగయ్యే ఆయకట్ 822 ఎకరాలు. ఎడమకాల్వ పొడవు11 కిలోమీటర్లు, సాగయ్యే ఆయకట్ 550 ఎకరాలు. గౌరవసభ్యులు కేటగిరీ వన్ అండ్ టు క్రింద వున్న మండలాల్లో వర్క్స్ తీసుకోండని అన్నారు. మేము యిప్పటికే ఆదేశాలు యివ్వడం జరిగింది. క్యాటగిరీ వన్ అండ్ టు మండలాలకు ఫస్ట్ ప్రయారిటీ యివ్వవలసిందాగా జిల్లా అధికారులకు చెప్పడం జరిగింది. ఆనకట్ట విషయంలో నాబార్డ్‌కు ప్రతిపాదనలు ఏవయినా పంపించారా అని అడిగారు. ప్రతిపాదనలు పంపించాము. నాబార్డ్ ఆమోదంతో యివన్నీ చేపట్టడం అవుతుంది.

## రాష్ట్రంలోని అన్ని మండలాలలోను సర్వేయర్ పదవుల భర్తీ

స్వల్పవ్యవధి ప్రశ్న నెం.210-ఎ(7622-డి)

SRI P. PULLA RAO (Chilakaluripet)- Madam Speaker, will the Minister for Revenue be pleased to State :

a) Whether it is a fact there is a shortage of Surveyors to survey Government properties and private properties in different mandals in the State ?
b) If so, the number of mandals in where there is shortage of Surveyors ; and
c) the time by which those vacancies will be filled up ?

**MINISTER FOR REVENUE (SRI P. ASHOKA GAJAPATHI RAJU) :**

a) Yes, Madam.
b) 120 Mandals. AditionalCharge arrangements are being made whenever vacancies arises to run the survey administration smoothly.
c) Action is being taken to fill up the vacancies.

శ్రీమతి హైమవతీ దేవి, శోభ (శృంగవరపుకోట): అధ్యక్షా, రాష్ట్రంలో వున్న సర్వేయర్స్ కొరత వల్ల , భూములను ఎప్పటినుండో దున్నుకుంటున్న వారికి కూడా పట్టాలు యివ్వని పరిస్థితి వుంది. ఎప్పటిలోగా ఆ ఖాళీలను భర్తీ చేస్తారు? నా

నియోజకవర్గంలోని అరకు వ్యాలీ, అనంతగిరి మండలాలలో యంఆర్వో, ఆర్ఐ తప్ప మిగతా సిబ్బంది లేరు. ఎప్పటిలోగా భర్తీ చేస్తారు?

శ్రీ పి. అశోక్ గజపతిరాజు: అధ్యక్షా, వేకెన్సీలు వున్న మాట వాస్తవం . మండల్స్‌లో 120 వేకెన్సీలు వున్నాయి. యిబ్బందులు తగ్గించే విధంగా మా కృషి వుంటుందని తమ ద్వారా గౌరవసభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను.

## సంగారెడ్డి, ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆర్ అండ్ బి) కార్యాలయంలో పని చేస్తున్న నాల్గవ తరగతి ఉద్యోగుల సర్వీసుల క్రమబద్ధీకరణ

**స్వల్ప వ్యవధి ప్రశ్న నెం .210 – బి(7628 –జి)**

శ్రీ అసదుద్దీన్ ఓవైసి (చార్మినార్)– గౌరవనీయులైన రోడ్లు , భవనాలు శాఖ మంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) సంగారెడ్డి డివిజన్ ఎగ్జిక్యూటివ్ యింజనీర్( రోడ్లు, భవనాలు) కార్యాలయంలో వాచ్‌మెన్, యన్‌యంఆర్, స్వీపర్ల వంటి నాల్గవ తరగతి ఉద్యోగులు తాత్కాలిక ప్రాతిపదికపై గత 15 సంవత్సరాలుగా పనిచేస్తున్న విషయం వాస్తవమేనా?
ఆ) అయితే వారి సర్వీసులను క్రమబద్ధీకరించే ప్రతిపాదన ఏదయినా వున్నదా?
ఇ) వారి సర్వీసులను ఎప్పుడు క్రమబద్ధీకరిస్తారు?

**రోడ్లు, భవనాలు శాఖమంత్రి ( శ్రీ తుమ్మల నాగేశ్వరరావు)ః**

అ) లేదండీ.
ఆ) లేదండీ.
ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

SRI AKBARUDDIN OWAISI : Madam Speaker, this issue has already been raised in the last Assembly. The Hon'ble Minister gave an answer stating No...No. But the fact is that in the Sangareddy proper many Class-IV employees are working in the office of the Executive Engineer (R &B) for the past 15 years. The Review Committee, Finance and Planning Department has also recommended for their regularisation and to increase their salaries. Last time when the issue was raised, the Hon'ble Minister assured that he would regularise them. But, now he is giving an answer stating "No". I need a clarification from the Minister in this regard.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: అధ్యక్షా, ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ వారు జీవోయంయస్ నంబర్ 1112 జీవోను 1997లో యిస్యూ చేశారు. 1993 నాటికి 10 సంవత్సరాలు పూర్తి అయిన వారికి రెగ్యులేషన్ జరుగుతుంది. సుల్తానా అనే మహిళకు 93 నాటికి రెండు సంవత్సరాల సర్వీస్ మాత్రమే వుంది.
ఉ.9.40

అందువల్ల రెగ్యులరైజేషను జరగలేదని మనవి చేస్తున్నాను.

# జీరో అవర్

శ్రీ కె. సత్యనారాయణ గౌడ్(చొప్పదంటి) :- అధ్యక్షా, ఇది గీత కార్మికులకు సంబంధించిన విషయం. హరిహర కళాభవన్ లో ముఖ్యమంత్రి గారితో స్వయంగా 10 వేల మంది గీత కార్మికులు కలిసి సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. దానిలో ప్రభుత్వం అంగీకరించింది. సమగ్ర గీత పారిశ్రామికుల చట్టం తెస్తామని అన్నారు. ఇంతవరకూ దాని ఊసు లేదు. గీత కార్మికుల సంక్షేమం కోసం బడ్జెటులో ప్రత్యేక నిధులు కేటాయిస్తామన్నారు. కాని ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. మిగతా బలహీన వర్గాల వారికి అదనంగా కేటాయిస్తున్నారు గానీ గీత కార్మికులు తమ కష్టార్జితం నుంచి వారి సంక్షేమం కోసం డబ్బు కేటాయించమంటే ప్రభుత్వం వెనుకాడుతోంది. సమగ్ర చట్టం తీసుకురావాలని ఎన్నో సంవత్సరాల నుంచి పోరాటం చేస్తూ వుంటే, ప్రభుత్వం ఇచ్చిన హామీనే నిలబెట్టుకోవడం లేదు. చెట్లు పెంచుకోడానికి భూమి కేటాయిస్తామని చెప్పి, కేటాయించ లేదు. భూమి కొనుగోలు కోసం ఆర్థిక సహాయం చేస్తామని, డబ్బు కేటాయిస్తామని అంటూ ప్రభుత్వం ఎటువంటి సహాయమూ చేయడం లేదు. అలాగే ఎక్స్‌గ్రేషియా 3-4 సంవత్సరాలకు చెల్లిస్తున్నారు. ఎవరైనా చనిపోతే ఆపద్బంధు పథకానికి లింకు చేస్తున్నారు. ఇందులో ఎన్నో అవకతవకలు జరుగుతున్నాయి. లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లించామని ప్రభుత్వం ప్రకటించారు. దాని మీద ఒక నిర్దిష్టమైన ఆలోచన వారికి లేదు. బై ప్రొడక్ట్సు పెంచుకుని గీత కార్మికుల నిరుద్యోగ సమస్యలు పరిష్కరించడానికి ఆలోచన ఉందని అన్నారు. కాని ఆ దిశ గా ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదు. గీత కార్మికులలో అనైక్యతను పెంచడానికి ప్రభుత్వం తరపున ప్రయత్నాలు జరిగి చాలా సొసైటీలు మూత పడినాయి. లక్షలాది గీత కార్మికులు నిరుద్యోగులుగా ఉండి, ఆకలితో అలమటిస్తూ, కనీసం తినడానికి తిండి లేని పరిస్థితులలో ప్రాణాలకు తెగించి, వృత్తి మీద ఆధారపడివున్నారు. లక్షలాది గీత కార్మికులతో ఈనాడు ఇక్కడ సభ జరుగుతోంది. ప్రభుత్వం చొరవ తీసుకుని, కనీసం శాసనసభ్యులతో కూడా చర్చించే ఆలోచన ప్రభుత్వం చేయడం లేదు. ఈ రోజు జిల్లాల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా గీత కార్మికులు హైదరాబాదులో సమవేశమవుతున్నారు. వాళ్ల ప్రతినిధులు వస్తున్నారు. దయచేసి, ప్రభుత్వం ముఖ్యమైన నాయకులను పిలిచి, 7-8 మంది శాసన సభ్యులం ఉన్నాం, వారిని మంత్రిగారు పిలిచి కూర్చోబెట్టి వారి సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ టి. సీతారాం :- అధ్యక్షా, వారు అనేక సమస్యలు సభ ముందు పెట్టడం జరిగింది. వారింకో ఫాంలో వస్తే ప్రభుత్వం గీత కార్మికుల సంక్షేమం కోసం ఏమేమి చేస్తున్నదో స్పష్టంగా చెప్పడానికి అవకాశం ఉంటుంది. జీరో అవర్ కాబట్టి, వారు చెప్పినవి నోట్ చేసుకున్నాను. ఇంకో ఫాంలో వస్తే, చర్చకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలియజేస్తున్నాను.

శ్రీ అయ్యాజీ వేమ, మానేపల్లి (నగరం):- అధ్యక్షా, నా నియోజకవర్గం కేఎన్‌పల్లి సొసైటీలో రూ.కోటీ 50 లక్షల కుంభకోణం జరిగింది. ఆ సొసైటీ అధ్యక్షులుగా, సభ్యులుగా పని చేస్తున్న ఉద్యోగులు బినామీ పేరుతో రూ. కోటీ 50 లక్షలు తినేసినట్లు రుజువైంది. వీటిని చూస్తున్న అధికారిని ఈ సొసైటీ ఉద్యోగులతో సంబంధం ఉన్న కొందరు ఎంక్వయిరీ చేయించకుండా బెదిరిస్తున్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చినప్పటికీ వారు ఎటువంటి చర్యలూ తీసుకోలేకపోయారు. గౌ.మంత్రి గారి దృష్టికి తెస్తున్నాను. వేరే సొసైటీ ఉద్యోగులు ఈ సొసైటీ సభ్యులను, కార్యదర్శులను రక్షించడానికి ప్రయత్నం చేస్తూ ఎంక్వయిరీ తప్పు దారి పట్టించడానికి ప్రయత్నిస్తున్నారు. అటువంటి కార్యదర్శులను ఎంక్వయిరీలో జోక్యం చేసుకోకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ చిక్కాల రామచంద్రరావు :- గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. తప్పకుండా తగు చర్యలు తీసుకుంటాను.

Syed Sajjad:

جناب سید سجاد - میں ہوم منسٹر صاحب کی توجہ مبذول کروانا چاہتا ہوں کہ پرانے شہر میں دو تین دن پہلے سے واقعات رونما ہو رہے ہیں فرقہ پرست جماعتیں بجرنگ دل، ویشوا ہندو پریشد اور بی جے پی کے ورکرس شہر حیدرآباد کی پر امن فضاء کو خراب کرنا چاہتے ہیں کل کا جو واقعہ ہوا دو نوجوان لڑکیوں کو ٹکر دے کر روکا گیا ان کا برقعہ اتار گیا اور ان پر رنگ ڈالا گیا اسی طریقہ سے کل ریں بازار علاقہ میں مجیب نام کے ایک لڑکے کے سر پر مار کر زخم کر دیا گیا اور اس کے ہاتھ توڑ دیے گئے لیکن ان مجرموں کے خلاف کوئی قانونی کاروائی نہیں کی گئی بلکہ خود مجیب کے بھائی کو گرفتار کیا گیا اس پر مقدمہ درج کیا گیا- پولیس کو غیر جانبدار رہنا چاہیے - اگر ایسے واقعات کو نہیں روکا جائے تو لا اینڈ آرڈر کا مسئلہ پیدا ہوگا- ہوم منسٹر صاحب آپ خاص کر اس طرف توجہ دیں یہ حکومت کی ذمہ داری ہے نظم وضبط کو برقرار رکھنا- اقلیتی لوگ کسی کے رحم وکرم پر رہنے والے نہیں ہیں- اقلیتوں پر مظالم ہو رہے ہیں انھیں مار اپیٹا جا رہا ہے پولیس کو چاہیے کہ وہ غیر جانبداری سے کام لیں-

جناب ٹی دیویندر گوڑ- سید سجاد صاحب نے جو کہا ہے اس کو نوٹ کر لیا ہوں اور انھیں یہ تیقن دینا چاہتا ہوں کہ کسی بھی قسم پر نظم وضبط کو برقرار رکھا جائیگا- حیدرآباد میں کوئی بھی فرقہ وارانہ فسادات پیدا نہیں کر سکے گا، اگر کوئی کرنے کی کوشش کریگا تو اس کے خلاف فوری کاروائی کی جائیگی-

---

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట):- అధ్యక్షా, వారు మా పేరు తీశారు. ఎంఐఎం వాళ్లకు ఇదొక అలవాటైపోయింది. రోజూ జీరో అవర్లో ఒక ఇష్యూ తెచ్చి, బీజేపీని, ఇతర సంస్థలను బద్నాం చేయాలని ప్రయత్నిస్తున్నారు. ఓల్డ్ సిటీలో ఐఎస్ఐ వాళ్లను ప్రోత్సహించి, ఎంకరేజ్ చేస్తున్నవాళ్లు వారు. దేశద్రోహ పనులు చేస్తున్న వాళ్లు వారు.

( బీజేపీ, ఎంఐఎం సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, తమరి ద్వారా ప్రస్తావించే సమస్య హమాలీలకు సంబంధించింది. వారు మూసీ నది బరువు కంటే ఎక్కువ బరువు మోస్తున్నారు. వారికి కనీస రక్షణ లేదు. భద్రత లేదు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారుగా 12 లక్షల మంది హమాలీ కార్మికులు పని చేస్తున్నారు. వాళ్లకు ఒక సమగ్రమైన చట్టం ఇప్పటి వరకూ లేదు. బియ్యం, పిండి మిల్లులలో పనిచేసే వారికి సంబంధించి పని నిబంధనలు ఉన్నప్పటికీ, కనీసం లేబరు ఆఫీసరు వాటిని అమలు చేసే పరిస్థితి లేదు. హమాలీలు మోత మోసే వారే తప్ప వారు ఏ రకమైన సౌకర్యానికీ నోచుకోలేదు. ఇప్పుడున్న పరిస్థితులలో 25 వేల వరకూ స్టాక్ పాయింట్సు, రేషన్ నిల్వలు చౌక దుకాణాల వారు నిర్వహిస్తున్నారు. ఇప్పటికీ 50 పైసలు కూడా వారికి పెంచాలనే ఆలోచన ఉందా అంటే దానికి సిద్ధంగా లేరు. సమగ్రమైన చట్టం గురించి అసెంబ్లీలో ఇంతకు ముందు చాలాసార్లు చెప్పినప్పటికీ దానిని గురించి వివరణ లేదు. ఇప్పుడున్న ప్రైవేటు గోడౌన్సును ప్రభుత్వం స్వాధీనం చేసుకోకుండా ప్రైవేటు వ్యక్తులకు ఇస్తే భద్రత లేకుండా పోయింది. ఒక్కొక్క హమాలీకి రూ.10 వేల నుంచి 20 వేలు తీసుకుని పని చేస్తున్న వాళ్లను పక్కన పడేస్తున్నారు. ఇప్పుడున్న కరువు పరిస్థితులలో హమాలీలు అరకొర పనులు చేస్తున్న వారికి కనీసం భద్రత కల్పించకపోతే గుడ్ గవర్నెన్స్ కు అర్థం లేకుండా పోతుంది. దయచేసి, ఏదో ఒక ప్రతిపాదనతో లేబరు మినిస్టరు గారు వస్తారంటున్నారు. ప్రత్యేకంగా అసిస్టెంటు లేబరు ఆఫీసర్సు ఉంటున్నారు. వాళ్లను గురించి పట్టించుకోవడం లేదు.

శ్రీ పి. బాబూమోహన్ :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. మధ్యాహ్నం మీటింగు కూడా పెట్టాను. తప్పనిసరిగా తగు చర్యలు తీసుకుంటాను.

శ్రీ జి. సాయన్న (సికింద్రాబాద్ – కంటోన్మెంట్):– అధ్యక్షా, ఇది రెవెన్యూకి సంబంధించిన విషయం. మల్కాజ్‌గిరి శివార్లలో 278 సర్వే నెంబరులో చాలా సంవత్సరాలుగా ఒక సమస్య ఉంది. అక్కడ 236 ఎకరాలలో దాదాపు 19 బస్తీలు వచ్చి 20 సంవత్సరాల పైగా అయింది. గతంలో భూదానయజ్ఞంలో ఈ భూమిని పంచడం జరిగింది. కాని తర్వాత ఇది ప్రభుత్వ భూమి అని ప్రభుత్వం గుర్తించేక అక్కడ ఇబ్బందులు ఎదురయ్యాయి. దీనిని గురించి చాలామంది పట్టాలు ఇవ్వమని, ఏదో ఒక రకంగా చేయమని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.

ఉ. 9 . 50

1997 లో శ్రీ దేవెందర్ గౌడ్‌గారు రెవిన్యూ మంత్రిగా ఉండగా అక్కడ 125 పట్టాలు పేదలకు పంచడం జరిగింది . చాలా కష్టపడి కూడబెట్టుకున్న డబ్బుతో కట్టిన ఇండ్లు రెగ్యులరైజ్ చేయాలని 508 జి వో ఇచ్చారు . చాలామంది పేద, మధ్య తరగతి కుటుంబాలు అక్కడ వునాయి . రెవిన్యూ అధికారులు అక్కడ రు 400, 500 లుగా నిర్ణయించారు . వారు అంత కట్టలేము, గతంలో కొన్నాము అని బాధపడుతున్నారు . సీలింగ్ రేటు గుడిసెలకు ఇచ్చే మాదిరిగా ఇస్తే రెవిన్యూ ఆదాయం వస్తుంది . చాలా సంవత్సరాల నుండి కనీసం రు లక్ష ఆదాయం లేని వారు కూడా చాలా ఇబ్బంది పడుతూ, పిల్లల పెండ్లి చేయడానికి ఇండ్లనుతాకట్టు పెట్టుకోలేని పరిస్థితి ఉంది . దానిని రెగ్యులరైజ్ చేస్తే రెవిన్యూ శాఖ ఆదాయం పెరుగుతుంది . మల్కాజగిరిలో భూగర్భ డ్రైనేజి సమస్యకు డబ్బు సమకూరుతుంది అని తెలియజేస్తున్నాను .

శ్రీ పి అశోక్ గజపతి రాజు : అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను . We are trying to find out solution, which will be reasonable and fair to all concerned.

శ్రీ టి. వెంకటేశ్వర్లు (బూర్గంపహాడ్): అధ్యక్షా, బూర్గుంపహాడ్ నియోజకవర్గంలో ఎక్కడ కూడా అగ్నిమాపక కేంద్రం లేదు . ఈ విషయం సభదృష్టికి కూడా తేవడం జరిగింది . అది పూర్తిగా గిరిజన ప్రాంతం . ఈ మధ్య అనేక గ్రామాలు అగ్నికి ఆహుతి కావడం జరిగింది . మణుగూరు పట్టణంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుచేస్తే నా నియోజకవర్గానికి న్యాయం జరుగుతుందని సభ దృష్టికి తెస్తున్నాను .

శ్రీ టి దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, ఒకసారి పరిశీలించి యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది .

## అర్జీల సమర్పణ

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి (నెల్లూరు): మేడమ్, నెల్లూరు జిల్లాలో శ్రీ బాబు జగజ్జీవనరాం భవన నిర్మాణానికి సంబంధించిన పిటీషన్ ఇస్తున్నాను .

(మేడమ్ స్పీకర్‌కు అర్జీని సమర్పించారు )

శ్రీ మండలి బుద్ధ ప్రసాద్ (అవనిగడ్డ): మేడమ్, అవనిగడ్డ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సంబంధించి పిటీషన్ ఇస్తున్నాను .

(మేడమ్ స్పీకర్‌కు అర్జీని సమర్పించారు )

శ్రీ సున్నం రాజయ్య ః మేడమ్ స్పీకర్, వలస కార్మికులకు సంబంధించిన పిటీషన్ సమర్పిస్తున్నాను.

(మేడమ్ స్పీకర్‌కు అర్జీని సమర్పించారు )

## స్పెషల్ మెన్షన్

శ్రీ బి గోవర్ధన్ (ఆర్మూర్)ః అధ్యక్షా, ఇది గౌరవ హోమినిస్టరుగారికి సంబంధించిన విషయం . నిన్న సాయంత్రం మా కానిస్టిట్యుయెన్సీలో సిరికొండ మండల కేంద్రంలో సాయంత్రం 5 గంటలకు సిఆర్‌పిఎఫ్ జవాను అదే పోలీసుస్టేషన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్, ఇతర కానిస్టేబుల్స్ ముగ్గురు తురాజీ, ఇద్రిషరీఫ్‌లను విచక్షణారహితంగా కాల్చడం జరిగింది . దానికి కారణం సిఆర్‌పిఎఫ్ జవాను కొంతమంది మహిళతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నారు అనే నేరంపై పై అధికారులకు ఫిర్యాదు చేయడం వలన , పై అధికారి అతనిని మందలించడంతో ముగ్గురు కానిస్టేబుల్‌సను విచక్షణారహితంగా కాల్చారు . నేను రిక్వెస్ట్ చేసేది సమస్యాత్మక పోలీసుస్టేషన్లలో సిఆర్‌పిఎఫ్ గ్రూపును పెట్టడం , మన స్టేట్ నుండి కాకుండా ఇతర రాష్ట్రాల నుండి వచ్చినవాళ్లు కావడంతో చాలాకాలంగా కుటుంబాలకు దూరంగా ఉండి డ్యూటీ చేస్తున్నారు కాబట్టి ఫ్రస్టేషన్‌కు గురై చిన్న చిన్న విషయాలకు తోటివారిని కాల్చే పరిస్థితి ఉంది కాబట్టి ఈ విషయంలో హోంమినిస్టరుగారు ఆలోచించి చనిపోయిన వారి కుటుంబాలను ఆదుకోవాలి . ఆ కుటుంబంలోని వ్యక్తులకు ప్రభుత్వం ద్వారా ఉద్యోగాలు ఇప్పించాలని కోరుతున్నాను .

డా. ఎన్ సుధాకర రావు ః అధ్యక్షా, ఇది హెల్త్ అండ్ మెడికల్ మినిస్టరుగారికి సంబంధించింది . తొర్రూరు వద్ద ముఖ్యమంత్రిగారు ప్రకటించిన వాగ్దానాలన్నిటికీ సంబంధించి జీవో ఇష్యూచేసి పూర్తిచేస్తున్నారు . అక్కడి పిహెచ్‌సికి కూడా సిఎం గారు ఫౌండేషన్ వేసి దానిని కంప్లీట్ చేశారు . దానిని ఎపివివి నుండి హ్యాండెడ్ ఓవర్ చేసుకుంటే వారి వాగ్దానం పూర్తి అవుతుంది . అలాగే ఎస్ఆర్ఎస్‌పి, మా నాన్నగారు యతిరాజా రావుగారి పేరుమీద పార్కుకు సిఎం గారు ఫండ్ ఇస్తామని అన్నారు . అలాగే పాలకుర్తి కమ్యూనిటీ సెంటరుకూడా జివో ఇష్యూ అయింది కాబట్టి వెంటనే పనులు ప్రారంభించాలని కోరుతున్నాను . ఇక దంతాలపల్లి పిహెచ్‌సి లో లేడీడాక్టరును వేయాలి . 6 మండలాల్లో సబ్ సెంటరు బిల్డింగులు లేవు . ఒక ఎన్ఆర్ ఐ లక్ష్మంపల్లి మండలంలోని కుడుకల పల్లిలో ఇస్తామని అన్నారు . దానిని తీసుకుని వీక్లీ డిస్పెన్సరీగా పెట్టాలని కోరుతున్నాను .

శ్రీ యు పురుషోత్తమ రెడ్డి (రామన్నపేట్)ః అధ్యక్షా, అసలే కరువు రక్కసి కోరల్లో చిక్కుకున్న నల్గొండ జిల్లాలో మంచినీరు దొరకని పరిస్థితిలో మొన్న 17వ తేదీన వడగండ్ల వాన పడి చాలా గ్రామాలలో పంట నాశనం అయింది . ఇండ్లు కూలిపోవడం జరిగింది . నేను 19వ తేదీ నిన్న ఉదయం కొన్ని ప్రాంతాలకు వెళ్లినప్పుడు అప్పుడు కూడా పెద్ద మంచుగడ్డలు ఉన్నాయి . వరి మొత్తం పోయింది . మిర్చి మొత్తం నాశనం అయింది . పండ్ల తోటలు పోయాయి . సింగరం అని ఆలేరు కానిస్టిట్యుయెన్సీలో పెద్ద చెట్టు కనీసం లారీ కాయలు దాని క్రింద పడ్డాయి . అంత మంచి చెట్టును రైతు రు 6 వేలకు అమ్మారు . పెంకుటిళ్లు కూలిపోవడం జరిగింది . నా కానిస్టిట్యుయెన్సీ మరిగడప, గంగాగూడెం, నూనెగూడెం గ్రామాలలో పంటలు మొత్తం పోయాయి . ఇది రెవిన్యూ మినిస్టరుగారు గమనించాలని కోరుతున్నాను . ఇంతవరకు ఒక్క రెవిన్యూ ఆఫీసర్ కూడా అక్కడకు వెళ్లలేదు . నిన్న వెళ్లి వచ్చాను, సాయంత్రం మళ్లీ 4 గ్రామాలలో పడింది . అనంతారం, సుద్దాల, వెలమజాల, బురుజుబాయి, కొమ్మాయిపల్లి లలో మిగిలిన పంట కూడా పూర్తిగా పోయింది . అలాంటి పరిస్థితిలో ప్రభుత్వం ఆదుకోవలసిన బాధ్యత ఎంతైనా ఉంది . బియ్యం ఇవ్వడం గానీ, తక్షణసహాయం ఏమి జరగలేదు .

SRI P. ASHOK GAJAPATHI RAJU: For the past two days, the reports of hailstorm are coming in through out the state. We have alerted the concerned district administrations and we are awaiting their reports. Soon after the receipt of the reports, relief operations will be started as per the scales eligible. The Hon'ble Member has mentioned that no relief has come, we will definitely see that it is reached immediately to the deserved.

శ్రీ పి చలపతి రావు (ఎలమంచిలి): అధ్యక్షా, విశాఖ జిల్లాలో ఎలమంచిలి నియోజకవర్గంలో ని అచ్యుతాపురం మండలం, రాంబిల్లిలో ప్రత్యేక ఆర్థిక మండలాన్ని నిర్మించడానికి ప్రభుత్వం యోచన చేస్తున్నది . అందులో 9,200 ఎకరాల భూమి సేకరిస్తున్నారు . అక్కడ వున్న చిన్న, సన్నకారు రైతులు అందరూ వ్యవసాయం మీద బ్రతికేవారే . అందుకని వారు కోల్పోయిన భూమికి సరసమైనధర ఇచ్చి, కొన్ని గ్రామాలు కూడా ఖాళీ చేయిస్తున్నారు . వారికి నివాసయోగ్యమైన స్థలాలు ఇచ్చి వారి కుటుంబంలో ఒక్కొక్క కుటుంబానికి ఒక ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు . ప్రభుత్వం దీనిని దృష్టిలో పెట్టుకుని న్యాయం చేయాలని కోరుతున్నాను .

శ్రీ కె విద్యాధర రావు : అధ్యక్షా, నోట్ చేసుకోవడమే కాకుండా మూడు సమావేశాలు రైతులతో, గౌరవ సభ్యులతో జరిపాను . అయినాసరే వారు మెన్షన్ చేశారు . తప్పకుండా న్యాయం చేయడం జరుగుతుంది .

ఉ.10.00

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఇది సాంకేతిక విద్యాశాఖా మంత్రిగారికి సంబంధించిన అంశం. ఐ.ఐ.టి. కాలేజ్‌కు సంబంధించి మనం ఇక్కడ యునానిమస్‌గా ఒక రిజల్యూషన్‌ను పాస్ చేసాము. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి దానిని తీసుకు రావడానికి ప్రయత్నం చేస్తామని చెప్పారు. అది ఇంతవరకూ ఏ స్థాయిలో వుందో కూడా తెలియలేదు. కనీసం ఫ్లోర్ లీడర్స్‌ను కూడా పిలవలేదు. అసలు ఆ ఇష్యూ ఏమైంది, అవుతుందా, లేదా ? సాంకేతిక విద్య మీదనే ఆలోచన వుందని చెప్పారు. అసలు సాంకేతిక విద్యకు సంబంధించి బాసరలో సరస్వతీదేవి దగ్గర ఆ కాలేజ్‌ను ఏర్పాటు చేస్తామని చెప్పారు. అది అసలు ఏమైంది ?

శ్రీ ఎన్.ఆంజనేయులు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాము, దానిని పరిశీలించి తగు చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ తోట త్రిమూర్తులు(రామచంద్రాపురం) : అధ్యక్షా, ఇది ఆర్ అండ్ బి శాఖా మంత్రిగారికి సంబంధించింది. రామచంద్రాపురంలో ఒక బైపాస్ రోడ్ వేయాలని ఒక ప్రతిపాదనను పంపించాము. దానికి ల్యాండ్ అక్విజిషన్‌ను కూడా కాంట్రాక్టర్‌నే చేసుకోమని వర్క్‌ను బి.ఒ.టి.లో పిలుస్తున్నారు. ల్యాండ్ అక్విజిషన్‌ను గవర్నమెంట్ చేసి, దానికి సంబంధించిన డబ్బును, ఏ కాంట్రాక్టర్ అయితే బి.ఒ.టి.లో వస్తారో వారికి ఇస్తే బాగుంటుంది కాని, కాంట్రక్టర్‌నే ల్యాండ్ అక్విజిషన్‌ను చేసుకోమని అంటే కష్టమవుతుంది, ఆ పని పూర్తయ్యే అవకాశం వుండదు. కాబట్టి ఆ బాధ్యతను ప్రభుత్వమే తీసుకుని ల్యాండ్ అక్విజిషన్‌ను చేయించి బైపాస్ రోడ్‌ను బి.ఒ.టి.లో పూర్తి చేయించాలని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు : గౌరవ సభ్యులను అడిగి, ఆయన మనసులో వున్నట్లుగా చేయడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్ (ఇందుర్తి): మేడమ్ స్పీకర్, ఇది ఆర్ అండ్ బి మంత్రిగారికి సంబంధించింది. కరీంనగర్ జిల్లా, ఇందుర్తి నియోజక వర్గంలో గజిల్లాపూర్ -- రామచంద్రాపురం గ్రామాల మధ్య బ్రిడ్జ్ పంచాయతీరాజ్ అండ్ రూరల్ డవలప్‌మెంట్ శాఖ ద్వారా మంజూరై టెండర్లు పిలువబడిన విషయం వాస్తవమేనా ? అదే విధంగా దేవక్‌పల్లి, వరికోల్ గ్రామాల మధ్య ఆర్ అండ్ బి శాఖ ద్వారా ఒక బ్రిడ్జ్‌ను 'నాబార్డ్ స్కీమ్-8' ద్వారా నిర్మించుటకు సిఫార్సు చేసిన విషయం వాస్తవమేనా ? పై రెండు బ్రిడ్జ్‌ల నిర్మాణానికి గౌరవ ముఖ్యమంత్రి గారూ, ఆర్ అండ్ బి శాఖా మంత్రిగారూ హామీ ఇచ్చిన విషయం కూడా వాస్తవమేనా ? ఈ బ్రిడ్జ్ నిర్మాణం గురించి ఒక వివాదం జరుగుతున్న విషయం కూడా వాస్తవమేనా ? పై విషయాలను మంత్రిగారు స్పష్టం చేయాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు : గౌరవ సభ్యులు అడిగితే దానిని నాబార్డ్‌లో పెట్టాము. అది రాగానే వర్క్ టేకప్ చేస్తాము.

శ్రీమతి పి.బాపనమ్మ (ప్రత్తిపాడు): అధ్యక్షా, ఇది భారీ నీటి పారుదల శాఖ మంత్రిగారికి సంబంధించింది. నా నియోజక వర్గంలో ఏలేరు ప్రాజక్ట్ క్రింద గతంలో ముంపు బాధితులకు నష్టపరిహారం ఒక ప్రాతిపదికన జరుగుతోంది. కోర్ట్‌కు వెళ్లిన వారికి నష్టపరిహారం ఇచ్చి, వెళ్లని వారికి ఇవ్వడం లేదు. వారికి ఏ విధమైన సదుపాయం కలుగజేస్తున్నదీ తెలుపవలసిందిగా మంత్రిగారిని తమద్వారా కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను, వెంటనే తగు యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ డి.నాగేందర్ (ఆసిఫ్‌నగర్): అధ్యక్షా, ఇది హోమ్ మినిస్టర్ గారికి సంబంధించింది. నాగార్జున ఫైనాన్స్ కంపెనీ వారు చేస్తున్న కార్యకలాపాలకు అదుపు లేకుండా పోయింది. వందలాది మంది ప్రజలు డిపాజిట్ చేసుకున్న అమౌంట్ మెచ్యూర్ అయిన తరువాత కుడా ఇవ్వడం లేదు. పోలీసు కంప్లయింట్ ఇస్తే కూడా తీసుకునే పరిస్థితి లేదు. విజయనగర్ కాలనీకి సంబంధించిన సూర్యారావు అనే వ్యక్తే కాకుండా వందలాది మంది సంతకాలు పెట్టి ఇచ్చిన రిప్రజంటేషన్‌ను తమకు కూడా ఇచ్చాము. దాని మీద హోమ్ మినిస్టర్ గారు చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

మేడమ్ స్పీకర్ : మినిస్టర్ ఫర్ హోమ్, ప్లీజ్ నోట్ డౌన్.

శ్రీ అయ్యాజీ వేమ, మానేపల్లి : అధ్యక్షా, నా నియోజక వర్గంలో మామిడి కుదురు మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయడం జరిగింది. జూనియర్ కళాశాలకు జిల్లా పరిషత్ వారు సైట్ ఏర్పాటు చేసారు. పంచాయతీరాజ్ శాఖ అధికారులకు ఆ సైట్‌ను జిల్లా పరిషత్ వారికి హాండోవర్ చేయవలసిందిగా గత 15 సంవత్సరాలుగా కోరుతున్నప్పటికీ వారు తగు విధంగా స్పందించడం లేదు. గత 15 సంవత్సరాల నుంచీ ఫైల్ పెండింగ్‌లో వుంది కాబట్టి పంచాయతీరాజ్ శాఖ వారు ఆ సైట్‌ను జిల్లా పరిషత్ వారికి హాండోవర్ చేసే విధంగా సత్వరమే చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

మేడమ్ స్పీకర్ : నౌ టీ బ్రేక్ ఫర్ 10 మినిట్స్.

( టీ విరామం కొరకు సభ ఉదయం గం. 10.04 ని.లకు వాయిదా పడినది )

సభ తిరిగి ఉ.10.19 ని.లకు సమావేశమైంది
(మేడమ్ స్పీకర్ అధ్యక్షస్థానంలో ఉన్నారు)

## 304వవ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

## 1. రాష్ట్రంలో పాఠశాల విద్యాభివృద్ధికై ప్రభుత్వం తీసుకున్న చర్యల గురించి

•శ్రీ పల్లె రఘునాథరెడ్డి (నల్లమడ):-అధ్యక్షా, ఏ వ్యవస్థైనా, ఏ సమాజమైనా, ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా,సాంస్కృతికంగా అనుకొన్న రీతిలో, ఆశించిన రీతిలో అన్ని విధాలా అభివృద్ధి చెందాలంటే అందరికి విద్య అవసరం. ఈ విద్య మనిషి వివేకాన్ని, ఆలోచనను, అవగాహనను పెంపొందిస్తుంది. విద్య ద్వారా ఆత్మ విశ్వాసం, సామాజిక చైతన్యం, ప్రతిభా, శక్తి సామర్థ్యాలు, సాధికారిత వృత్తి మెళకువలు పెంపొందించబడతాయి. మనిషిలోని శక్తి సామర్థ్యాలు సామాజానికి సంపూర్ణంగా ఉపయోగించాలంటే అందరికి విద్య అవసరమని ప్రభుత్వం గుర్తించింది. మహోన్నతమైన మానవతా వాదులు, మహా పండితులు అయిన, భర్తృ హరి, ఎడ్మాండ్ బర్క్, మహాత్మాగాంధీ, బెట్రాండ్ రస్సెల్, స్వామి వివేకానంద, మహమ్మద్ ప్రవక్త, ఎందరో ఉన్నారు. విద్యా పరదేవత, విద్యకి మించిన దైవం లేదని చెప్పారు. ఈ విషయాలని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని చారిత్రాత్మకమైన నిర్ణయాలు తీసుకొంటోంది. పుట్టిన ప్రతి ఒక్క బిడ్డ ఉండాల్సింది తల్లి ఒడిలో కాదు బడిలో అనే సూత్రాన్ని ప్రభుత్వం గుర్తించింది. ఉచిత సార్వత్రిక విద్యను విద్యార్థికి 14 సంవత్సరాల వయస్సు వరకు అందించాలని ప్రభుత్వ లక్ష్యం. తరగతిగదుల్లో దేశ భవిష్యత్తు రూపుదిద్దుకొంటుందని కొఠారి కమీషన్ నివేదిక లో చెప్పిన విషయాన్ని ప్రాతిపదికగా తీసుకొని ఈ ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ప్రతిఒక్క కి.మి.కి ఒక ప్రాథమిక పాఠశాల, ప్రతి మూడు కి.మీ. లకు ప్రాథమికోన్నత పాఠశాల, ప్రతి 5 కి.మీ వరకు హై స్కూల్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపట్టింది. ప్రాథమిక విద్యలో అత్యధిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించాలని కె.యు. బ్యాండ్ ద్వారా విద్య, విజ్ఞాన ప్రసారా కార్యక్రమాలను చేపట్టిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కిందని తెలియజేస్తున్నాను. స్వాతంత్ర్యానంతరం, దేశంలో, రాష్ట్రంలో విద్యకు ప్రాధాన్యత ఇవ్వలేదు. ఎక్కడ విద్య నేర్పితే ప్రజల్లో చైతన్యం వస్తుందోనని, స్ఫూర్తి వస్తుందోనని, ఎక్కడ తాము చేసే కార్యక్రమాలు బయటపడతాయోనన్న ఉద్దేశ్యంతో గత ప్రభుత్వాలు విద్యకు ప్రాధాన్యత ఇవ్వలేదు. 1991 వరకు దేశంలో అక్షరాశ్యత 44 శాతం ఉండగా, నేడు 61.1% కి పెరిగింది. 17శాతం అక్షరాశ్యత పెంచిన ఘనత ఈ రాష్ట్ర ప్రభుత్వానికే దక్కిందని తెలియజేస్తున్నాను. ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇంత స్వల్ప వ్యవధిలో ఇంత శాతం అక్షరాశ్యతను సాధించలేదని తెలియజేస్తున్నాను. అక్షరాశ్యతను పెంచడానికి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ముఖ్యమైనది. 5 ప్రాథమిక, రెండు ప్రాథమికోన్నత, మూడు హై స్కూల్ స్థాయిల్లో విద్యని నేర్పించడం జరుగుతుంది. క్లాస్ రూమ్స్‌లను నిర్మించడం, త్రాగునీటిని , కాంపౌండ్ వాల్‌ని, లైబ్రరీ, ల్యాబొరెటరీ వంటి మౌలిక కనీస సౌకర్యాలను కల్పించాలనే ఉద్ధేశ్యంతొ 'డిపెప్' ద్వారా, 11వ ఫైనాన్స్ ద్వారా, పి.ఎం.జి.వై. ద్వారా, ఆపరేషన్ బ్లాక్ బోర్డు ద్వారా అనేక కార్యక్రమాలు చేపట్టి 25వేల స్కూల్ బిల్డింగ్స్ ని ప్రభుత్వం కట్టించింది. ఈ స్వల్ప కాలంలో ఎన్నో వేల స్కూల్ బిల్డింగ్స్‌ని కట్టిన ఘనత ఈ రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుంది. ఒక కి.మీ.లో స్కూల్ లేని చోట 7357 ప్రాథమిక పాఠశాలలను, 4352 ప్రాథమిక పాఠశాలలను, అప్పర్ ప్రయిమరీ స్కూల్స్‌గా అప్‌గ్రేడ్ చేశారు. 47 రెసిడెన్షియల్ స్కూల్స్‌ని ఏర్పాటు చేశారు. ఎక్కడైతే పాఠశాలలు లేవో 5910 గిరిజన ఆవాసాల్లో, గిరిజన కేంద్ర విద్యా వికాశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. 250 స్కూల్

• An asterisk before the name indicates confirmation by the Member

కాంప్లెక్స్‌లను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. అంతే కాకుండా పేద విద్యార్థులకు అవకాశాలు కల్పించే ఉద్దేశ్యంతో 1690 ఎస్‌సి బాయస్ హాస్టళ్లను, 560 బాలికల హాస్టళ్లను, 1160 బాయస్ హాస్టళ్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ 'డిపెప్' ద్వారా స్కూల్ ఎడ్యుకేషన్‌ని ఇంప్రూవ్ చేయాలని 14 జిల్లాలకు ప్రభుత్వం విస్తరించడం జరిగింది. అనేక కార్యక్రమాలు చేపట్టింది. మైనారిటీ సోదరులకు సహాయం చేయాలనే ఉద్దేశ్యంతో ఏరియా ఇంటెన్సివ్ ప్రోగ్రామ్ క్రింద 9 బ్లాక్స్‌ని తీసుకొని క్లాస్ రూమ్‌లు, టాయిలెట్స్, డ్రింకింగ్ వాటర్, లైబ్రరీ, ల్యాబొరెటరీ, ఇక్విప్‌మెంట్ తదితర ఫెసిలిటీలను ఇచ్చింది. బ్లైండ్ అండ్ డెఫ్ వారికి 40 స్కూల్స్‌ని ఏర్పాటు చేసింది. అక్షర సంక్రాంతి, మళ్లీ బడికి, చదువుకొందాం రా, బ్రిడ్జ్ కోర్సు పేర్లతో వయోజకనులకు విద్య నేర్పిస్తోంది. స్కూల్స్‌లో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించింది. సౌత్ కొరియా ఇతర ప్రాంతాల్లో ప్రయిమరీ ఎడ్యుకేషన్‌ని కంపల్సరీ చేశారు. అదే విధంగా ఇక్కడ కూడా చేయాలని కోరుతున్నాను. టీచర్స్ రిక్రూట్‌మెంట్‌ని గతంలో ఎన్నడూ లేనివిధంగా చేపట్టి, ఒక లక్షా20 వేల మందిని నియమించడం జరిగింది. అవినీతికి ఆస్కారం లేకుండా కౌన్సిలింగ్ విదానాన్ని ప్రవేశ పెట్టింది. ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో, పారదర్శకతతో పనిచేస్తోంది. ట్రాన్స్‌ఫర్స్‌లో కూడా కౌన్సిలింగ్ విధానాన్ని ప్రవేశ పెట్టిందని తెలియజేస్తున్నాను. నేడు అనేక బి.ఇడ్. కాలేజీలను ఏర్పాటు చేసింది. దీని వల్ల ఎక్కువగా ఉపయోగాలు ఉంటాయి. ఇంతకు ముందు పదో తరగతి పరీక్షలంటే ఎక్కడ పేపర్స్ లీక్ అవుతాయోనని తల్లితండ్రులు, ప్రజల్లో ఆందోళన ఉండేది. నేడు జంబ్లింగ్ విధానాన్ని పెట్టారు. ఫ్లయింగ్‌స్క్వాడ్‌ని, సిటింగ్ స్క్వాడ్‌ని పెట్టి తనిఖీలు నిర్వహిస్తున్నది. సేట్ ఆవరేజీ ఉత్తీర్ణత 60శాతం దాటిపోతోంది. అందుకు విద్యామంత్రి గార్ని, విద్యాశాఖాధికార్లను, అభినందిస్తున్నాను. ఇంతకు ముందు వంద శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలు తక్కువ ఉండేవి. 514 స్కూల్స్‌లో నేడు వంద శాతం ఉత్తీర్ణత వస్తోంది. ఇన్‌స్టాంట్ ఎగ్జామ్స్ పెట్టడం వల్ల ఎన్నో లక్షల మంది విద్యార్థులకు ఉపయోగంగా ఉంటోంది. ఎస్.సి. ఎస్.టి. టీచర్స్ ట్రెయినింగ్ పొందకపోయినా నిబంధనల్లో సడలింపునిచ్చి రిక్రూట్ చేసుకోవడం జరుగుతోంది. అటువంటి వారు కొన్ని వేల మంది ఉన్నారు. వీరికి ట్రెయినింగ్ ఇవ్వడానికి కాంటాక్ట్ ప్రోగ్రామ్ పెట్టాలని కోరుతున్నాను. కంప్యూటర్స్‌ని అన్ని పాఠశాలలో ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. సర్వశిక్ష అబయాన్ మునిసిపల్ స్కూల్స్‌కి వర్తింపజేయాలి. ఉర్దూ మీడియం చదువుతున్న విద్యార్థులకు ప్రయిమరి, అప్పర్ ప్రయిమరీ స్థాయిలో నిలిచిపోతున్నారు. హిందితో, శాన్‌స్క్రీట్‌తొ కలిపి దీనిని అడిషనల్ ల్యాంగ్వేజ్‌గా చూడాలిని కోరుతున్నాను. టీచర్స్ స్కిల్స్ ఎస్.సి.ఇ.ఆర్.టి. ద్వారా ఇతర సంస్థల ద్వారా ట్రెయినింగ్ ఇచ్చే ఆలోచన చేయాలని కోరుతున్నాను. ఒకేషనల్ స్కూల్స్‌లో ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నాను. ల్యాబ్స్, లేబొరెటరీస్, ఫర్నీచర్, టాయిలెట్స్ తదితర సౌకర్యాలను స్కూల్స్‌లో కల్పించాలి. 'డయట్' కాలేజీలు ఎక్కువగా ఏర్పాటు చేస్తే టీచర్స్‌లో స్కిల్స్ ఎక్కువగా పెరగడానికి అవకాశం ఉంటుంది. దీనిని పరిశిలించాలని కోరుతున్నాను. విద్య వాలెంటీర్లను జూన్‌లో అప్పాయింట్ చేస్తే విద్యా సంవత్సరానికి ఆటంకం ఉండదు. దీన్ని పరిశీలించాలి. వీరి కి కూడా ట్రెయినింగ్ ఇచ్చే ఏర్పాటు చేయాలి. ప్రయివేటు ఎయిడెడ్ స్కూల్స్‌లో బర్తీ చేయడానికి ప్రాతిపదికగా ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలి. 5,10 సంవత్సరాల లోపు ఉన్న విద్యార్థులకు నిర్బంధ ప్రాథ మిక విద్యను ప్రవేశపెట్టి డానికి ఒక చట్టాన్ని తీసుకురావాలని కోరుతున్నాను.

శ్రీ మండవ వెంకటేశ్వరరావు :- అధ్యక్షా, ఈ రోజు సమాజానికి విద్య ప్రాధానమని, ఈ రోజు డెవలప్‌మెంట్ ఇండికేటర్స్‌లో ఎడ్యుకేషన్‌ని ప్రధానంగా తీసుకోవకాలనే లక్ష్యంతో, ఉద్దేశ్యంతో ప్రభుత్వం ముందుకు వెళుతొంది. అందుకని, ఈ రోజు Education for all అన్న లక్ష్యంతో ఒక మిషన్‌ని ఏర్పాటు చేయడం జరిగింది. అందులో ప్రత్యేకించి యూనివర్సల్ ఎడ్యుకేషన్‌ని ప్రధానంగా తీసుకొని, దానిని సాధించడానికి టోటల్ గా ఎన్‌రోల్‌మెంట్‌ని చేయాలనే ఉద్దేశ్యంతో వెళుతున్నాము. ప్రత్యేకించి, దాదాపు ఒక కోటి 56 లక్షల మంది 5 సంవత్సరాల నుండి 15 సంవత్సరాల వయస్సు ఉన్న విద్యార్థులు మన దగ్గర ఉన్నారో వారందర్ని స్కూల్స్‌లో చేర్చాలన్న లక్ష్యంతో ముందుకు వెళుతున్నాము. ఇది గణనీయంగా పెరిగింది.
ఉ.10.30

1991-92 వ సంవత్సరంలో కోటీ 8 లక్షల మంది ఉంటే ఈ రోజు కోటీ 51 లక్షల మంది పాఠశాలల్లో ఎన్‌రోల్ అయ్యారు. గత ఎన్‌రోల్‌మెంట్ అయిన సంఖ్యలో ఎప్పుడు కూడా ఇర్రెగ్యులర్ అటెండెన్స్, డ్రాపౌట్స్ ఉండేవి. కానీ ఈ రోజున అది సాధించాలంటే ఒక్క ఎన్‌రోల్‌మెంట్ మాత్రమే అది సాధ్యం కాదు. కాబట్టి దానిలో రిటెన్షన్ అన్నది ఉండాలనే లక్ష్యంతో ఈ రోజు మొత్తం కాన్సెన్‌ట్రేట్ చేయడం జరుగుతోంది. ప్రత్యేకంగా ఒకసార్తి గతంలోని డ్రాపౌట్ రేట్ మనం గమనించినట్లయితే ఒకటి నుంచి 5 వ తరగతి వరకు 50 శాతం వరకు ఉండేది. అలాగే ఎన్‌రోల్‌మెంట్ 60, 70 శాతం మించకుండా ఉండేది. ఆ వచ్చిన దానిలో ఎలిమెంటరీ ఎడ్యుకేషన్‌లో డ్రాపౌట్ 50 శాతం ఉండేది. హైస్కూల్స్‌లో 10 వతరగతి వరకు 65 శాతం డ్రాపౌట్స్ ఉండేవి. కానీ ఇప్పుడు మనం తీసుకున్న చర్యలతో ఈ సంవత్సరం దాదాపు 1 వ తరగతి నుంచి 5 వ తరగతి వరకు డ్రాపౌట్స్ 35 శాతం మాత్రమే ఉంది. అలాగే అప్పర్ ప్రైమరీ టు 10 వ తరగత వరకు 53.78 శాతం వరకు డ్రాపౌట్స్‌ను తగ్గించడం జరిగింది. ఈ సారి మనం గమనించినట్లైతే గతంలో ఎవరైతే ఎన్‌రోల్‌మెంట్ అయ్యారో , ఎవరైతే స్కూల్స్‌లో ఉన్నారో వాళ్లను ఈ సంవత్సరం ట్రాన్సిట్ కింద తీసుకుంటే దాదాపు 96 శాతం పైన స్కూల్స్‌లో డిటెన్షన్ అవుతున్నారు. ఒకసారి రిటెన్షన్ ఒకటి నుంచి 5 వ తరగతి వరకు లేట్ అయినా, ఈ సంవత్సరం నుంచి **మాన్సిస్ట్ పీరియడ్‌కు వ**చ్చినపుడు 96 శాతం వరకు ఉన్నారు. అలాగే 10 వ తరగతి వరకు దాదాపు 100 శాతం మనం కంటిన్యూ చేయడం జరుగుతోంది. దీని వల్ల డ్రాపౌట్ రేట్ తగ్గి విద్యా ప్రమాణాలు పెరగడానికి అవకాశం ఉందని గుర్తు చేస్తున్నాను. ఇవి ఎప్పుడు ఎంత తీవ్రంగా ఉన్నాయో మనకు తెలుసు. వాటిని తగ్గించడం కోసం ఈ రోజు మధ్యాహ్న భోజన పథకం , ఫ్రీ బుక్స్ ఇవ్వడం, స్కూల్స్‌లో మంచి వాతావరణం కల్పించడానికి గాను ప్రభుత్వం ఈ రోజు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతోంది. మధ్యాహ్న భోజన పథకం విషయంలో ఆర్థికమైన అంకెలు చెప్పడం కాదుగానీ , టోటల్ ఈ రోజు రూ. 500 కోట్లతో స్కీములు మొదలు చేయడం జరిగింది. దానిలో రూ. 250 కోట్లు బియ్యం కాంపొనెంట్ కింద, అలాగే రూ. 250 కోట్లు క్యాష్ కాంపొనెంట్ కింద స్టేట్ గవర్నమెంట్ పెట్టుకుని ఆ స్కీమును నడుపుతున్నది. ఆ విధంగానే ఈ ఎన్‌రోల్‌మెంట్‌తోబాటు క్వాలిటీ ఎడ్యుకేషన్ ఉండాలన్న ఉద్దేశ్యంతో ఈ రోజు ప్రభుత్వం దాదాపు అన్ని స్కీమ్స్‌కన్నా అత్యధిక ప్రాధాన్యం ఇవ్వడం జరిగింది. స్కూల్స్‌లో ఉన్న ఇన్ఫ్రాస్ట్రక్చర్ పెంచడం, దానిలో డిబిఎఫ్ , సర్వ శిక్షా అభియాన్ అయితేనేమి, ఏరియా ఇన్టెన్సివ్ ప్రోగ్రామ్ ఎస్ఎస్‌సి వద్ద అలాగే పిఎమ్‌సి లాంటి 11 వ ఫైనాన్స్ కమిషన్ నుంచి వచ్చిన చట్టాలన్నింటిని మొబిలైజ్ చేసి, ఉండే ప్లాన్‌లో గణనీయంగా నిధులను పెంచుకొని ఈ రోజు ఇన్ఫ్రాస్ట్రక్చర్‌ను క్రియేట్ చేయడం జరుగుతోంది. అంతేకాకుండా ఇన్ఫ్రాస్ట్రక్చర్‌తోబాటు స్కూల్స్‌లోనూ మౌలిక సదుపాయాలను కల్పించడం జరుపుతున్నాము. టాయిలెట్స్, కాంపౌండ్ వాల్స్ , ఒక మంచి వాతావరణం క్రియేట్ చేయడంతోబాటు టీచర్స్ ఉండటం చాలా ప్రధానమైన విషయమని గుర్తించి , గతంలో టీచర్స్ తక్కువగా ఉన్నారని గమనించి ఈ రోజు , కొద్ది కాలంలోనే లక్షా 50 వేల మంది టీచర్స్‌ను రిక్రూట్ చేయడం జరిగింది. వారికి పెద్ద ఎత్తున ట్రెయినింగ్ ఇచ్చే కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నాము. అందులో మనం గమనించినట్లయితే, ప్రతి సంవత్సరం కూడా ఒక ప్రత్యేకమైన కార్యక్రమం పెట్టుకుని క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించాల్సి ఉంది. అందుకోసం టీచర్స్ అందరికీ ట్రెయినింగ్ ఇవ్వక తప్పదని భావించి వారికి ట్రెయినింగ్ ఇవ్వడం జరుగుతోంది. మండల స్థాయిలో ఎమ్ఆర్‌పి సెంటర్స్‌ను పెట్టి అక్కడ కూడా కంటిన్యూగా టీచర్స్‌కు శిక్షణ ఇవ్వడం జరుగుతోంది. ఈ రోజు మాసివ్ ఎన్‌రోల్‌మెంట్ పెంచిన సంఖ్యలో క్లాసెస్‌ను పెంచినట్లుగా , టీచర్స్‌ను పెంచవలసి వచ్చింది. కాబట్టి దాదాపు 61 వేల మంది విద్యా వాలంటీర్స్‌ను అదనంగా ఇవ్వడం జరిగింది. ఆ విధరగా ఈ రోజు స్కూల్ ఎడ్యుకేషన్‌ను మేము సపోర్టు చేయడం జరుగుతోంది. అందుచేత మారుమూల ప్రాంతాలలో ప్రతి కిలో మీటరుకు ఒక ప్రైమరీ స్కూలు ఉండాలని, అలాగే అందుబాటులో అప్పర్ ప్రైమరీ స్కూల్ ఉండాలన్న ఉద్దేశ్యంతో గతంలో కూడా 7,350 స్కూల్స్‌ను కొత్తగా ఇవ్వడం, 4500 స్కూల్‌ను అప్ గ్రేడ్ చేయడం ,1100 స్కూల్స్‌ను హైస్కూల్స్ చేయడం మీ అందరికీ గుర్తుండే ఉంటుంది. దానికి కావలసిన టీచర్స్‌ను మనం ప్రొవైడ్ చేస్తున్నాము. ఇంకా కావలసిన వాటిని గురించి ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని ఏ విధంగా టీచర్స్‌ను, ఇన్ఫ్రాస్ట్రక్చర్‌ను ఏర్పాటు చేసుకోవాలో చూసి, ఆ విధంగా చేయడం జరుగుతోంది. అలాగే ఎడ్యుకేషన్ కంపల్సరీ చేయడం జరుగుతోంది. ప్రైమరీ ఎడ్యుకేషన్ కంప్లీట్‌గా చేయాలనే ఆలోచన చేస్తున్నాము. క్వాలిటీ ఎడ్యుకేషన్ లేకపోతే ఫలితం ఉండదు. కాబట్టి దాని కోసం ఈ రోజు మంచి

టీచర్స్‌తో బాటు స్కూల్స్‌లో కావలసిన టీచర్స్‌ను ప్రొవైడ్ చేస్తున్నాం . టీచర్స్‌కు ఒక్కొక్క టీచరుకు దాదాపు రూ. 500 ఇచ్చి లర్నింగ్ మెటీరియల్ ప్రొక్యూర్ చేయడానికి అవకాశం కల్పించడం జరిగింది. స్కూల్స్‌లో రూ. 2000 లు ఇవ్వడం జరుగుతోంది. హైస్కూల్స్ కు రూ. 10 వేల వరకు సైన్స్ ఎక్విప్‌మెంట్‌కు , సెలెక్టెడ్ స్కూల్స్‌గాను, బాగా ఉన్న వాటిని స్ట్రెగ్తన్ చేయటానికి కూడా రూ. 70 వేలకు తగిన మెటీరియల్‌ను ఇవ్వడం జరుగుతోంది. అలాగే ప్రత్యేకంగా వీటిని ఇచ్చే సందర్భంలో లర్నింగ్ మెటీరియల్ సాధ్యమైనంతవరకు అన్ని స్కూల్స్‌లో ఇవ్వడానికి, ఈ సైన్స్ ఎక్విప్‌మెంట్ కూడా ఇచ్చే కార్యక్రమం చేయడం కూడా జరుగుతోంది. ఎడ్యుకేషన్‌ను ఇంకా ముందుకు తీసుకుపోవాలంటే టీచర్స్, ప్రభుత్వమే కాకుండా పేరెంట్స్ కూడా ఇందులో ఇన్వాల్వ్ కావాలన్న ఉద్దేశ్యంతో వాళ్లందరినీ తీసుకురావడం కోసం ఒక యాక్ట్ చేయడం జరిగింది. దానికి సంబంధించిన పాఠశాలలు, విద్యా కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్న విషయం మీ అందరికీ తెలుసు. ఆ విధంగా వాళ్ల సూపర్‌విజన్ తీసుకుని ఇంటరాక్ట్ అయ్యే విధంగా చేయడం జరుగుతుంది. క్వాలిటీ ఎడ్యుకేషన్‌లో దాదాపు 1000 పాఠశాలలు కంప్యూటర్ స్థాయిలో, కంప్యూటర్ ఎడ్యుకేషన్‌ను ఇంట్రడ్యూస్ చేయడం, దానితోబాటు మిగతా సబ్జెక్ట్స్ చెప్పడానికి అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతోంది. రాష్ట్రంలో ఎడ్యుకేషన్‌కు అన్ని విధాలుగా ప్రయారిటీ ఇస్తూ, రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగింది. దాదాపు 397 ఆశ్రమ పాఠశాలలను ఈ రాష్ట్రంలో నడుపుతున్నాము. అవి ఎడ్యుకేషన్ డిపార్టమెంటు ద్వారా, సోషల్ వెల్ఫేర్, ఎస్‌టి వెల్ఫేర్‌ల ద్వారా తీసుకుని ఈ రోజు క్వాలిటీ ఆఫ్ ఎడ్యుకేషన్‌ను మనం అందించడం జరుగుతోంది. అందరూ కూడా ప్రైయివేట్ ఎడ్యుకేషన్ మీద ఆలోచన చేస్తున్న సందర్భంలో దీనిని గురించి నేను ప్రత్యేకంగా చెబుతున్నాను. ఈ సందర్భంలో మనం ఈ రోజు రెసిడెన్షియల్ స్కూల్స్‌లో విద్యార్థులను తీసుకుంటే బాగుంటుందని చూస్తున్నాము. ఈ రోజు ఉన్నటువంటి రెసిడెన్షియల్ స్కూల్స్ అన్నీ అత్యున్నత విద్యా ప్రమాణాలతో బాటు అందులో 100 శాతం పాసయ్యే స్కూల్సే. అక్కడ 100 శాతం విద్యార్థులు పాస్ అవడమే కాదు ఫస్ట్ క్లాస్‌లు వచ్చిన పాఠశాలలు కూడా ఈ రోజు ఉన్నాయి. స్కూల్ ఫస్ట్ వచ్చిన విద్యార్థులు రెసిడెన్షియల్ పాఠశాలలో ఉన్నారు. ప్రభుత్వం అన్ని విధాలుగా కూడా , అన్ని కోణాలలో కూడా క్వాలిటీ ఆఫ్ ఎడ్యుకేషన్ అందించడానికి, అలాగే దానికి కావలసిన విధంగా మొబిలైజ్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నది.

ఈ సంవత్సరం కూడా బడ్జెటులో మనం విద్యా రంగానికి గణనీయంగా బడ్జెటును పెంచడం జరిగింది. ప్రతి సంవత్సరం కూడా మనం బడ్జెటును పెంచడం జరుగుతోంది. ఈ సంవత్సరం రూ. 3,846 కోట్ల బడ్జెటును ఈ పాఠశాలలకు, ప్రైమరీ ఎడ్యుకేషనుకు అందించడం జరిగింది. ఈ ప్లాన్‌లో రూ. 654 కోట్లు గత సంవత్సరం ఇస్తే దానిని పెంచుకుని ఈ సంవత్సరం 1,046 కోట్లు పెంచడం జరిగిందని తెలియజేస్తున్నాను. ఆ విధంగా ప్రభుత్వం పాఠశాలలో విద్యా ప్రమాణాలను పెంచడానికి , క్వాలిటీ ఎడ్యుకేషన్ ఇవ్వడానికి అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతోందని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

డా. జి. కుతూహలమ్మ (వేపంజేరి):- అధ్యక్షా, ఈ రోజు పాఠశాలలో విద్యా ప్రమాణాలను పెంచాలని, అందరినీ కూడా విద్యావంతులను చేయాలన్న సదుద్దేశ్యంతో ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతున్న నేపథ్యంలో నేను ఒకటి రెండు సూచనలు మాత్రం చేస్తాను. ఇటీవల కేంద్ర ప్రభుత్వ సహాయంతో మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెట్టారు. అది కొత్తది కాకపోయినా, గతంలో ఉన్నప్పటికీ మధ్యలో నిలిపి వేయబడిన పథకాన్ని మళ్లీ మీరు పునః ప్రారంభించారు. మరి 360 రోజులకు గాను కేంద్ర ప్రభుత్వం బియ్యం ఉచితంగా సరఫరా చేస్తున్నది. పాఠశాలలో ఉండే, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఈ సౌకర్యం కల్పించాలన్న ఉద్దేశ్యంతో ఈ పథకానికి మన రాష్ట్రంలో 74 లక్షల మందికి ఈ సౌకర్యం కల్పించారు.
ఉ.10.40

దీనివల్ల మంచి హాజరు పెరుగుతుంది. మళ్లీ బడికి , చదువుకుందాంరా, చదువుల పండగ, అక్షర సంక్రాంతి, అనేక పేర్లతోటి విద్యావ్యాప్తి కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టారు. 74 లక్షల మందికని ఈ పథకాలు పెట్టారు కాని ఇంప్రూవ్ అయినట్టు

కనిపించలేదు. 57 లక్షల మందికి మాత్రమే ఈ సౌకర్య కల్గుతుంది. హాజరు ఒక శాతం కూడా పెరిగిన దాఖాలాలు కనిపించడం లేదు. ప్రచారం ఆర్బాటం తరువాత అని కొనసాగించడానికి పూర్తి స్థాయిలో లక్ష్యాలను నెరవేర్చుకొనే దానికితదుపరి చర్యలు శూన్యంగా కనిపిస్తున్నాయి. మళ్లీ 15, 20 రోజుల్లో వేసవి సెలవులు రాబోతున్నాయి. ఈ పిల్లలు అందరు ఇళ్లకి వెళ్లుతున్నారు. కేంద్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకానికి సంవత్సరం పొడుగునా బియ్యం సరఫరా చేస్తున్నది. వేసవి సెలవుల్లో కూడా పిల్లలకు ఈ సౌకర్యాన్ని పొడిగించాలని నేను మీద్వారా కోరుతున్నాను. ఆకలి చావులు, కరువు చావులు, ఆత్మహత్యలు చూస్తున్నాము. ఈ పిల్లల చావులు కూడా చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అందువల్ల ఈపథకాన్ని సంవత్సరం పొడుగునా నిర్వహించాలని మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొనివస్తున్నాను. విద్యావాలంటరీస్‌ను ప్రయిమరీ, అప్పర్ ప్రయిమరీ, జిల్లా పరిషత్తు స్కూల్సులో తీసుకుంటున్నారు. కాని వాళ్లకు జీతాలు సక్రమంగా ఇచ్చినట్లు ఎక్కడ కనిపించడం లేదు. విద్యా కమిటి చైర్మన్‌లు శ్రద్ధ తీసుకొన్న దగ్గర సక్రమంగా వస్తున్నాయి కాని మిగతా చోట్ల చెల్లించడం జరగడం లేదు. విద్యావాలంటరీస్‌లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించడం లేదు. కంప్యూటర్సు సప్లయి చేస్తున్నారు. కంప్యూటర్సు ఇచ్చిన పాఠశాలల్లో కరెంటు సౌకర్యం లేని పాఠశాలలు అనేకం ఉన్నాయి. మందలపల్లి, గుడిబండ మండలం, అనంతపురం జిల్లాలో ఇది ఒక ఉదాహరణగా చెబుతున్నాను. అందువల్ల కరెంటు సప్లయి సక్రమంగా ఉండేటట్లు చూడాలి. వాటి రక్షణ కోసం వాచ్‌మెన్‌ను ఏర్పాటు చేయాలి . వ్యాయామం, మంచి వికాసవంతులను చేయాలనే ఉద్దేశ్యంతో మంచి విద్యార్థులను తయారు చేయాలని అనుకుంటున్నాము. క్రీడలకు పనికి వచ్చే పరికరాలను సప్లయి చేసినట్టు కూడా కనిపించడం లేదు. త్రాగునీటి సమస్య, అదనపు వసతి సౌకర్యాలు కల్పించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ అయ్యాజి వేమ, మానేపల్లి: అధ్యక్షా, ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్య కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చదువుల పండుగ, చదువుకుందాం రా అనేక కార్యక్రమాల ద్వారా దళితవాడల్లోని విద్యార్థులు బాల కార్మిక వ్యవస్థనుంచి విద్యా రంగం వైపు మొగ్గు చూపడం జరుగతోంది. ఈ కార్యక్రమాన్ని తీసుకొన్నందుకు ముఖ్యమంత్రిగారికి ప్రత్యేక అభినందనలు తెలియచేస్తున్నాను. ఈ కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించడం కోసం విద్యావ్యవస్థకు సంబంధించి అనేక బిల్డింగ్స్ శిదిలావస్థలో ఉండడంవల్ల పాఠశాలల్లో సరైనటువంటి సౌకర్యాలు కొరవడి గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థులకు పాఠం చెప్పే పరిస్థితులు కనిపించడం లేదు. గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికితేయడం కోసం ప్రభుత్వ పరంగా ఇచ్చే మెటరీయల్ సరఫరా చేయడం లేదు. గతంలో హైస్కూల్సులో, ఎలిమెంటరీ స్కూల్సులో సైన్సు, సోషల్ స్టడీస్‌కు సంబంధించిన మెటిరీయల్ కూడా ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేయడం ద్వారా విద్యార్థులు రెట్టింపు ఉత్సాహంతోటివాళ్లలో ఉన్న విజ్ఞానానికి సంబంధించి సైన్సు, సాంకేతిక పరిజ్ఞానం పెరగడానికి అవకాశం ఉంటుంది. అడిగిన చోటల్లా హైస్కూల్సు ఇచ్చారు కోరిన చోటల్లా ఎలిమెంటరీ స్కూల్సు ఇచ్చారు, చాలా చోట్ల బిల్డింగ్స్ పెండింగ్‌లో ఉన్నాయి. సగం గ్రాంట్ ఇచ్చి స్లాబ్ వేయలేని పరిస్థితులలో బిల్డింగ్స్ ఉన్నాయి. బాలురు, బాలికలు కలసి ఉండడంవల్ల అరకొర సౌకర్యాలు లేక ఇరుకుగదులతోటి పిల్లలు చదువుకోలేని పరిస్థితిలలో పిల్లలు ఉన్నారు. సైన్సు, మాథ్యస్ ఉపాధ్యాయుల కొరత ఉండడంవల్ల విద్యార్థులు సరైన తర్ఫీదు పొందలేకపోతున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సరైన సౌకర్యాలు కల్పించాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ మతి బి.శోభానాగిరెడ్డి(ఆళ్లగడ్డ): అధ్యక్షా, ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చి మారుమూల గ్రామాలల్లో కూడా పాఠశాలను ఏర్పాటు చేసి పెద్దఎత్తున టీచరు పోస్టులను శాంక్షన్ చేశారు. ఈరోజు 17 శాతానికి లిట్రసీ రేటును పెంచినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. కొన్ని పాఠశాలల్లో ప్రాథమిక సదుపాయలు కొరత వల్ల విద్యార్థులు ఇబ్బందిపడుతున్నారు. మధ్యాహ్న భోజనం పథకం పెట్టిన తరువాత నీటి కొరత వల్ల డ్వాక్రా గ్రూప్పు, వారి ఇంటి దగ్గరనే వంట చేసుకుంటున్నారు. దానివల్ల కొంత క్వాలిటి దెబ్బతినే అవకాశం వుంది. త్రాగునీటిని ఏర్పాటు చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. బాలికలకు బాత్ రూమ్స్ లేకపోవడం వల్ల అమ్మాయిలు చాలా ఇబ్బంది పడుతున్నారు. అన్నీ స్కూల్సులో బాత్ రూమ్స్ ఏర్పాటు చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నేషనల్ హైవేస్‌లో రోడ్డు ప్రక్కన స్కూల్సుకు కాంపౌండ్

వాల్ లేకపోవడం వల్ల పిల్లలు రోడ్డు మీదకు వచ్చినప్పుడు యాక్సిడెంట్సు జరుగుతున్నాయి. వెంటనే కాంపౌండ్ వాల్సు ఏర్పాటు చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. చాలా స్కూల్సులో లైబ్రరీస్ లేవు అన్నీ స్కూల్సులో లైబ్రరీస్ ఏర్పాటు చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. సంస్కృతం, హిందీ భాషల మాదిరిగా అదనపు భాషగా ఉర్దూ ను కూడా చేర్చాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. చాలా స్కూల్సులో విద్యుచ్ఛక్తి కూడా లేదు కాబట్టి అన్ని సదుపాయలు ఏర్పాటు చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, 1986 నుంచి 1095 క్రాఫ్ట్స్ , డ్రాయింగ్ పోస్టులు భర్తీ చేయలేదు. దేవినేని వెంకటరమణ విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడు పోస్టులు భర్తీ చేస్తామని చెప్పారు, ఇప్పటి దాకా జరగలేదు. కంప్యూటర్ ఎడ్యుకేషన్‌లో డ్రాయింగ్ తయారు చేయడం కోసం ఎంతో ఉపయోగపడుతుంది. దీని కోసం ఏరకమైన చర్యలు తీసుకుంటున్నారు, క్వాలిటీ ఎడ్యుకేషన్ ఇస్తామని అంటున్నాము, అది ఎట్లా నెరవేరుస్తురో చెప్పవలసిన అవసరం వుంది. ఇంతకుముందే చెప్పాను ఎంఇఒల ఖాతా, ఎండిఒల ఖాతా , నిన్న కూడా ఆడిట్ చేస్తే 13వేల రూపాయల పైచిలుకు కాజేసినట్లు తేలింది. ఎన్నిరోజుల్లో చర్య చేపడతారు? ఎన్ని రోజుల్లో సరిచేయడానికి సిద్ధ పడుతున్నారు? ఏమి చర్య తీసుకున్నారు. నాణ్యత విద్యకు సంబంధించి ఏమి చేస్తారో చెప్పండి. రాష్ట్ర వ్యాప్తంగా మాబడి పేరుతోటి ఉర్దూ మీడియం కొన్ని పాఠశాలలు ప్రారంబించాము. నా నియోజకవర్గంలో టీచింగ్ చేసే వాళ్లు లేరు, దీని మీద ఏమి చేస్తారు? ఎయిడెడ్ టీచర్సుకు సంబంధించి గత 3 నెలలు నుంచి జీతాలు లేవు, దీనిని ఇప్పించండి, లేదా ఆ రకంగా ఉండాల్సిందేనా? అక్షరాస్యుల వారోత్సవాలు సందర్భంగా వచ్చారు, వాళ్లను మళ్లీ డ్రాప్అవుట్ కాకుండా ఉండడానికి మీరు తీసుకొన్న చర్యలు ఏమిటి? ఏజన్సీ ఏరియలో సింగరేణికాలరీస్ సంబందించి స్వచ్ఛంద సంస్థ ఇష్టం వచ్చినట్లు కార్యక్రమాలు చేపడుతున్నది మీ ద్వారా ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను.
ఉ.10.50

శ్రీ మండవ వెంకటేశ్వరరావు: అధ్యక్షా, ఇందాక తెలిపినట్లుగా ఈనాడు 5 నుండి 15 సంవత్సరాల వయసు ఉన్న పిల్లలలో ఎన్‌రోల్‌మెంట్ దాదాపు 96% ఉంది. ఇంకా ఎన్‌రోల్‌మెంట్ చేయవలసిన పిల్లలు సుమారు 5 లక్షమంది ఉన్నారు. వారు చెప్పినట్లు చదువులపండుగ సందర్భంగా కొంతమంది బాలకార్మికులను స్కూల్స్‌లోకి తీసుకోవటం జరిగింది. స్కూలు వయసు ఉన్న పిల్లలు చాలామంది రెగ్యులర్‌గా స్కూల్స్‌కు వెళుతున్నారు. కొంచెం వయసు ఎక్కువగా ఉండి స్కూల్స్‌లో కూర్చోవటానికి ఇబ్బందిపడే పిల్లలకోసం బ్రిడ్జ్ కోర్స్ సెంటర్స్ పెట్టాము. ఇంకా కూడా కొంత కోర్ మిగిలి ఉండటం గమనించి వారి కోసం రెసిడెన్షియల్ బ్రిడ్జ్ కోర్సెస్ పెట్టాము. ఆ వివరాలు స్పష్టంగా తెలియచేశాను. ఆవిధంగా మిగిలి ఉన్న పిల్లలందరినీ కూడా తొందరలో స్కూల్స్‌లోకి తీసుకురావటానికి ప్రయత్నిస్తున్నాము.

కుతూహలమ్మగారు చెప్పినట్లుగా దీంట్లో అటెండెన్స్ తక్కువగా ఉందన్నది వాస్తవం. ఇప్పటినుండి కాదు, ఎప్పటినుండో ఆవిధంగా జరుగుతూ వస్తోన్నది. 60%, 70% ఎన్‌రోల్‌మెంట్ జరిగినప్పుడు కూడా ఇర్రెగ్యులర్‌గా అటెండ్ అయ్యేవారు 15% నుండి 16% ఉంటూ ఉండేవారు. అదేవిధంగా ఈరోజు కూడా 96% ఎన్‌రోల్‌మెంట్ వచ్చినప్పటికీ 15% డ్రాప్ అవుట్స్‌గా చూపిస్తున్నారు. దానిని తగ్గించటానికి మిడ్ డే మీల్స్ ప్రోగ్రామ్ ఉపయోగపడుతుందని ఆలోచిస్తున్నాము. ఈ ప్రోగ్రామ్ మొన్ననే పెట్టాము కాబట్టి రిజల్ట్స్ ఇమ్మీడియెట్‌గా రాకపోవచ్చును. తప్పకుండా అటెండెన్స్ పెరుగుతుంది. మానిటర్ చేయటానికి కూడా ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నాము. ఒక్కొక్క హేబిటేషన్‌లో పిల్లలు ఎంతమంది ఉన్నారు, ఏ స్కూల్‌లో ఎంతమంది పిల్లలు ఉన్నారు, ప్రైవేట్ స్కూల్‌లో ఎంతమంది ఉన్నారు, ప్రక్కన స్కూల్‌లో ఎంతమంది ఉన్నారు, అవుటాఫ్ ఎంతమంది ఉన్నారు మొదలగు వివరాలు ఈనాడు ప్రభుత్వంవద్ద ఉన్నాయి. మిగిలిపోయినవారిని కూడా మానిటర్ చేసే మెకానిజం ఇప్పుడు ఉంది. ఆన్‌లైన్‌లో కూడా పెట్టాము. 100% ఎడ్యుకేట్ చేయటం కోసం అన్ని చర్యలు తీసుకున్నాము.

విద్యావాలంటీర్ల విషయం చెప్పారు. వీరి శాలరీస్ విషయంలో ఇబ్బంది ఉన్న మాట వాస్తవమే. బడ్జెట్‌లో విద్యావాలంటీర్ల కోసం రూ.25 కోట్లు పెట్టుకున్నాము. చదువులపండుగ, జన్మభూమి సందర్భంగా మోటివేట్ చేసి ప్రతి గ్రామంలో టీచర్స్ లేకుండా చెప్పటం కష్టమనే ఉద్దేశ్యంతో విద్యావాలంటీర్లను ప్రభుత్వం తీసుకోవటం జరిగింది. ఆవిధంగా 61,000 మంది విద్యావాలంటీర్లను అపాయింట్ చేయటం జరిగింది. అందువల్లే కొంచెం ఇబ్బంది వచ్చింది. ఇంకా రూ.48 కోట్లు పెరుగుతుంది. గతంలో తీసుకున్న వారికి కూడా కలుపుకుని త్వరలో పేమెంట్ చేస్తాము. దీనికి ఇబ్బంది రాదు.

కంప్యూటర్స్ ఇచ్చిన చోట్ల పవర్ లేదనే మాట చెప్పారు. పవర్ ఉన్న, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉన్న స్కూల్స్‌కే ఇచ్చాము. కరెంట్ బిల్స్ కట్టకపోవటంవల్ల పవర్ లేకుండాపోయిందని కొంతమంది చెప్పారు. జిల్లాపరిషత్‌నుండి ఆ బిల్స్ కట్టమని చెప్పాము. స్పెసిఫిక్‌గా ఎక్కడైనా ఈ సమస్య ఉందని చెపితే అక్కడ పరిశీలిస్తాను. తరువాతి కాలంలో ఎన్.ఐ.ఐ.టి., మిగిలినవారితో కట్టిస్తాము. కంప్యూటర్స్ ఇచ్చేవారే పవర్ బిల్ రెగ్యులర్‌గా కట్టుకుంటారు కాబట్టి ఆ ఇబ్బంది రాదు. ఎక్కడైనా ఏదైనా స్పెసిఫిక్‌గా ఉన్నట్లయితే మా దృష్టికి తీసుకువస్తే చర్యలు తీసుకుంటాము.

స్కూల్ ప్రెమిసెస్‌గురించి చెప్పారు. వివిధ స్థాయిలలో ఓ.బి.బి.నుండి ఇప్పటివరకు కట్టిన స్కూల్ రూమ్స్ 63,000 వరకు ఉన్నాయి. గత 5, 6 సంవత్సరాలలోనే సుమారు 40,000 స్కూల్ రూమ్స్ శాంక్షన్ ఇచ్చాము. 35,000 స్కూల్ రూమ్స్‌కు వివిధ పద్దులనుండి ఖర్చుచేసిన విషయం తెలియచేస్తున్నాను. కావలసిన సమాచారం అంతా నావద్ద ఉంది. ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌కు ఫుల్ స్ట్రెంగ్త్‌లో స్కూల్ రూమ్స్ రావాలంటే ఇంకా సుమారు 48,000 వరకు అవసరమవుతాయి. రోజురోజుకు స్కూల్స్ పెరుగుతున్నాయి, ప్రతి స్కూల్ అప్‌గ్రేడ్ చేసుకుంటున్నాము కాబట్టి ఈ ఇబ్బంది వస్తోంది. దీని కొరకు కేంద్రప్రభుత్వం కూడా ''సర్వశిక్షా అభయాన్'' క్రింద సహాయం చేస్తోంది. డిపెప్ స్కీమ్ ఇంకా రెండు సంవత్సరాల్లో కంప్లీట్ అవుతుంది. ఆ రకంగా టోటల్‌గా కంప్లీట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇవ్వటానికి ప్రయత్నిస్తున్నాము. టాయిలెట్స్, డ్రింకింగ్ వాటర్, ఎలక్ట్రిసిటి, కాంపౌండ్‌వాల్స్‌కు సంబంధించి ఏయే స్కూల్‌కు ఎంతెంత అవసరమో లిస్టవుట్ చేశాము. వాటిని కూడా ఫేజ్డ్ మేనర్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్లాన్‌నుండిగాని, కేంద్రప్రభుత్వ సహాయంతోగాని, 11వ ఫైనాన్స్ కమిషన్ సహాయంతోగాని పూర్తిచేస్తాము. పార్లమెంట్ సభ్యులందరినీ కూడా కోరుతున్నాము. ఇది ప్రయారిటీ సెక్టార్ కాబట్టి వారికి వచ్చే నిధులతో చేయమని అడుగుతున్నాము.

పరిపాలనాపరంగా ఎమ్.ఇ.ఓ.లను కంట్రోల్ చేయటానికై గతంలో కూడా మేము ఆర్డర్స్ ఇచ్చాము. లోకల్‌బాడీస్‌లో రెవ్యూ చేసుకునే ఇబ్బంది ఎక్కడా లేదు. స్పెసిఫిక్‌గా వారు చెప్పిన యాక్షన్ తీసుకుంటాము. తప్పకుండా స్ట్రీమ్‌లైన్ చేయబోతున్నాము. ఎమ్.ఇ.ఓ. పోస్టులన్నీ సీనియారిటీ ప్రకారం ఇవ్వటంవల్ల కొంత ఇబ్బంది వచ్చింది. ఇష్టంలేనివారు కూడా వెళ్లటం జరిగింది. వచ్చే రోజుల్లో ఎమ్.ఇ.ఓ.లను కూడా సెలక్షన్ ప్రొసీజర్‌లోపెట్టి రిక్రూట్‌చేసుకుని మానిటరింగ్ సిస్టమ్‌ను స్ట్రెంగ్థెన్ చేస్తున్నాము. అటెండెన్స్ ఒక్కటే కాకుండా క్వాలిటి ఎడ్యుకేషన్ మీద కూడా దృష్టిసారించాము.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: మా సభ్యురాలు కుతూహలమ్మగారు స్పెసిఫిక్‌గా 3 క్లారిఫికేషన్స్ అడిగారు. 1) కేంద్రప్రభుత్వంద్వారా పిల్లల మధ్యాహ్న భోజనం కోసం 365 రోజులు కూడా బియ్యం వస్తాయి. సమ్మర్ హాలిడేస్‌లో కూడా పిల్లలకు ఈ మిడ్ డే మీల్స్ కంటిన్యూ చేయండి. ఆవిధంగా చేస్తారా? 2) హైస్కూల్స్‌లో నైట్ స్కూల్స్ పెడుతున్నారు. స్పెషల్ కోచింగ్ ఇస్తున్నారు. అయితే చాలా హైస్కూల్స్‌లో పవర్ లేదు. వాటన్నింటికీ ఎప్పటిలోగా పవర్ సప్లై చేస్తారు? 3) విద్యా వాలంటీర్స్‌ను హైస్కూల్స్‌లో పెట్టారు. అది తప్పు. ప్రైమరీ స్కూల్స్‌లో ఉన్నవారికి ప్రమోషన్స్ ఇచ్చి వారిని రెగ్యులర్ టీచర్స్‌గా నియమించి ప్రైమరీ స్కూల్స్‌లో వచ్చిన ఖాళీలలో విద్యావాలంటీర్లను నియమించాలి.

డా. ఎస్. అరుణ: రెస్పెక్టెడ్ మేడమ్ స్పీకర్, 2005 నాటికి లిటరసీ సాధించాలని ప్రోగ్రామ్స్ పెట్టుకున్నాము. చిన్నచిన్న స్కూల్స్‌లో ఉయ్యాల, జారుడుబల్లవంటి ప్లే ఎక్విప్‌మెంట్ ఏర్పాటుచేయాలి. వాటిగురించి ఏమైనా విద్యాశాఖామంత్రిగారు ఆలోచిస్తున్నారా? బ్రేవరీ చిల్డ్రన్స్, లిటరసీని పెంపొందించే చిల్డ్రన్స్‌కు ఢిల్లీలో ఇచ్చే అవార్డ్స్ మాదిరిగా మన రాష్ట్రంలో కూడా ఏమైనా అవార్డ్స్ ఇస్తారా? టీచర్స్ పనిచేసే చోటే ఉండాలనే కండిషన్ పెట్టారు. అది ఎక్కడా అమలుకావటంలేదు. దానిపై మంత్రిగారు చర్యలు తీసుకుంటారా?

శ్రీ కె. అచ్చన్నాయుడు: ఈనాడు ప్రభుత్వం విద్యకు చాలా ప్రాధాన్యత ఇస్తున్నది. ప్రాథమిక విద్యాస్థాయిలోనే వ్యాయామ ఉపాధ్యాయుని నియమించే దిశగా ప్రభుత్వం ఆలోచిస్తుందా? మనం రాష్ట్రంలో చాలాచోట్ల యు.పి. స్కూల్స్ ఏర్పాటుచేసుకున్నాము. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకువచ్చి 1999వ సంవత్సరంలోనే యు.పి. స్కూల్స్ ఏర్పాటుచేసుకున్నారు. అయినప్పటికీ అక్కడ పోస్టులు మంజూరుకాలేదు. ఈమధ్య కాలంలో జిల్లా విద్యా పథకం క్రింద ఏర్పడిన యు.పి. స్కూల్స్‌లో పోస్టులు మంజూరు అయ్యాయి. వీటికి కూడా పోస్టులు మంజూరుచేయాలని కోరుతున్నాను.
ఉ.11.00

శ్రీ టి. జీవన్ రెడ్డి: మేడమ్ స్పీకర్, గ్రామీణ ప్రాంతాలలోని పాఠశాల భవనాల కొరతను తీర్చడానికి డిపెప్ క్రింద అదనపుతరగతి గదుల నిర్మాణం చేపడుతున్నారు. కాని పట్టణ ప్రాంతాలలో వున్న పాఠశాల భవనాలు కూడా ఎన్నో శిథిలావస్థలో వున్నాయి. గత దశాబ్ద కాలం, అంతకంటే ఎక్కువ కాలం నుండి అవి తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయి. వా టిని కూడా ఈ డిపెప్ క్రింద చేపట్టే అవకాశముందా? లేకపోతే సర్వశిక్షా అభయాన్ కింద కాని లేకపోతే ఇతరత్రా ఏవిధంగానైనా చేపడతారా? మా జగిత్యాలలో ఎనిమిది స్కూళ్లను మూడేళ్ల క్రితం మంజూరు చేశారు. అవి అప్పటి నుండి అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. మూడేళ్ల నుండి వాటికి అద్దె కూడా చెల్లించలేని పరిస్థితి వుంది. వాటికి అద్దె చెల్లించడానికి ఏర్పాట్లు చేస్తారా?

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మంత్రి గారు క్రాఫ్ట్ టీచర్లు, డ్రాయింగ్ టీచర్ల అపాయింట్‌మెంట్ గురించి చెప్పనే లేదు. వారిని అపాయింట్ చేస్తారా లేదా? అదేవిధంగా 1996 నుండి గురుకుల పాఠశాలల్లో పని చేస్తున్న 384 మంది ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ పోస్టులను రెగ్యులరైజ్ చేస్తారా? ఎయిడెడ్ టీచర్లకు నెలల తరబడి జీతాలు చెల్లించడం లేదు. వాళ్లకు జీతాలు సక్రమంగా చెల్లించడానికి చర్యలు తీసుకుంటారా? అదేవిధంగా వారిని రెగ్యులరైజ్ చేస్తామని చెబుతూ 23.2.1999న జీఓ 62 ఇచ్చారు. కాని దానిని అమలు చేయడం లేదు. కనీసం ఇప్పుడైనా దానిని అమలు చేస్తారా?

శ్రీ వి.వేణుగోపాల్ రెడ్డి(కావలి): అధ్యక్షా, 1999లో ఎస్.ఎఫ్.సి. కింద పాఠశాల భవనాలను కట్టడానికి ఆదేశాలివ్వడం జరిగింది. అయితే వాటిలో ఎక్కువ భాగం ఇన్ కంప్లీట్‌గా వున్నాయి. వాటిని పూర్తి చేయడానికి వేరే నిధులయినా ఇచ్చి వాటిని పూర్తి చేయించడానికి వీలుగా చర్యలు తీసుకుంటారా? అదేవిధంగా డిపెప్ కింద పాఠశాల భవనానికి లక్ష 40 వేల రూపాయలు మాత్రమే ఇస్తున్నారు. అది సరిపోవడం లేదు. కాబట్టి దానిని పెంచే ప్రతిపాదన ఏదైనా వుందా?

శ్రీ మండవ వెంకటేశ్వర రావు: అధ్యక్షా, రఘువీరా రెడ్డి గారు హాలిడేస్‌లో కూడా ఈ మిడ్‌డే మీల్స్ ప్రోగ్రామ్‌ను కంటిన్యూ చేయాలని చెప్పడం జరిగింది. అయితే స్కూల్స్ లేని సమయంలో ఆ ప్రోగ్రామ్‌ను రన్ చేయడం కష్టం. అలాగే రైస్ ఇచ్చే విషయం కూడా అడిగారు. ముఖ్యంగా ఈ రైస్ లభ్యత గురించి కన్‌ఫర్మేషన్ చేసుకున్న తరువాత ఆ విషయాన్ని పరిశీలించే ప్రయత్నం చేస్తాము. అలాగే స్కూళ్లలో పవర్ సప్లయ్ గురించి అడిగారు. అది లోకల్ బాడీస్ ఇస్తారు. దానికి గవర్నమెంట్ కేవలం గ్రాంటు ఇస్తుంది. ఇక హైస్కూళ్లలో విద్యా వాలంటీర్ల గురించి చెప్పారు. విద్యాకమిటీలు తమ స్కూళ్లను అప్‌గ్రేడ్ చేసుకునేటప్పుడు తమ ఏర్పాట్లు తాము చేసుకుంటామని చెప్పి అప్‌గ్రేడ్ చేయించుకున్న తరువాత మళ్లీ టీచర్ పోస్టుల నియామకం గురించి ప్రభుత్వం

దగ్గరికి వస్తున్నాయి. ఇకమీదట విద్యా వాలంటీర్లను హైస్కూళ్లలో కాకుండాప్రాథమిక స్థాయిలోనూ, సెకండరీ స్కూళ్లలోనే నియమించేటట్లు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అదేవిధంగా ట్రెయిన్డ్ టీచర్స్‌ను 2:1 నిష్పత్తిలో నియమించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. రాష్ట్రంలో స్పోర్ట్స్‌ను ప్రోత్సహించే విధంగా ప్రతి హైస్కూలుకు ఒక పి.ఇ.టి.ని నియమించడానికి సాధ్యమైనంత వరకుచర్యలు తీసుకోవడం జరుగుతుంది. అలా కానిపక్షంలో కనీసం విద్యా వాలంటీర్‌నైనా నియమించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అదేవిధంగా టీచర్లను గ్రామాల్లోనే నివసించడానికి ఆదేశించినప్పటికీ వాళ్లు కొంత టైమ్ అడగడం జరిగింది. ఆ టైమ్ పూర్తయిన తరువాత వాళ్లు గ్రామాల్లోనే వుండేలా ఖచ్చితమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మునిసిపల్ స్కూళ్లకు సంబంధించినంత వరకు అదనపు తరగతి గదుల కొరతను అధిగమించడానికి డిపెప్ కిందనో లేక సర్వ శిక్షా అభియాన్ కిందనో చేపట్టే అంశాన్ని పరిశీలించడం జరుగుతుంది. జీవన్ రెడ్డి గారు ప్రస్తావించిన స్కూళ్ల అద్దె చెల్లింపుకు సంబంధించి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. నరసింహయ్య గారు ఒకేషనల్ టీచర్లను రెగ్యులరైజ్ చేయాలని కోరడం జరిగింది. ఈ ఒకేషనల్ కోర్సులను అక్కడున్న డిమాండు మేరకు కొన్ని చోట్ల మాత్రమే నిర్వహించడం జరుగుతున్నది. ఆ టీచర్లను గంటల ప్రాతిపదికన చెల్లించే పద్ధతిలోపార్ట్ టైమ్ బేసిస్ మీద వారిని తీసుకోవడం జరుగుతున్నది. వారిని రెగ్యులరైజ్ చేయడం ఇబ్బందితో కూడుకున్నది. అవసరమయితే వారికిస్తున్న హానరోరియమ్‌ను పెంచే విషయం ఆలోచించడం జరుగుతుంది. ఇక ఎయిడెడ్ టీచర్ల జీతాల చెల్లింపుకు సంబంధించిన విషయంలో సంబంధిత ట్రెజరీలకు సంబంధించి ఏవైనా సాంకేతిక కారణాలు వుంటే తప్ప ఎటువంటి ఇబ్బంది కానినిధుల కొరత కాని లేదు.

## ప్రకటన

## కొన్ని బిల్లులకు సవరణల ప్రతిపాదనలను స్వీకరించడంపై

MADAM SPEAKER: I am to announce to the House that the following Bills will be taken up by the Assembly in the evening sitting of Friday, the 21st March, 2003. Amendments to the Bills will be received upto 5.00 p.m. today, the 20th March, 2003.

1. The Andhra Praadesh Value Added Sales Tax Bill, 2003 (L.A.Bill No.4 of 2003).
2. The Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments (Amendment) Bill, 2002 (L.A.Bill No.24 of 2002).
3. The Andhra Pradesh Regularisation of Unauthorised Constructions in Municipal Corporations, Municipalities and Urban Development Authorities Bill, 2003 (L.A.Bill No.3 of 2003).

Now, let us take up the second issue posted under Rule 304.

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

## 2. రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాలలోని గిరిజనులకు సంబంధించిన సమస్యలను గురించి

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, గిరిజనుల సమస్యలపై మాట్లాడడానికి అనుమతించినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈనాడు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్న గిరిజనులకు సంబంధించిన సమస్యల గురించి ఈ సభ లో చర్చించడం ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి గత వారం రోజులుగా మేము చేస్తున్న ప్రయత్నం ఫలించి ఎట్టకేలకు ఈ రోజు మాట్లాడడానికి అవకాశం కలిగింది. గిరిజనులు శతాబ్దాలుగా అడవిని నమ్ముకొని జీవిస్తున్నారు. వారు నమ్మిన పద్ధతులకు కట్టుబడి జీవిస్తున్న గిరిజనులు చాలా అమాయకులు. వాళ్లు అన్నెం పున్నెం ఎరుగని ఆదివాసులు. మన ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 70 లక్షల జనాభా వరకు వున్న వీరు మన రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలోనూ విస్తరించి వున్నారు. అటు ఏజెన్సీ ప్రాంతంలోనూ, ఇటు భద్రాచలం సీతారాముల వారి సన్నిధిలోనూ, మరోవైపు అరకు వ్యాలీలోనూ అదేవిధంగా జంగారెడ్డిగూడెం, జనపనార

పండించే ప్రాంతమైన పార్వతీపురం మరియు గోదావరీ పరీవాహక ప్రాంతాలలోనూ వున్న ఈ గిరిజనులు ప్రధానంగా అటవీ వుత్పత్తులపై ఆధారపడి తమజీవనాధారాన్ని కొనసాగిస్తున్నారు. ఈనాడు ముఖ్యంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చేది ఏమిటంటే ఈ గిరిజనులకు ముఖ్య జీవనాధారమైన అటవీ వుత్పత్తులకు సంబంధించి వారికి సరియైన గిట్టుబాటు ధరలు రావడం లేదు. ఈ విషయంలో ప్రభుత్వం స్పందించవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను. గిరిజనులకు ''అడవి తల్లి చేస్తున్నది సహకారం– చెయ్యమంది వ్యాపారం .'' అటవీ వుత్పత్తులనే జీవనాధారంగా చేసుకొని తమ బతుకులను వెళ్లదీస్తున్న ఈ గిరిజనులకు ఈనాడు తమ అటవీ వుత్పత్తులపై ఎటువంటి గిట్టుబాటు ధరలూ లభించక ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

బతుకులను వెళ్లదీస్తున్న ఈ గిరిజనులకు ఈనాడు తమ అటవీ వుత్పత్తులపై ఎటువంటి గిట్టుబాటు ధరలూ లభించక ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

ఉ.11.10

గిరిజనులు ఎండనక, వాననక ఏ సీజన్ వస్తే ఆ సీజనులో చింతపండు, కరక్కాయ అదే విధంగా తేనె, జిగురు మొదలైన వాటిని సేకరించి అమ్ముతుంటారు. 1972లో విశాఖపట్నం కేంద్రంగా జిసిసి ఏర్పడింది. ఈ కార్పోరేషన్‌ను ఏర్పాటు చేసినందుకు ఆనాడు గిరిజనులు ఎంతో సంతోషించారు. తమకు సహకారం అందించడానికి, చేయూతనివ్వడానికి ప్రభుత్వం జిసిసి ను ఏర్పాటు చేసిందని గిరిజనులు ఆనాడు ఎంతో ఆనందించారు. కాని ఈనాడు ప్రైవేటు కాంట్రాక్టర్లకు చేయూతనిచ్చే విధంగా, వారిని ప్రోత్సహించే పద్ధతుల్లో ప్రభుత్వం వ్యవహరిస్తోంది. ఈనాడు గిరిజనులు సేకరిస్తున్న అటవీ ఉత్పత్తులకు లభిస్తున్న రేట్లను ఒకసారి చూస్తే, మొదటి రకం జిగురు కేజీకి రూ. 125 లు ఇస్తున్నారు. అదే బయట ప్రైవేటు వ్యాపారులు దాన్ని రూ. 250 లకు అమ్ముతున్నారు. అడవుల్లో వుండే పెద్ద పులులు, ఎలుగుబంట్లు మొదలైన అనేక క్రూరమృగాల బారినుంచి తమను తాము రక్షించుకుంటూ గిరిజనులు ఈ జిగురును సేకరిస్తున్నారు. ఎంతో మంది ఈ క్రూర మృగాల బారిన పడి చనిపోయారు కూడా . ఆ పుట్ట, ఈ చెట్టు తిరిగి ఎన్నో కష్టాలకోర్చి గిరిజనులు సేకరిస్తున్న అటవీ ఉత్పత్తులను, వారి అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకుని చౌకగా కొంటున్నారు. జిసిసి ను ప్రభుత్వం ఏర్పాటు చేసినపుడు, ఇక మన జీవితాల్లో వెలుగు నిండుతుంది, ఇది మనకెంతో ఉపయోగపడుతుందని అమాయకులైన గిరిజనులు ఆనాడు సంతోషపడ్డారు. కాని నేడు ప్రైవేటు కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యంగా వుంది. రెండు సంవత్సరాల క్రితం కేజీ రూ. 10 లున్న చింతపండు నేడు రూ. 4 లు అయింది. పిక్క తీసిన చింతపండును కేవలం రూ. 6లకే కొంటున్నారు. కాని బయట పట్టణాలలోని మార్కెట్లు, వ్యాపారులు కేజీని రూ. 30 నుంచి రూ. 40 లకు అమ్ముతున్నారు. అదే విధంగా గిరిజనులు సేకరించిన తేనెకు కేజీ కి రూ. 45 నుంచి 60 లు ఇస్తుంటే, బయట రూ. 150 ల పైచిలుకు పలుకుతోంది. జిసిసిను ఏర్పాటు చేసినపుడు తమను ఈ కార్పోరేషన్ రక్షిస్తుందని గిరిజనులు ఆనాడు ఆశించారు, కాని నేడు భక్షించే పరిస్థితుల్లో వుంది.

అధ్యక్షా, గిరిజన హాస్టల్స్‌కు సప్లై చేసిన చింతపండు, సబ్బులు తదితర వాటి కి సంబంధించి ప్రభుత్వం జిసిసి కు రూ. 7కోట్లు బకాయి పడింది. ఆ బకాయిని చెల్లించేందుకు ప్రభుత్వం నిరాకరిస్తున్న పరిస్థితి వుంది. అదే విధంగా ఉద్యోగుల జీతభత్యాలకు సంబంధించి జిసిసి మీద రూ. 13 కోట్ల భారం పడింది. జిసిసి సంస్థనే తన ఉద్యోగులకు జీతాలు ఇచ్చుకుని నడిపించుకోవాలని ప్రభుత్వం చెప్పే పరిస్థితి నేడు ఏర్పడింది. వీటన్నింటినీ తట్టుకోలేక ఆర్థిక భారం అధికమై ఈనాడు జిసిసి కొట్టుమిట్టాడుతోంది. అధ్యక్షా, ప్రభుత్వాన్ని ఒక విషయాన్ని కోరుతున్నాను. రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వం రైతులకు కొన్ని ఇన్‌సెంటివ్స్‌ను ప్రకటించింది. అదే విధంగా తాము సేకరించిన అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు లేక అలమటిస్తున్న గిరిజనులకు సంబంధించి కూడా ఇన్‌సెంటివ్స్‌ను ప్రకటించాలని కోరుతున్నాను. ఈనాడు రాష్ట్రంలో ఆరు లక్షల గిరిజన కుటుంబాలున్నాయి. ఏజన్సీ ప్రాంతంలో, మారుమూల ప్రాంతాలలో, కొండల్లో, లోయల్లో, వాగులు, వంకల్లో నివశిస్తున్న ఈ గిరిజనులకు రూ. 100 కోట్ల ఇన్‌సెంటివ్‌ను ప్రభుత్వం ప్రకటించవలసిన అవసరం ఎంతైనా వుందని ఈ

సందర్భంగా మనవి చేస్తున్నాను. కాని ప్రభుత్వం ఈ విషయంలో మీనమేషాలు లెక్కబెడుతోంది. అలాగాకుండా రైతులకు ఇచ్చినట్లుగా మా గిరిజనులకు కూడా అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు లేవు కాబట్టి రూ. 100 కోట్ల ఇన్‌సెంటివ్‌ను ఇవ్వాలని మీద్వారా కోరుతున్నాను.

అధ్యక్షా, గిరిజనులకు ముఖ్యంగా తునికాకు జీవనాధారం . ఎండాకాలం వస్తే అటవీ ప్రాంతంలో వుండే గిరిజనులు ఆకులను కోసి అమ్ముకుని జీవనం గడుపుతుంటారు. గత సంవత్సరం ప్రభుత్వం 57 పైసలు ఇచ్చింది. అదే బయట గిరిజనులందరూ ఏకమై సాధించుకుంటే కాంట్రాక్టర్ 90 పైసలు ఇస్తున్నాడు. మన రాష్ట్రం అన్నింటా ఆదర్శంగా వుందని, దేశానికి, ప్రపంచానికే గర్వకారణంగా వుందని గొప్పలు చెప్పుకుంటున్నారు మన నాయకులు . ఇన్ని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం తునికాకు ఈ సంవత్సర పెంచింది ఎంతంటే కేవలం అర్థ రూపాయి. అట్టడుగున వుండే గిరిజనులకు, బడుగు, బలహీన వర్గాలకు ప్రభుత్వం ఇచ్చే కానుక ఇదేనా? కేవలం యాభై పైసలు మాత్రమే పెంచింది. మన ప్రక్కన ఇటీవల ఏర్పడిన చిన్న రాష్ట్రమైన ఛత్తీస్‌ఘడ్‌లో ఇంతకంటె మెరుగైన రేట్లు ఇస్తున్నారు. మన దగ్గర వున్న 369 యూనిట్ల నుంచి దాదాపు 7.50 లక్షలకు పైగా స్టాండర్డ్ బ్యాచుల తునికాకు వస్తుంది. దీన్నంతా కేవలం పర్యవేక్షించినందుకే ప్రభుత్వానికి రూ. 30 నుంచి రూ. 40 కోట్ల ఆదాయం వస్తోంది. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో ప్రభుత్వానికి ఈవిధంగా వచ్చిన ఆదాయంలో 70 శాతాన్ని గిరిజన గ్రామాల అభివృద్ధికి, సంక్షేమానికి ఖర్చు చేస్తే, డబ్బు రూపేణా మిగతా 30 శాతాన్ని ఫారెస్ట్ డిపార్టుమెంటు అటడవుల అభివృద్ధికి కేటాయిస్తోంది. కాని ఇక్కడ మన ప్రభుత్వం తునికాకు వల్ల వచ్చిన ఆదాయంలో ఏమాత్రం కూడా గిరిజనులకు, అడవుల అభివృద్ధికి ఖర్చు చేయడం లేదు. కాబట్టి ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో ఏవిధంగానైతే 70 శాతం నిధులను గిరిజనులకు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించి ఖర్చు చేస్తున్నారో అదే విధంగా మన రాష్ట్రంలో కూడా చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, తునికాకు సేకరణ కోసం పుట్టలు, చెట్లు పట్టుకుని తిరుగుతున్నపుడు అనేక మంది గిరిజనులు చనిపోవడం జరిగింది. కాళ్లు విరిగిపోవడం,చేతులు విరిగిపోవడం జరిగింది. అయితే ప్రభుత్వం ప్రచారం చేసుకోవడం తప్ప ఆవిధంగా ప్రమాదాలకు గురైన గిరిజనులకు సంబంధించి ఒక్క ఎర్ర పైసా కూడా ఇవ్వలేదు. కాబట్టి అటువంటి వారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరుతున్నాను. 1986లో ముఖ్యమంత్రిగా వున్న ఎన్.టి. రామారావుగారు జీ.ఓ . నెం . 275 ను జారీ చేశారు. దాని ప్రకారం పదవ తరగతి పాసైన, ఇంటర్, డిగ్రీ చదివిన గిరిజన యువకులకు ట్రెయినింగ్ ఇచ్చి ఉపాధి కల్పించడం జరిగింది. వీరి ద్వారా మారు మూల ప్రాంతాలలో వున్న గిరిజన పిల్లలకు విద్యా బోధన చేయించారు. కాని నేడు ఈ ప్రభుత్వం జీ.ఓ. నెం . 14 ను జారీ చేస్తూ అక్కడ విద్యా వాలంటీర్లను ఏర్పాటు చేస్తోంది. ఇదా గిరిజన అభివృద్ధి? ఒక వైపు విద్య లేదు, వైద్యం లేదు, కరువు కాటకాలతో గిరిజనులు అలమటిస్తున్నారు. గత రెండు నెలల క్రితం పశ్చిమ గోదావరి జిల్లాలో ఐదు మంది, నల్గొండ జిల్లాలో నలుగురు మొత్తం తొమ్మిది మంది గిరిజనులు చనిపోయారు. గిరిజనులను ఆదుకోవడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది.

అధ్యక్షా, ఇటీవల కమ్యూనిటీ ఫారెస్ట్ మేనేజ్‌మెంటు సిస్టంను తీసుకొచ్చారు. భూములను, అడవులను నమ్ముకుని జీవిస్తున్న గిరిజనులను అక్కడి నుంచి వెళ్లగొట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు. తాతలు, తండ్రుల కాలం నుంచి వస్తున్న భూములను దున్నుకుని జీవనం సాగిస్తున్న ఆ గిరిజనులను రక్షించాలి. అటవీ ప్రాంతాలలో, ఏజన్సీ ఏరియాలలో వుండే గిరిజనులు ఆకలితో అలమటిస్తున్నారు. అందరినీ ఒకే గాట కట్టేయకుండా గిరిజనులకు సంబంధించి మాత్రం ఒక ప్రత్యేక ప్యాకేజీని ప్రభుత్వం ప్రకటించాలని కోరుతున్నాను.

అధ్యక్షా, గిరిజనులకు సంబంధించి ప్రధానంగా ఈ డిమాండ్లు చేస్తున్నాను. గిరిజనులు సేకరించిన అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు కల్పించాలి. రైతులకు ఇచ్చినట్లుగానే గిరిజనుకు కూడా రూ. 100 కోట్ల ఇన్‌సెంటివ్‌ను ఇవ్వాలి. జిసిసి ని

రక్షించాలి.  ఈరోజు జిసిసిలో వున్న ఉద్యోగులకు సంబంధించిన జీతభత్యాలన్నింటినీ ప్రభుత్వమే భరించాలి. గిరిజనాభివృద్ధికి నాబార్డు నుంచి అధిక నిధులు తీసుకరావడానికి ప్రయత్నం చేయాలి.  ఛత్తీస్‌ఘడ్ లో ఇచ్చినట్లుగా తునికాకు యాభై ఆకుల కట్టకు రూ. 1.25 పైసలు ఇవ్వాలి.  ఈ తునికాకు ద్వారా ప్రభుత్వానికి వచ్చే ఆదాయంలో 75 శాతాన్ని గిరిజన గ్రామాల అభివృద్ధికి, గిరిజనుల సంక్షేమానికి ఖర్చు చేయాలి. గిరిజను ప్రాం తాలలో వేసిన అన్‌ట్రెయిన్డ్ ఉద్యోగులు, విద్యా వాలంటీర్లకు సంబంధించిన జీ.ఓ. ను వెంటనే రద్దు చేసి, గతంలో ఎన్.టి. రామారావుగారు జారీ చేసిన జీ.ఓ.ను అమలు చేయాలి.  గిరిజను ప్రాంతాల అభివృద్ధి, సంక్షేమానికి ఒక ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించాలి.  నేను చేసిన ఈ డిమాండ్లకు సంబంధించి ప్రభుత్వం తరపున మంత్రిగారు స్పష్టంగా చెప్పాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి ఎం . మణికుమారిః అధ్యక్షా, ఈరోజు గిరిజన్ కోఆపరేటివ్ కార్పోరేషన్ ద్వారా 25 రకాల అటవీ ఉత్పత్తులను కొనుగోలు చేయడం జరుగుతోంది.  గిరిజనులు సేకరించిన అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లభించడం లేదని గౌరవ సభ్యులు చెప్పారు.  కొన్ని నిత్యావసర వస్తువులకు గతంలో కన్నా ఇప్పుడు ఎక్కువ రేటే ఇవ్వడం జరుగుతోంది.  కానుగ గింజలకు సంబంధించి 2002 లో ఇచ్చినరేటు కంటె ఎక్కువగా ఇస్తున్నాం, ప్రస్తుతం దానికి కేజీకి రూ. 5.50 పైసల చొప్పున ఇచ్చి తీసుకుంటున్నాం . చిల్ల గింజలు గతంలో కేజీ రూ. 4 లుంటే, ఇప్పుడు రూ. 8లకు కొంటున్నాము.  గతంలో తేనె కిలో రూ. 40 లు ఇస్తే, ఇప్పుడు రూ. 45 లు ఇస్తున్నాం .  అలాగే మైనం కిలో గతంలో రూ. 70 లుంటే, ఇప్పుడు రూ. 75లకు కొంటున్నాం . అదే విధంగా నిత్యావసర వస్తువులైన ఉసిరికాయ, ఉసిరిపప్పు, సీకాకాయ తదితర వాటికి గతంలో కన్నా ఇప్పుడు ఎక్కువ రేట్లకే కొనుగోలు చేయడం జరుగుతోంది.  చింతపండుకు సంబంధించి అనేక ప్రాంతాలలో ఎక్కువ దిగుబడి రావడం, మార్కెటులో దాని రేటు తగ్గిపోవడం జరిగింది.  దాని వల్ల కిలో రూ. 4 లకు తీసుకోవడం జరుగుతోంది.  అదే విధంగా కరక్కాయకు గతంలో వున్నట్లుగా ప్రస్తుతం సరైన మార్కెట్ లేకపోవడం వల్ల తక్కువ రేటుకు తీసుకోవడం జరిగింది.
ఉ. 11.20

అన్ని విధాలా గిరిజన కార్పొరేషన్‌లో అటవీ ఉత్పత్తులన్నీ కూడా గిరిజనులకు అనుకూలమైన రేట్లు ప్రకారంగానే తీసుకోవడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.  గిరిజన కార్పోరేషన్‌లో వున్నటువంటి అన్ని నిత్యావసర వస్తువులే కాకుండా గిరిజనులకు అన్నివిధాలా అందుబాటులో వుండాలనేటటువంటి ఉద్దేశ్యంతో ప్రతి గ్రామీణ ప్రాంతంలో 850 డి.ఆర్. డిపోల ద్వారా నిత్యావసర సరుకులను గిరిజనులందరికీ అందించడం జరుగుతుంది.  అంతేకాకుండా ఆశ్రమపాఠశాలల్లో కూడా హాస్టల్స్ వుంటే, వాటికి సబ్బులు మరియు కావలసిన సరుకులన్నీ కూడా గిరిజన కార్పోరేషన్ ద్వారా అందించడం జరుగుతుందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.  వీటిని కూడా బల్క్ ప్రకారంగా అమ్మాలంటే టెండర్లు, ఆక్షన్‌ల ద్వారా మార్కెట్ చేయడం జరుగుతుంది.  తునికాకు విషయంలో ప్రత్యేకంగా ప్రభుత్వం వారు వీరికి ఒక సంఘాన్ని ఏర్పాటు చేశారు. దీనిని పూర్తి స్థాయిలో అక్కడ బీడీ ఆకు సేకరణ చేసిన వారందరికీ ఒక సంఘాన్ని ఏర్పాటు చేసింది.  ఆ సంఘంలో అధికార ప్రతినిధులు ఇద్దరు సభ్యులుగా వుంటారు. ఒక ఛైర్మన్ వుంటారు. రిజిస్ట్రేషన్ చేసినటువంటి పెంపకందార్లు నలుగురు సభ్యులుగా వుంటారు. రిజిస్టర్ అయినటువంటి వర్తకులు ఇద్దరు సభ్యులుగా వుంటారు.  వీరందరూ కలసి సంఘ సమావేశమును ఏర్పాటుచేసుకొని రేటును నిర్ణయించడం జరుగుతుంది. గత సంవత్సరము 2002లో, 12వ నెల, 4వ తారీఖున వీరందరూ ఒక సంఘం ఏర్పాటు చేసుకొని రేటును నిర్ణయించడం జరిగింది.  గౌరవసభ్యులు గతంలో కన్నా 50 పైసలు తక్కువగా చేశారని చెప్పారు. వేరే రాష్ట్రాలతో కూడా పోల్చి చెప్పడం జరిగింది.  మన రాష్ట్రంలో భద్రాచలం ప్రాంతంలో ఒక బండిల్ అంటే 50 ఆకులు చొప్పున తూచినటువంటిది.  వెయ్యి బండిల్ అయితే గతంలో 590 రూపాయల చొప్పున వుండేది.  మన రాష్ట్రంలో ఇప్పుడు 595 రూపాయల చొప్పున , ఇతర డివిజన్‌లలో 575 రూపాయల చొప్పున తీసుకోవడం జరుగుతుంది. మహారాష్ట్రలో రు.335.70 పైసలు, మధ్యప్రదేశ్‌లో రు.400లకు, ఛత్తీస్‌గఢ్‌లో రు.450లకు కొనడం జరుగుతుంది. అందరి కంటె ఎక్కువ రేటుకు మన రాష్ట్రంలో తీసుకోవడం జరుగుతుందని గౌరవసభ్యులకు మీ ద్వారా తెలియజేస్తున్నాను.  అంతేకాకుండా టీచర్స్‌కు సంబంధించి

గిరిజన సంక్షేమ శాఖలో 501 ఆశ్రమ పాఠశాలలు వున్నాయి. వీటిలో వున్నటువంటి ఉపాధ్యాయులందరికీ 2 సంవత్సరములు పూర్తి అయిన తరువాత రెగ్యులర్ స్కేలు యివ్వడం జరుగుతుంది. శిక్షణ పొంది, ధృవీకరణ పత్రం పొందిన వారికి వార్షిక ఇంక్రిమెంట్లు యివ్వడం జరుగుతుంది. ఈ విధంగా గిరిజన సంక్షేమ శాఖలోని వారందరికీ కూడా పూర్తిస్థాయిలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేయడం జరుగుతుంది. గతంలో యన్.టి. రామారావు గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు గిరిజన ప్రాంతాలన్నీ కూడా విద్యలో చాలా వెనుకబడి వున్నారనేటటువంటి ఉద్దేశంతో 10వ తరగతి ఉత్తీర్ణులైనటువంటి విద్యార్థులందరినీ కూడా ఏకోపాధ్యాయులుగా నియమించడం జరిగింది. ఇప్పటివరకు కూడా వారందరు సక్రమంగా అన్నివిధాలుగా ముందుకు రావడం జరుగుతుంది. అదే విధంగా అన్-ట్రెయిన్డ్ టీచర్స్ గురించి అడిగారు. అది ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు వారు చేస్తున్నారు. ఇంతకు మునుపు మినిష్టరు గారు సమాధానం చెప్పడం జరిగింది. ఈ విధంగా గిరిజనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని విధాలా సౌకర్యాలు చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ముందుకు వెళ్లడం జరుగుతుంది. కరువు కాటకాలు మొదలైనటువంటి వన్నీ దృష్టిలో వుంచుకొని గిరిజనుల కోసం 10 ఐ.టి.డి.ఏ.లలో ప్రత్యేకంగా లక్ష కరువు పెన్షన్‌లు కూడా గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రారంభించడం జరిగింది. గిరిజనులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని విధాలుగా వారిని ముందుకు తీసుకువెళ్లాలనే ఉద్దేశంతో మన ప్రభుత్వం ముందుకు వెళుతుందని గౌరవ సభ్యులకు మీద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ వై.జి. శివరామ రెడ్డి (ఉరవకొండ): అధ్యక్షా, ఈ రోజు గిరిజనులను ఉద్ధరించడానికి అన్ని ప్రభుత్వాలు ఎన్నో స్కీములు చేపడుతున్నప్పటికీ కనీసం సెంట్రల్ గవర్నమెంటు నుంచి వచ్చిన ఫండ్స్‌ను కూడా సద్వినియోగం చేసుకొనే పరిస్థితిలో లేదనే వాస్తవాన్ని మనం గమనించవలసిన అవసరం వుంది. మన ప్రభుత్వం ఏర్పాటుచేసిన జి.సి.సి. కొనుగోలు సంస్థ సుమారుగా 7 సంవత్సరాలుగా హాస్టల్స్‌కు చింతపండు సప్లయ్ చేసినా, డబ్బులు ఇప్పటివరకు యివ్వలేదన్న వాస్తవాన్ని గ్రహించవలసిన అవసరం వుంది. ఈ వేసవిలో దళితులు, గిరిజనులు, బలహీన వర్గాల వారు తునికాకు ద్వారా సేకరించే డబ్బుకు కూడా ఈసారి 50 ఆకుల కట్టకు కేవలం 57-50 పైసలు నిర్ణయించారు. ప్రైవేటు వాళ్లు 97 పైసల వరకు కొనుగోలు చేస్తున్న పరిస్థితులు మనం ఇక్కడం గమనించవలసిన అవసరం వుంది. వివిధ రకాలుగా ఈ యూనిట్స్ ప్రభుత్వం ద్వారా తేనెకాని, మిగిలిన జిగురులను మొదటి, సెకండ్, థర్డ్ గ్రేడులుగా డివైడ్ చేస్తూ, ఈ జి.సి.సి. కొనుగోలు చేస్తున్న డబ్బుకు, మార్కెట్‌లో వున్న రేటుకు చాలా డిఫరెన్స్ వుందన్న విషయాన్ని ప్రభుత్వం వారు గ్రహించాలి. ఈ విషయాలను దృష్టిలో పెట్టుకొని తప్పకుండా మార్కెట్‌లో మంచి రేటు వచ్చేటట్లు గిరిజనులను ప్రోత్సహించవలసిన అవసరం వుంది. అన్-ట్రెయిన్డ్ టీచర్స్‌కి డైరెక్టు పోస్టులు యిచ్చేవారు. ఇప్పుడు విద్యా వాలంటీర్లుగా తీసుకుంటున్నారు. ఆవిధంగా కాకుండా వారిని కూడా టీచర్స్‌గా తీసుకొని, తరువాత ట్రెయినింగ్ యివ్వవలసిన అవసరం ఎంతైనా వుందని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ అయ్యాజీ వేమ, మానేపల్లి : అధ్యక్షా, మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. నాన్-ట్రైబల్ ఏరియాలో రాజకీయ రంగాలలోను, ఇతర ఉద్యోగ రంగాలలోను వున్నటువంటి ట్రైబల్ రిజర్వేషన్ విషయంలో ప్రభుత్వం ఏవిధమైనటువంటి చర్యలు తీసుకుంటున్నది? అంతేకాకుండా కురుమల అనే గిరిజన తెగను యస్.టి. జాబితాలో చేర్చడం కోసం ప్రభుత్వం ఏదైనా చర్యలు తీసుకుంటున్నదా? పశ్చిమ గోదావరి జిల్లా, నాయకపూడి గ్రామంలో వున్నటువంటి చింతలపూడి పరిసరాలలో వున్నటువంటి నాయకపోడు కులస్థులను అక్కడ విద్యార్హతలు వున్న ప్రభుత్వ పరమైన ఉద్యోగ కల్పన విషయంలో వారిని యస్.టిలుగా గుర్తించడం లేదు. వారిని యస్.టిలలో చేర్చడం కోసం ప్రభుత్వం ఏవైనా చర్యలు తీసుకుంటున్నదా? నెల్లూరు, గుంటూరు ప్రాంతాలలోని యానాదులకు ఐ.టి.డి.ఎ.ను ఏర్పాటుచేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎరుకల కులస్తులకు ప్రభుత్వం ఐ.టి.డి.ఎ.ను ఏర్పాటుచేసి, వారికి ఏవిధమైనటువంటి చర్యలు తీసుకుంటున్నది? 22,23 తారీఖులలో వాళ్లు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని చేపట్టి, బహిరంగసభ నిర్వహించి, ప్రభుత్వం మీద వత్తిడి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నారు. ముందుగా వాళ్లకు ప్రభుత్వం ఏవిధమైన చర్యలు తీసుకుంటుందని మీ ద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ శీతంశెట్టి వెంకటేశ్వరరావు (ఎల్లవరం)ః మేడమ్ స్పీకర్, గిరిజన సహకార సంస్థలో సేల్స్‌మెన్ పోస్టులు చాలా ఖాళీగా వున్నాయి. 750 డిపోలు పనిచేస్తున్నాయి కాని వీరి కొరత చాలా ఎక్కువగా వుంది. సేల్స్‌మెన్ పోస్టులు భర్తీ చేస్తున్నారా? రెండవది, ముందు సంవత్సరము ఒక కేజి చింతపండు రు.7-50, గత సంవత్సరము ఆరు రూపాయలకు యిచ్చారు. ఈ సంవత్సరము రాను,రాను బాగా తగ్గించారు. గిరిజనులలో మాత్రం తీవ్రమైనటువంటి అసంతృప్తి వుంది. మీరు మరలా చింతపండు రేటు పెంచుతున్నారా? మూడవది, గోడౌన్స్‌లో ఏ సంవత్సరానికి ఆ సంవత్సరము మీరు కొనుగోలు చేసినటువంటి మైనర్ ఫారెస్ట్ ప్రొడ్యూస్‌ను మార్కెటింగ్ చేయనందువల్ల గోడౌన్స్‌కి అద్దెల రూపంలో లక్షల, లక్షల రూపాయలు చెల్లించడం వలన తీవ్ర నష్టం వాటిల్లుతుంది. కాబట్టి ఏ సంవత్సరానికి ఆ సంవత్సరము మీరు కొనుగోలు చేసినటువంటి మైనర్ ఫారెస్ట్ ప్రొడ్యూస్‌ని వెంటనే అమ్మేయడానికి తగు చర్యలు తీసుకుంటారా? అని మీద్వారా తెలియజేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి. బ్రహ్మయ్య (రాజంపేట)ః కడప జిల్లాలో లక్కిరెడ్డిపల్లి, రాయచోటి, రాజంపేట నియోజకవర్గాల్లో దాదాపు 14 శాతం, 86 ఆవాస ప్రాంతాలు వున్నాయి. ఇంతవరకు పవర్ సప్లయ్ కూడా లేదు. అక్కడ ఏదైనా ఐ.టి.డి.ఎ. ని ఏర్పాటు చేస్తారా?

శ్రీ నోముల నర్సింహయ్య ః మంత్రిగారికి అనేక విషయాలు చెప్పడం జరిగింది. స్పష్టత రాలేదు. దయచేసి కొన్ని విషయాలు చెబుతున్నాను. 3,4 విషయాలలో స్పష్టత రావలసిన అవసరం వుంది. జి.ఇ.సి. పెట్టుకోవడం వల్ల 6 కోట్ల రూపాయలు నష్టం వచ్చింది. 7 కోట్ల రూపాయలు బకాయిలు యివ్వాలి. 13 కోట్ల రూపాయలు నష్టం రావడం వల్ల అది పూర్తిగా దివాలా తీస్తుంది. హాస్టలుకు యివ్వవలసిన 7 కోట్ల రూపాయలు డబ్బును ఎప్పటిలోగా గవర్నమెంటు తరపున చెల్లిస్తారు? రెండవ విషయం ప్రపంచ బ్యాంకుకు సంబంధించినటువంటిది. 650 కోట్ల రూపాయలకు సంబంధించినటువంటి వరల్డ్ బ్యాంకు అవగాహనా పత్రంలో 6,7,8 పేజీలలో చాలా స్పష్టంగా వుంది. యస్.టి. కార్పోరేషన్‌కు సంబంధించి, ప్రైవేటు వారికి ఎక్కువ అవకాశాలు యిచ్చారు. దీని విషయంలో మీరు ఎందుకు తలవంచి గిరిజనుల సంస్కృతిని, వారికి సంబంధించినటువంటి అనేక విషయాలలో పాశ్చాత్య దేశాలకు సంబంధించినటువంటి సంస్కృతిని చొప్పిస్తున్నారు. ఆరు లక్షల కుటుంబాల పైచిలుకు తిండి లేకుండా వుంటుంటే, ఒక లక్ష కుటుంబాలను కరువులో ఆదుకుంటామంటున్నారు. మిగతా 5 లక్షల కుటుంబాల సంగతి ఏమిటి? చెబుతారా, లేదా, చెప్పండి. కమ్యూనిటీ మేనేజ్‌మెంట్ ఫారెస్ట్‌కి సంబంధించి 108 కోట్ల రూపాయలను ఏ రకంగా వాడతారు. బొర్రా గుహలకు సంబంధించినటువంటి పుణ్యక్షేత్రం . వాటిని మేము వెళ్లి చూసాం . ఈ రూట్లను వైడెనింగ్ చేసేదానికి గిరిజన కాంట్రాక్టర్లు వుండడం వల్ల ఈ వసతి గృహాలు మొదలగునవి మొత్తం వాళ్లు కైవసం చేసుకుంటున్నారు. గిరిజన సంస్థ నష్టపోతుంది. గిరిజనులకు ఏరకంగా నైనా న్యాయం చేయడానికి వీలుందా, లేదా?

ఉ. 11.30

అధ్యక్షా, గిరిజనులకు సంబంధించి నైపుణ్యం అభివృద్ధి చేసుకొనెలే వ్యాపార సంస్థల కోసం మీరు ఏమైనా చేస్తారా? చివరిగా 327 కోట్లు అధికారులే లబ్దిదారులుగా గిరిజనులను మోసగిస్తున్నారని అనేక పత్రికలలో, వార్తలలో వచ్చాయి. మీకు కావాలంటే పంపిస్తాను. ఏమి చర్యలు తీసుకుంటారు?

శ్రీ రమేష్ రాథోడ్(ఖానాపూర్) : అధ్యక్షా, రాష్ట్రంలో 1987 వ సంవత్సరంలో గిరిజనప్రాంతాలలో, గిరిజన పాఠశాలలు 5,918 ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈరోజు పిల్లలకు కూర్చోవడానికి పక్కా భవనాలు లేనటువంటి పరిస్థితి వుంది. ఈ భవనాలను నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరుకోతున్నాము. అదే విధంగా బాలికల ఆశ్రమ పాఠశాలలో ప్రహారి గోడలు లేవు, వసతి గృహాలు లేవు. అది కూడా ప్రభుత్వం త్వరలో ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. బాలికల ఆశ్రమ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను నియమించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రాష్ట్రంలో గిరిజన ప్రాంతాలలో జి.వి.కె ఉపాధ్యాయులకు వేతనాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని గతంలో కోరడం జరిగింది. పూర్తి స్థాయిలో గిరిజన ఉపాధ్యాయులు ఉన్నారు, కాబట్టి వేతనా ఇవ్వాలని కోరుతున్నాను. అంతేకాకుండా, గిరిజన ప్రాంతాలలో ఆరోగ్య కార్యకర్తలు అలాగే డాక్టర్ల విషయంలో చాలా ఖాళీలు వున్నాయి కాబట్టి వెంటనే నియమించాలని, అందరికీ స్థానికంగా వుండేటట్లు చూడాలని కోరుతున్నాను. రాష్ట్రంలో గిరిజనులకు ప్రభుత్వం వ్యవసాయ బావులను ఇవ్వడం జరిగింది కాని విద్యుత్ సరఫరా లేని పరిస్థిది వుంది కాబట్టి, త్వరలో విద్యుత్ కనెక్షన్లు ఇప్పించవలసిందిగా కోరుతూ గిరిజన గ్రామాలను రెవెన్యూ గ్రామాలుగా గుర్తిస్తూ గ్రామ పంచాయితీలను ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి ఎం . మణికుమారి: అధ్యక్షా, గౌరవసభ్యులు గిరిజన కార్పొరేషన్లలో ప్రభుత్వం ఏడు కోట్ల రూపాయలు బకాయి వుందని చెప్పారు. దీనిని ఫోర్త్ క్వార్టర్‌లో రిలీజ్ చేశారు కాబట్టి వెంటనే క్లియర్ చేయడం జరుగుతుంది. ఇది ఎప్పటికప్పుడు సర్వసాధారణం. జి.సి.సి నుండి అన్ని కూడా ప్రభుత్వ హాస్టళ్లకు సరఫరా చేస్తున్నాము, ఎప్పటికప్పుడు బడ్జెట్ రిలీజ్ అయిన తరువాత అమౌంట్ వెంటనే వాటికి ఇవ్వడం జరుగుతుంది. అంతేకాకుండా గౌరవసభ్యులు రిజర్వేషన్ల గురించి అడిగారు. సబ్‌ప్లాన్ ఏరియాలో వున్నటువంటి వారికి , ట్రైబల్స్‌కి ఆరు శాతం రిజర్వేషన్లు ఇవ్వడం జరుగుతుంది. ఆశ్రమ పాఠశాలలో కాంపౌండ్ వాల్స్, బాలికల హాస్టల్స్‌లో మహిళా ఉపాధ్యాయులు కావాలని అడిగారు. దానికి సాధ్యమైనంత వరకు మహిళా ఉపాధ్యాయులని ఎంపిక చేయడం జరుగుతుంది. వారినే అక్కడ వేస్తాము. కొన్ని చోట్ల మహిళా ఉపాధ్యాయులు కొరత వల్ల 45 సంవత్సరాలు దాటిన వారిని అక్కడ నియమించడం జరుగుతుంది. కాంపౌండ్ వాల్స్ విషయానికి వస్తే ఆర్టికల్ 275(1) ప్రకారం యాభై శాతం గర్ల్స్ హాస్టల్స్ ఎక్కడైతే వున్నాయో, అక్కడ కాంపౌండ్ వాల్స్, బాత్‌రూమ్స్, లేవొట్రీస్ కల్పించడం జరుగుతుంది. ఇక జిగురు విషయానికి వస్తే తక్కువ ధర అన్నారు, దానికి గతంలో కంటే ఎక్కువ ధరతో మనం కొనడం జరుగుతుంది. అంతేకాకుండా గిరిజనులు దానికి సరైన విధంగా బంకను సేకరించడానికి అనుకూలంగా వాళ్లకు ట్రైనింగ్ కూడా ఇవ్వడం జరుగుతుంది. ఈ విధంగా ట్రైనింగ్ ఇవ్వడం వల్ల అన్ని విధాలా సక్రమంగా వాళ్లు అటవీ ఉత్పత్తులను సేకరించడం, అన్ని విధాలా మంచి మార్గంలో నడవడానికి అవకాశం వుంది. గిరిజన సహకార సంఘం ద్వారా వుండే కొన్ని వేకెన్సీలు వున్నాయి. దానిని పూర్తి చేయడం కోసం ప్రయత్నాలు చేస్తున్నాము. అంతేకాకుండా గౌరవసభ్యులు వి.ఎస్.ఎస్‌కు సంబంధించిన విషయం కూడా అడిగారు. ఈ వి.ఎస్.ఎస్‌కు సంబంధించి ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ వారు చేయడం జరిగింది, గిరిజన ప్రాంతాలలో ఉన్నటువంటి గిరిజనలందరికీ కూడా దాని వల్ల మంచి అవకాశం వస్తుంది తప్ప దీని వల్ల ఏ విధమైన నష్టం వాటిల్లదని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. అటవీ ప్రాంతాన్ని పూర్తి స్థాయిలో రక్షించుకున్నప్పుడు సకాలంలో వర్షాలు పడి అన్నివిధాలా మంచిగా ఉంటుందన్న ఉద్దేశ్యంతో ఆ గ్రామాలలో ఉన్నటువంటి సభ్యులు అందరూ వి.ఎస్.ఎస్ సభ్యులుగా వుంటే అడవిని మంచిగా పెంచుకొని వాళ్లందరికి, ఏ ఇబ్బందులు లేకుండా అడవిని వాళ్లు రక్షించుకోవడానికి వీలుగా ఉంటుందన్న ఉద్దేశ్యంతో ఈ వన సంరక్షణ సమితిని ఏర్పాటు చేయడం జరిగింది. దీనివల్ల అక్కడ ఉన్నటువంటి గిరిజనులకు అన్ని విధాలా మంచి అవకాశాలు వచ్చే అవకాశం వుందని గౌరవసభ్యులకు మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, తమరు బిజినెస్ కోసం హర్రీ చేస్తున్నారు, కాని ఇంకా టైం వుంది కదండి. ఇంత స్పష్టత డిమాండ్స్‌లో రాదు కదండి. నేను అడిగేది ఏమిటంటే, బకాయి ఏడు కోట్లు వుంది ఇంకా చెల్లిస్తామంటున్నారు, ఇంకా

ఎన్ని సంవత్సరాలలో చెల్లిస్తారు, పది సంవత్సరాలలో చెల్లిస్తారా, దయచేసి మంత్రిగారిని చెప్పమనండి. ఇప్పుడు కరక్కాయల ధర పది రూపాయల నుండి 1.50 పైసలకు అయినది. చింతపండు 7 రూపాయల నుండి నాలుగున్నర అయినది. దీనికి కారణం ఎవరూ కాదు. ఆరు లక్షల కుటుంబాలుంటే లక్ష కుటుంబాలకు మీరు కొద్దోగొప్పో సౌకర్యం ఇస్తున్నామన్నారు, మరి మిగిలిన వారి సంగతి ఏమిటి? రోగాలతో, నొప్పులతో మంచాన పడుతున్నారు, మంచినీరు లేదు, దీనికి సంబంధించిన అంశం ఏమిటి? ఈ వన సంరక్షణ పేరుతోటి మీరు ఇచ్చినటువంటి గిరిజనేతరులు ఎంత మంది? దాని వల్ల గిరిజనులకు, గిరిజనేతరులకు జరుగుతున్న లాభం ఎంత? ఇప్పటికైన సరే మీరు ఈ అవకతవకలను సరిచేసి గిరిజనులకు రావడానికి ఏమైనా ప్రయత్నం చేస్తారా అంటే ఏమి లేదు. గిరిజనుల వ్యాపారం చేసుకోవడానికి ఇబ్బంది పడుతున్నారు. వాళ్లకు కనీస శిక్షణ ఇప్పించి వాళ్లను వ్యాపారమైనా పెట్టుకునేట్లు చేయండి.

శ్రీమతి యం . మణికుమారి: అధ్యక్షా, ప్రభుత్వం ఇవ్వవలసిన బకాయలు అన్నీ ఫోర్త్ క్వార్టర్‌లో రిలీజ్ అయినది. వెంటనే ఇప్పుడు క్లియర్ చేయడం జరుగుతుంది. అంతేగాక, కరక్కాయ విషయంలో గతంలో లెథర్ ఇండస్ట్రీ వాళ్లు దీనిని వినియోగించుకునేవారు కాబట్టి దీనిని ఎక్కువ రేటుతో మనం తీసుకున్నాము. కాని ఇప్పుడు సింథటిక్ వాడడం వల్ల తక్కువగా వుంది. అందువల్ల మనం ఎక్కువ రేటు ఇచ్చి కొనలేకపోతున్నామని తెలియజేస్తున్నాను.

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భాలలో 24వ తేదీన జి.వో ఇచ్చి విద్యా వాలంటీర్లు నియమిస్తున్నారు. నాలుగు వేల మంది గిరిజన యువకులు అన్నమో రామచంద్ర అని ఏడుస్తున్నారు. వాళ్లు ఎక్కడికి పోతారు? గతంలో అనేక చోట్ల ట్రైనింగ్ సెంటర్స్ పెట్టి ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగాలు కల్పించారు . గతంలో నిర్వహించినట్లు ఇప్పుడు చేస్తారా లేదా అని అడుగుతున్నాను.

శ్రీమతి యం . మణికుమారి : అధ్యక్షా, విద్యా వాలంటీర్లను ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు వారు డి.ఎస్.సిలో సెలక్ట్ చేశారు. మా ట్రైబల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు వారు కాదు. మాకు సంబంధించినంతవరకు కొంత మంది దీనిని రన్ చేస్తున్నారు. రెండు సంవత్సరాలైన తరువాత వాళ్లని రెగ్యులరైజ్ చేస్తాము.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మంత్రివర్యులు మేము ఎన్నో విషయాలు ఎన్నో రకాలుగా అడిగినా, వారు బ్రీఫ్ చేసిన విషయాలు చెబుతున్నారు కాని, వాస్తవంగా వాళ్లను ఆదుకునే విషయాలు చెప్పడం లేదు. ఇది మరీబాధాకరం . బకాయిలు ఎప్పటిలోగా చెల్లిస్తారంటే స్పష్టత లేదు, ఎక్స్‌గ్రేషియా విషయంలో స్పష్టత లేదు, కమ్యూనిటీ మేనేజ్‌మెంట్‌లో స్పష్టం లేదు, బొర్రా గృహాలకు సంబంధించిన అభివృద్ధి పనుల విషయంలో స్పష్టత లేదు. ప్రత్యేకించి గిరిజనులందరికీ పాశ్చాత్య నాగరికత జోడించడం వల్ల నాశనం ఐపోతున్నారు, వాళ్లను చూడమని చెప్పాము. ప్రభుత్వం ప్రతినిత్యం పాశ్చాత్య దేశాల కోసమే చూస్తుంది. అందుకని ఈ విషయంలో మా సి.పి.ఐ.ఎం పార్టీ శాసనసభా పక్షాన ప్రొటెస్ట్ చేస్తూ వాకౌట్ చేస్తున్నాం.

( సి.పి.ఐ.ఎం. గౌరవ సభ్యులు శ్రీ నోముల నర్సింహయ్య మరియు సున్నం రాజయ్య వాకౌట్ చేశారు)

ఉ.11.40

## ప్రభుత్వం దృష్టికి తేబడిన ప్రజాప్రాముఖ్యము గల విషయము

## అనంతపురం జిల్లాలోని నల్లమడ, తనకల్లు మండలాలలో తిప్పయ్యగారి పల్లి, నాయనిచెరుపల్లి సమీపాన వంతెనలను నిర్మించుట గురించి

డా. ఎన్. జనార్ధన్‌రెడ్డిః నల్లమడ మండలంలోని తప్పయ్యగారి పల్లికి జాతీయరహదారి 205 పై ఒడిసి . (ఒబులేదేవ్ చెరువు ) మండల్ రోడ్లు, దాదాపు 2.20 కి . మి . పొడవు వుంది . 60 మీటర్ల వెడల్పు వున్న స్థానిక వాగుపై 0/6 కి . మి . నుండి 0/8 కి . మి . మధ్య సబ్‌మెర్సిబుల్ కాజువే ను నిర్మించాల్సిన అవసరం వుంది . తాలేటి వానిపల్లి, తిప్పయ్యగారి పల్లి, బసిరెడ్డిపల్లి జనావాసాల లోని 987 మంది జనాభా అవసరాలకు ఈ రోడ్డు ఉపయోగపడ్తుంది . ప్రతిపాదన తాత్కాలిక వ్యయం రు . 20 లక్షలు . దీనిని రాబోయే సంవత్సరాలలో పరిశీలించడమవుతుంది . తనకల్ మండలంలో ఆయని చెరువు పల్లికి గల అప్రోచ్ రోడ్డు దాదాపు 3 కి . మి . పొడవు వుంది . తులసినాయక్ తండా, నాయనిచెరువు గ్రామం మధ్య స్థానిక వాగుపై సబ్‌మెర్సిబుల్ కాజ్‌వేను నిర్మించాల్సిన అవసరం వుంది . ఈవాగు 60 కి మి . వెడల్పుతో, 0/0 కి . మి . నుండి 0/ 1 కి . మి . వద్ద రోడ్డును క్రాస్ చేస్తున్నది . తులసినాయక్ తండా, సుబ్బారాయునిపల్లి నాయనిచెరువుపల్లి జనావాసాలలోని 806 మంది జనాభా అవసరాలకు ఈ రోడ్డు ఉపయోగపడుతుంది . ఈ ప్రతిపాదన తాత్కాలిక వ్యయం రూ . 20 లక్షలు . దీనిని రాబోయే సంవత్సరంలో పరిశీలించడమవుతుంది .

శ్రీ పల్లె రఘునాథరెడ్డి ః- అధ్యక్షా, నాయనిచెరువు తనకల్లు మండలంలో వుంది . తిప్పయ్యగారి చెరువు నల్లమడ మండలంలో వుంది . ఈ రెండు ప్రాజెక్టులు స్పెషల్ ఆర్ఆర్ఎం . కింద మంజూరు అయినాయి . నిధులు లేనందువల్ల జరగలేదు . వర్షాకాలం వచ్చేవరకు నిర్మాణం చేయకపోతే రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది . విద్యార్థులు స్కూలుకు పోవాలన్నా, పేదవారు హాస్పిటల్‌కు పోవాలన్నా, మండలానికి రైతులు పోవాలన్నా కూడా సౌకర్యం లేదు . ఎస్‌సి, ఎస్‌టిలకు సంబంధించి దాదాపు 20 తండాలకు ఉపయోగంగా వుంటుంది . దయచేసి, మంత్రిగారు నాబార్డు ద్వారా వీటిని టేకప్ చేయాలని కోరుతున్నాను .

డా. ఎన్ . జనార్దన రెడ్డిః- పరిశీలించి నిధులు సమకూర్చుకుని వీటిని పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తాము .

మేడమ్ స్పీకర్ ః మేటర్ అండర్ రూల్ 74, రెండవది పోస్టుపోన్ చేయబడింది.....

## 2003-04 సం.నకు గాను వార్షిక ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్)

**డిమాండ్లపై చర్చ**

| | | |
|---|---|---|
| **అభ్యర్థన నెం. XXX (30)** | **-** | **సహకారం** |
| **అభ్యర్థన నెం. XXVII (27)** | **-** | **వ్యవసాయం** |
| **అభ్యర్థన నెం. XXXVIII (38)** | **-** | **పౌర సరఫరాల నిర్వహణ** |
| **అభ్యర్థన నెం. XXVIII (28)** | **-** | **పశుసంవర్థన, మత్స్యాగారములు** |

శ్రీ జి . రామకృష్ణారెడ్డి (పెదపల్లి)ః- అధ్యక్షా, ఈరోజు రాష్ట్రంలో వ్యవసాయం ఒక ప్రధాన రంగంగా కొనసాగుతూ, ప్రజాజీవితంలో కొనసాగుతున్న మాట వాస్తవం . ఇటీవల కాలంలో మన దేశంలో దారిద్ర్యరేఖకు దిగువ వున్న వారు ఇంకా 26 కోట్ల మంది వున్నారని , 500 నిపుణుల కమిటి అధ్యయనం చేసి, చెప్పిన విషయం . దీనికి జాతీయ స్థూల ఉత్పత్తి పెంగాలి అన్నారు . జాతీయ స్థూల ఉత్పత్తి పెరగనప్పుడు, రెట్టింపు కానప్పుడు - దానికి ప్రధానంగా వ్యవసాయరంగం కారణం . వ్యవసాయ రంగం, విద్య, ఆహారం ప్రాసెసింగు వంటి రంగాల అభివృద్ధి చేసుకోవాలని వారు సూచనలు ఇచ్చారు . అలా సూచనలు ఇచ్చినప్పుడు వ్యవసాయానికి ఈ దేశంలో ఏ రకమైన ఆదరణ లభిస్తున్నదో, ఏరకమైన పరిస్థితిలో వ్యవసాయ రంగం నడుస్తున్నదో మీకు తెలుసు . మనందరికి కూడా తెలుసు . ఈ పరిస్థితుల్లో వ్యవసాయదారులు

ఏ విధంగా ముందుకు పోగలుగుతారు? మన రాష్ట్రంలో వర్షపాతంపై ఆధారపడి పంటలు పండిస్తున్నారు . గత సంవత్సరం కరువు వచ్చింది . ఈ సంవత్సరం కరువు వల్ల ప్రజలు విలవిల్లాడుతున్నారు . వచ్చే సంవత్సరం కరువు లేదని గ్యారంటి ఎక్కడా లేదు . దేశంలో వుండవలసిన అడవులు శాతం పడిపోతున్నది . సరైన పద్ధతిలో వర్షాలు పడాలంటె, అడవులు 33 శాతం వుండాలి . ఇవాళ 18 శాతం వరకు అడవులు పడిపోయాయి . వర్షాలు లేక అనేకమైన ఇబ్బందులలో రైతాంగం వుంది . ఈ దేశంలో రైతులు అనేక ఇబ్బందులు పడుతుంటె, రైతులకు ఇచ్చే సబ్సిడీలను రద్దు చేయాలనే ఆలోచనతో అనేక రకాలైన ప్రయత్నాలు చేస్తున్నారు . ఆర్థిక మంత్రిగారు సభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ రిప్లయిలో కూడా చెప్పారు . సగానికిపైగా వ్యవసాయ ఉత్పత్తుల ద్వారా మాత్రమే ఈ రాష్ట్రానికి ఆదాయం వస్తుందని చెప్పారు . ఇంత ఆదాయం వస్తుంటె, వ్యవసాయదారులను ఈవిధంగా ఇబ్బంది పాలు చేస్తున్నారు . అనాడు , పెద్ద రైతులు, జమీందారులు, జాగిర్దారి వ్యవస్థ లో భూమి అంతా పెత్తందారి చేతిలో వుండే ది . ఇప్పుడు వున్న పరిస్థితిలో 75 శాతం చిన్న, సన్నకారు రైతులు మాత్రమే వ్యవసాయ రంగంలో వున్నారు . పిల్లా పాపలతో వ్యవసాయపనులు చేస్తే తప్ప వ్యవసాయం నడిచే పరిస్థితి లేదు . ఆ వ్యవసాయంలో పంటలు పండించే పరిస్థితి లేదు . చాలీచాలని జీతాలతో, చాలీ చాలని పరిస్థితిలో వారి జీవితాలు గడుపుతున్నారు . కేవలం 23 శాతం చిన్న, పేద రైతులు అందరు సరైన పద్ధతిలో వ్యవసాయం చేయడం లేదు . సబ్సిడీలు లేకుండా, ఎంకరేజ్‌మెంటు లేకుండా అనేకరకాలుగా ప్రయత్నం చేస్తున్నారు . పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేవు . రైతులు పండించిన అనేక ఉత్పత్తులకు మార్కెట్ లేదు . మార్కెట్‌లో సీడ్ దొరుకదు . అజమాయిషి చేసే పరిస్థితి లేదు . రైతాంగాన్ని ఆదుకోవాల్సిన అవసరం వుంది . రైతులు పండించిన పంటలు చూస్తున్నాము . గత సంవత్సరం , అంతకు ముందు సంవత్సరం చూస్తే మన దగ్గర వరి వంగడాలు విషయంలో ఐఆర్ . 64, ఐఆర్ 36 రకాలు మార్కెట్‌లోకి వెళితే కొనుగోలు చేయడటానికిఅనేకమైన ఇబ్బందులు పడ్డారు . ఎఫ్‌సిఐ . సివిల్‌సప్లయిస్‌వారు, వీరందరిని కూడా ఎంకరేజ్ చేసి, లోకల్‌గా వున్న రైసు మిల్లర్లు కొనుగోలు చేయాలి . ఇబ్బంధిగా వుంటె, జిల్లా యంత్రాంగం గాని, రెవిన్యూ యంత్రాంగం గాని అజమాయిషి చేయాలి . వాటిని ఎవరు కూడా కొనుగోలు చేయడం లేదు . ఇలాంటి పంటల మార్పిడి వాటి స్థానంలో మంచి సన్నరకాలని పండించాలని ఆలోచన బాగా వుంది . వ్యవసాయశాఖ మంత్రిగారు కూడాచెప్పారు . కాని ఆల్టర్‌నేటివ్ వరి వంగడాలను అందించాలి . ఆ రకంగా అందించకుండానే కేవలం మాటలు మాత్రం చెప్పుతున్నారు . ఐఆర్ .64, ఐఆర్ 36 ను ఎఫ్‌సిఐ ద్వారా, సివిల్‌సప్లయిస్ ద్వారా కొనుగోలు చేసేలా చూడాలి . ఇవాళ మంచి సన్న రకాలు పండిస్తే బ్రహ్మాండమైన రేటు వచ్చి, కొనుగోలు జరిగింది . ఏవి అయితే ప్రైవేటు విత్తన ఉత్పత్తి సంస్థలు వున్నాయోవాటి మీద నియంత్రణ ప్రభుత్వానికి లేదు . ఇతర రాష్ట్రాలలో తీసుకొచ్చి 101 మంది ఇన్‌స్పెక్టర్లను ఇచ్చారు . రాష్ట్రం మొత్తం మీద వరి వంగడాలు కోస్తా ఆంధ్రా , ఎస్ఆర్ఎస్‌పి కింద, తెలంగాణాలో ఎక్కువగా వున్నాయి .
ఉ. 11.50

విత్తన నియంత్రణ, ఫర్టిలైజర్స్ నియంత్రణ కేంద్రాలు 6 పని చేస్తే, తెలంగాణాలో వరంగల్ జిల్లాలో ఒకటి మాత్రమే ఉంది. అక్కడ కూడా విత్తన నియంత్రణ లేకపోవడం, కేవలం పెస్టిసైడ్స్‌కే పరిమితం చెయ్యడం వల్ల అనేక సంస్థలు పుట్టుకొచ్చి, కల్తీ విత్తనాలు వచ్చి, రైతులను ఇబ్బందులకు గురి చెయ్యడం జరుగుతోందనేది గమనించవలసిన విషయం. వరంగల్ జిల్లాలో విత్తన నియంత్రణ లేదు. దానిని విత్తన నియంత్రణ పరిధిలోకి తేవాలి. కరీంనగర్ లేదా అదిలాబాదులలో పెట్టాలి. అటువంటి పరిస్థితి అయితేనే నియంత్రణ సరిగ్గా జరుగుతుందని మనవి చేస్తున్నాను. రైతులకు విత్తనాలు సప్లయ్ చేసే విధానాన్ని చూస్తే, సీడ్స్ సంస్థలు ఏ విధంగా ఉన్నాయి, విత్తనాలు ఏ విధంగా ఉన్నాయి అనేది గమనించాలి. వరి పండించే ప్రాంతాలలోని రైతులను సీడ్స్ సంస్థలు దోపిడీ చేస్తున్నాయి. వాటిని ఆపవలసిన అవసరం ఉంది. రైతుల వద్ద కొని, వాటిని కారాగార శుద్ధి చేసి, సర్టిఫైడ్ ఆఫీసర్స్‌తో కుమ్మక్కయి, వాటినే మళ్లీ రైతులకు అధిక ధరలకు అమ్ముతున్నారు. అట్లా కాకుండా 25 వేలకు పైగా రైతు క్లబ్‌లు ఏర్పాటు చెయ్యడం మంచి పరిణామం. దాదాపుగా వాటిని ప్రతి గ్రామంలోను ఒకటి ఏర్పాటు చేశారు. వాటి నిర్వహణకు రు. 1500 మాత్రమే సంవత్సరానికి ఇస్తున్నారు. దాని వల్ల ఒక పేపర్ ఇవ్వడానికీ, కార్యాలయం అద్దెకు కూడా సరిగ్గా పనికి రావడం లేదు. రైతు

క్లబ్‌లో రైతులకు ట్రెయినింగ్ ఇచ్చి, ఆ గ్రామంలోనే ట్రెయినింగ్ ఇచ్చి, విత్తనాలు ఉత్పత్తి చేసుకోడానికి, వారే సరఫరా చేసుకునేట్లుగా, కొందరు రైతులను సెలెక్ట్ చేసి, ఆ గ్రామంలోనే మేలు రకమైన విత్తనాలు సప్లయ్ చేసేలా పరిస్థితులు తీసుకురావాలి. ట్రెయినింగ్ క్లాసులను మార్కెట్ కమిటీలలో ఇస్తున్నారు. దాని వల్ల రైతులందరూ పాల్గొన లేకపోవడం, ఆ ట్రెయినింగ్ ప్రయోజనాలను సరిగ్గా పొందలేకపోవడం, ట్రెయినింగ్ వల్ల వచ్చే లాభం రైతులకు అందక, ఇబ్బంది పడుతున్నారు కనుక ఈ విషయంలో ఆలోచించాలని కోరుతున్నాను. అన్ని రకాల పంటలనూ ప్రోత్సహించాలి. పప్పు దినుసులు, మిగతా రకాల పంటలను ప్రోత్సహించాలని, అనేక రకాల సబ్సిడీలు ఇస్తున్నాము అని డిమాండ్స్‌లో చెప్పారు. పప్పు దినుసులు, నూనె ఉత్పత్తులకు సబ్సిడీలు ఇచ్చి,రైతులను ఎంకరేజ్ చెయ్యడానికి ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీలు  క్రింది స్థాయి వరకూ వస్తున్నాయా? రాకపోవడం వల్ల ప్రభుత్వం చేసిన పనులు ప్రజలకు తెలియక, రైతులకు తెలియక అనేక ఇబ్బందులు వస్తున్నాయి. వాటిని సమర్థవంతంగా నిర్వహించాలి. కొన్ని విషయాలు చూస్తే, వేరుశెనగ పండించే రైతాంగం అనంతపూర్ జిల్లాలో ఎక్కువగా ఉంది. నీరు ఎక్కువగా వర్షాధారంతో పండిస్తారు. ఆ రైతాంగ పరిస్థితులు చూస్తే, గత సంవత్సరం కానీ ఈ సంవత్సరం కానీ చాలా అధ్వాన్నంగా ఉండి, ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ఏ పరిస్థితులలో వారు పంటలు పండిస్తున్నారో, ఏ విధంగా ఇన్సెంటివ్స్ ఇవ్వాలో అనేది ఆలోచించాలి. మంచి నూనెల ఉత్పత్తులు పెంచకుండా మలేషియా నుంచి వారి నూనె ఉత్పత్తులను, 80 శాతం దిగుమతి చేసుకుంటూ, సుంకాలు చెల్లిస్తూ, ఇక్కడ గల రైతాంగానికి ఆర్థికంగా లాభం కలగని పరిస్థితులు ఉన్నాయనేది గమనించాలి. డబ్ల్యు.టి.వొ వచ్చిందని ఆ రకమైన పరిస్థితులలో, ఇక్కడ పండించే పంటలకు గిట్టుబాటు ధర లేక ఆందోళనగా ఉంది. దీనిని గురించి ఆలోచించాలి. ఆహార ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటాము. వాటికి సుంకాన్ని వసూలు చెయ్యాలి. నైజీరియా వారు బియ్యాన్ని దిగుమతి చేసుకుంటారు. దానిని దిగుమతి సుంకం పెంచారు. ఆ రకంగా ఇక్కడకు దిగుమతి అవుతున్న వాటి మీద సుంకాన్ని పెంచాలి. రైతులకు గిట్టుబాటు ధర వచ్చేలా ప్రయత్నం చెయ్యాలి.

ఆల్టర్నేటివ్ క్రాప్స్ తీసుకురావాలని అంటారు. వ్యవసాయ రంగంలో ఆహార ధాన్యాల కొరత ఉందంటారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేదని రైతులు ఇబ్బందులలో ఉన్నారు. ఆత్మహత్యలు కూడా చేసుకుంటున్న పరిస్థితులు చూస్తున్నాము. పంటల మార్పిడి కావాలంటారు. రెండు సంవత్సరాల క్రితం చూశాము. వరి పంటను కొనలేని పరిస్థితి ఉందని శాసన సభలో కూడా చెప్పాము. కేంద్రం ద్వారా ఎఫ్.సి.ఐ కానీ ఇక్కడ గల సివిల్ సప్లయిస్ కానీ కొనలేని పరిస్థితి, భారం మొయ్యలేని పరిస్థితి వచ్చింది. పంటల మార్పిడి విధానం మంచిదే. దానిని ఎట్లా చెయ్యాలి, ఏ రకమైన పంటలు వెయ్యాలి, ఏ రకమైన భూములు పంటల మార్పిడికి అనుకూలంగా ఉంటాయి అనేది గమనించాలి. సాయిల్ టెస్ట్ చెయ్యాలి. భూసార పరీక్షా కేంద్రాలను నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలి. ఎక్కడా లేవు. సరైన స్ట్రెంగ్త్‌లో అగ్రికల్చర్ అధికారులు, కింది అధికారులకు సరైన పద్ధతిలో నియామకాలు లేవు. ట్రెయినింగ్ క్లాసులు లేవు. విషయాలు చెప్పినా అర్థం చేసుకోలేని స్థితిలో ఉన్నారు. నిజామాబాదులో అంకాపూర్  గ్రామం ఉంది. అక్కడ రైతాంగం పండించే పంటలు చూస్తే తెలుస్తుంది. నీరు లేక ఇబ్బంది ఉంది. గ్రౌండ్ వాటర్ లేకపోయినా, మూడు పంటలు పండిస్తున్నారు. బ్రహ్మాండంగా ఆర్థికంగా లాభాలు పొందుతున్నారు. ఆ ఊరు భారతదేశంలో ఒక ఆదర్శగ్రామంగా తయారయింది. గతంలో మంత్రిగారికి చెప్పాను. అంకాపూర్ గ్రామంలోరైతులు ఏ రకంగా వ్యవసాయం చేస్తున్నారనేది వ్యవసాయాధికారులను అక్కడకు పంపి, నేర్చుకునేలా చేసి, మొత్తం రైతులు ఆ విధానాన్ని అవలంభించేట్లు, ఆ పద్ధతిలో లాభాలు పొందేట్లు వ్యవసాయ రంగాన్ని ముందుకు తీసుకుపోయేలా ప్రయత్నం చెయ్యాలి. ఒక వైపు రైతాంగం అనేక ఇబ్బందులలో ఉన్నారు. పొగాకు రైతులు ఆందోళన చేస్తున్నారు. పత్తి రైతుల ఆందోళన లేదు. పొగాకుకు కిలోకు రు. 2 లేదా రు. 3 పెంచమంటూ బజార్లలో ఆందోళన చేస్తే, వారిని అనేక రకాలుగా ఇబ్బంది పెడుతున్నారు. బ్యాంట్మింటన్ కోర్టులో బాల్ విసురుకున్నట్లు,  కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సమస్యఒకరి మీద ఒకరు తోసుకోకుండా, రైతుల సమస్యలను పరిష్కార చెయ్యాలి. పొగాకు రైతులు ఇబ్బంది పడుతున్నారు. రోడ్డు మీదకు వచ్చి ఆందోళన చేస్తున్న వారికి సహాయం అందించాలి. పంటలు కొని ఎవరికి ఇస్తారో కానీ, వారికి గిట్టుబాటు ధర ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

మ.12.00

ఇవ్వాళ మొక్కజొన్నలు పండిస్తున్నారు. మొక్కజొన్నలు పండించిన రైతులు అమ్మి మళ్లీ విత్తనాల కొరకు కొనాలంటే క్వింటాలు రు.500లు, 600 లు అవుతున్నాయి. ఈ రకమైన వ్యత్యాసం ఎక్కడ వస్తున్నది? ఎందుకు ఈ రకమైన తేడాలు వ స్తున్నాయి? ఈ రకమైన తేడాలు రావడానికి కారణాలు ఏమిటి? సరైన పద్ధతిలో ఉత్పత్తుల స్థాయి పెంచుకోవాలి. బాగా పండిస్తే ఎకరానికి 25, 20 క్వింటాల్స్ వస్తాయి. ఉత్పత్తులను రెట్టింపు స్థాయికి పెంచుకోకుండా, ఆ రకమైన వంగడాలను ప్రభుత్వం శాస్త్రీయ పద్ధతిలో శాస్త్ర వేత్తలు కనుగొని ఇవ్వాళ విత్తనాలు తయారు చేయకపోతే ఇంకా ఇబ్బందుల పాలయ్యే పరిస్థితులు ఉన్నాయి. రైతాంగం పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పిల్లలను పెంచలేకా, పెళ్లిళ్లు చేయలేక, చదివించుకోలేక అనేక అవస్థలు పడుతున్నారు.

కొంత మంది కొత్త పద్ధతులు అవలంభిస్తున్నారు. బాగా పైసలు సంపాదించుకున్న వారు అగ్రికల్చర్ ఇన్‌కమ్ అని ఇన్‌కమ్‌టాక్స్‌లో చూపిస్తున్నారు. అగ్రికల్చర్ ఇన్‌కమ్ అని ఇన్‌కమ్ టాక్స్‌లో చూపిస్తుంటే ఈ ప్రభుత్వం వారి ఆలోచన ఎలా ఉందంటే రైతులకు బాగా ఇన్‌కమ్ ఉందని రైతులకు ఇచ్చిన సబ్సిడీని రద్దు చేసుకునే పరిస్థితి. వెనుకకు తీసుకునే పరిస్థితి ఉంది. ఒక ఎకరంలో వరి పండించడానికి అయ్యే ఖర్చు రు.7210 లు. పొలంలో విత్తనం వేసిన దగ్గర నుంచి కోతకు వచ్చే వరకు అయ్యే ఖర్చు అంత అయితే దోమకాటు లేకుండా, వడగళ్ల వాన లేకపోతే ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉంటే మంచి పంట పండితే ఒక ఎకరానికి వచ్చే ఆదాయం రు.11,000 లు. అంటే ఖర్చులు పోను మిగిలేది రు.2800 లు. ఒక రైతుకు 5 లేక 10 ఎకరాలు కన్నా ఎక్కువ ఉండే వారు ఇప్పుడు లేరు. పెద్ద పెద్ద రైతులు అంతరించిపోయారు. పరిస్థితులు ఈ రకంగా ఉంటే అగ్రికల్చర్ ఇన్‌కమ్ ఎక్కడ నుంచి వస్తుంది? ఆ లెక్క ప్రకారం ఎంత వస్తుంది? ఈ విధంగా అగ్రికల్చర్ ఇన్‌కమ్ చూపించి రైతుల పొట్ట కొట్టే పరిస్థితులు ఎందుకు తెస్తున్నారు? ఈ విధంగా లెక్కలు ఎందుకు చూపిస్తున్నారు? దయచేసి గమనించవలసిన పరిస్థితులు ఉన్నాయి.

పి. వి. నరసింహారావు గారి ప్రభుత్వంలో ఒకటే సారి 5 వేల కోట్ల సబ్సిడీని తీసివేశారు. మన్‌మోహన్ సింగ్ గారు కేంద్ర ఆర్థిక మంత్రిగా ఉండి, రిజర్వ్ బ్యాంక్ గవర్నర్‌గా ఉండి ఈ లెక్కలు చూసిన తరువాత రైతుకు ఈ సబ్సిడీ ఇవ్వవద్దని 5 వేల కోట్ల రూపాయలు ఒకటే సారి ఉపసంహరించుకున్నారు. రు.220 లు ఉన్న కాంప్లెక్స్ బ్యాగ్ రు.450 లు అయింది. రు.110 లు ఉన్న యూరియా బ్యాగ్ రు.220 కి పెరిగింది. ఒక్కసారిగా డబుల్ పెరిగిపోయాయి. మొన్న కేంద్రంలో ప్రవేశపెట్టిన బడ్జెటులో యూరియాకు రు.10.00 లు, కాంప్లెక్స్ ఎరువులకు రు.12.00 లు పెంచితే బిజెపి వారు ఆందోళన చెందారు. కాంగ్రెస్ పార్టీ, కమ్యూనిస్టు పార్టీలు, తెలుగు దేశం వారు అందరూ ఆందోళన చెందుతున్నారని జస్వంత్ సింగ్ గారు ప్రధాన మంత్రి వాజ్‌పాయ్ గారిని అడిగితే పెంచిన ధరలు తగ్గించాలని ఆందోళన చెందుతున్నారని చెబితే వారు నీ అంతరాత్మకే వదిలిపెడుతున్నాను అన్నారు. జస్వంత్ సింగ్ గారి అంతరాత్మ చెప్పింది – నీవూ రైతు కుటుంబం నుంచి వచ్చిన వాడివే ధరలు తగ్గించమంటే జస్వంత్ సింగ్ గారు తగ్గించారు. ఆనాడు మన్‌మోహన్ సింగ్ గారి అంతరాత్మ చెప్పలేదు. పి.వి. నరసింహా రావు గారి అంతరాత్మ ఒక్కటే చెప్పింది. రైతుకు బాగా పైసలు వస్తున్నాయి. అగ్రికల్చర్ ఇన్‌కమ్ చూపిస్తున్నారు కాబట్టి డబుల్ పెంచారు. పెంచిన దానిలో ఒక్క పైసా కూడా తగ్గించలేదు. ఈ పద్ధతిలో ఇవ్వాళ వ్యవసాయం కుంటుపడే పరిస్థితిలో ఉంది. రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఎవరైనా, ఎక్కడైనా రైతు మీద ప్రేమ చూపించే వారు , కరణ చూపించే వారు కరవైపోయారని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

బి. టి కాటన్ వేసిన పత్తి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని పత్రికలలో వస్తున్నాయి. మంత్రి గారు కూడా బి. టి. కాటన్ కొత్తగా వచ్చిన వెరైటీ, రోగ నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని చెప్పారు. బి. టి కాటన్ విత్తనం ధర మిగతా వాటికంటే ఎక్కువ. ఎకరానికి రు.1500 నుంచి 1600 ల వరకు ఖర్చు పెట్టి విత్తనం వేశారు. మంచి వెరైటీ ఉంటుందని, క్వాలిటీ

ఉంటుందని, రోగ నిరోధక శక్తి గలదని చెబితే ఆ విత్తనం పెడితే అది గంగలో కలిసిపోయింది. ఎక్కడా కూడా 4, 5 క్వింటాల్స్‌కు మించి రాలేదు. కాయ పొడుగ్గా ఉండడం వల్ల, క్వాలిటీ తక్కువగా ఉండి ధర తక్కువ వచ్చింది. ఇలాంటి విత్తనాలు ఉత్పత్తి చేసే ఉత్పత్తి కేంద్రాలు, ప్రైవేటు సంస్థలు రైతులను మోసం చేస్తున్నాయి. రైతులను బజారులో వేస్తున్నారు. ఇలాంటి విత్తనాలు ఉత్పత్తి చేసే ప్రైవేటు సంస్థల పైన చర్యలు తీసుకోవాలి. రైతుకు సహాయం చేయడానికి, రైతుకు నష్ట పరిహారం ఇప్పించడానికి ప్రభుత్వం ముందుకు రావాలి. గతంలో ఎక్స్.ఎల్ పత్తి విషయంలో వరంగల్, కరీంనగర్ జిల్లాలో నష్టపోయిన రైతుకు మొట్టమొదటి సారిగా ఈ మంత్రి గారు వరంగల్ జిల్లాలో రు.2.20 కోట్లు వారికి నష్ట పరిహారం ఇప్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఎందుకంటే రాష్ట్ర చరిత్రలో వ్యవసాయ రంగంలో రైతుకు నష్టపరిహారం ఇప్పించిన ఘనత మన వ్యవసాయ శాఖ మంత్రిగారికే దక్కింది. కాని ఒక మాట మరచిపోయారు. కరీంనగర్ జిల్లా రైతులకు నష్టపరిహారం ఇప్పిస్తానని ఇదే హౌజ్‌లో చెప్పడం జరిగింది. హుజూరాబాద్‌కు అప్పుడు పెద్దిరెడ్డి గారు మంత్రి గా వున్నారు. ఇప్పుడు దామోదర రెడ్డి గారు మంత్రి గా వున్నారు. నా కాన్స్టిట్యూయెన్సీలో రైతులు ఎక్సెల్ పెట్టి నష్టపోయినందున ఆత్మహత్యలు చేసుకుంటున్నారని మేము ఇదే సభలో వారి దృష్టికి తీసుకొచ్చినప్పుడు పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇప్పిస్తానని చెప్పి మంత్రిగారు మరచిపోయారు. దానిని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. కరీంనగర్ జిల్లా రైతులకు సహాయం చేసినట్లయితే మంత్రిగారికి మంచి పేరు వస్తుందని చెప్పి నేను కోరుతున్నాను.

ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితులలో వ్యవసాయ రంగంలో మూడు రకాలు వున్నాయి. ఈ రాష్ట్రంలో కమాండ్ ఏరియాస్, నాన్ కమాండ్ ఏరియాస్ , శాశ్వతమైన కరవు ప్రాంతాలని మూడు రకాల పరిస్థితులలో వ్యవసాయాలు కొనసాగుతున్నాయి. ఈ మూడు రకాలైన పరిస్థితులు వ్య వసాయ రంగంలో వున్నందున దానికి అనువుగా పంటలు వేసి ఉత్పత్తులు తీసుకురావాలని ఆ రకంగా రాష్ట్రంలో వున్న రైతాంగాన్ని కాపాడడానికి ఆలోచన చేయవలసిన అవసరం వుందని నేను మనవి చేస్తున్నాను. మనం ఒకటే రకం వ్యవసాయం చేస్తున్నాము. దున్నపోతు ఈనిందీ అంటే గాటకి కట్టేయమన్నట్లుగా వుంది.
మ. 12.10

మొత్తం పంట మార్పిడి తీసుకురావాలని చెబుతారు. ఏ ప్రాంతాలలో ఏ పంటలు వేయాలో, ఏ పరిస్థితుల్లో, ఏ రకం భూములలో ఏ రకం పంట పండుతుందో , ఆ రకంగా గమనించి పంట మార్పిడి చేయవలసిన అవసరం వుందని తెలియజేస్తున్నాను. ఈనాడు శాశ్వత కరువు జిల్లాలైన అనంతపురం, మహబూబ్‌నగర్ జిల్లాలలోని మెట్ట ప్రాంతాలలో చూసినట్లయితే రైతాంగం ఎంతో అధ్వాన్న పరిస్థితిలో వున్నారు. అక్కడ భయంకరమైన పరిస్థితులున్నాయి. ఆ ప్రాంతాలలో డ్రిప్ యిరిగేషన్ ద్వారా, లేదా మరొక పద్ధతిలో ఆరుతడి పంట వేసుకొనే విధానంలోనే పంట మార్పిడి తీసుకువచ్చి , రైతులకు యిబ్బంది లేకుండా, లాభం చేకూరే విధంగా చేయవలసిన అవసరం వుంది. వివిధరకాలైన సమావేశాలను ఏర్పాటు చేసి , రైతులందరిని యిన్వాల్వ్‌చేసి , రైతుల అనుభవాలను గూడా పరిగణనలోనికి తీసుకొని , శాస్త్రవేత్తలతో భూపరీక్షలు చేయించి , నీరు తక్కువ వున్నా పంట పండే విధంగా, రైతులకు లాభం కలిగే విధంగా ఆలోచన చేయవలసిన అవసరం వుంది. మా దగ్గర కొన్ని మెట్టప్రాంతాలు వున్నాయి. అక్కడ నీరు కూడా అందుబాటులో వుంది. కొన్ని రకాల పంటలు, మామిడితోటలు, యితర తోటలు అక్కడ పెంచవలసిన అవసరం వుంది. అక్కడ ఎక్కువగా మామిడి తోటలు పెడుతున్నాము. అక్కడి నుండి మామిడికాయలు ఎక్స్‌పోర్ట్ అయ్యే పరిస్థితిని తీసుకురావాలి. మంచి క్వాలిటీ కాయలను పండించాలి. మామిడికి మంచి ధర వచ్చే పరిస్థితి, ఎక్స్‌పోర్ట్ చేసే పరిస్థితులను కల్పించాలి. అక్కడ మామిడి తోటలు విపరీతంగా పెంచుకుంటున్నారు. వీటిని ప్రభుత్వ పక్షాన కూడా ఎంకరేజ్ చేయవలసిన అవసరం వుంది. పంటలమార్పిడి విధానం పాటించవలసిందిగా ప్రభుత్వం యిచ్చిన సలహాను పురస్కరించుకొని రైతులు బొప్పాయి పంట పెట్టారు. గత సంవత్సరం క్వింటాల్ ధర రు. 3000 కాగా ఈ సంవత్సరం రు. 300 కూడా క్వింటాల్‌కు రాని పరిస్థితి వుంది. బొప్పాయి రైతులను ప్రభుత్వం ఆదుకోవలసి వుంది. రైతుల పరిస్థితి ఎలా వుందంటే, ఏ పంటవల్ల అయినా లభం వుందంటే అందరూ అదే పంట వేస్తారు. 'గొర్రెలన్నీ ఒకే బావిలో పడతాయి' అన్న సామెతలాగా పరిస్థితి వుంది. పసుపు వేస్తే రేటు బాగా వుంటుందంటే

అందరూ పసుపు వేస్తారు. బొప్పాయి వల్ల లాభం వుందంటే అందరూ బొప్పాయి వేస్తారు. రేటు రాకపోతే తోటలు నరికి వేస్తారు. అటువంటి నిర్ణయం రైతులు తీసుకోకుండా, రైతుల మనోభావాలు దెబ్బతినకుండా బొప్పాయి రైతులను ఆదుకోవలసిందిగా కోరుతున్నాను. టమేటో పండించే రైతు పరిస్థితిని చూసినట్లయితే మార్కెట్‌లో కిలో ధర ఒక్క రూపాయి మాత్రమే వుంది. ఆ ధర టమేటో రైతులకు ఎంతవరకు గిట్టుబాటు అవుతుంది? మార్కెట్‌లో కిలో ధర రూపాయి కూడా లేదు. హైదరాబాదు లోని ఫైవ్ స్టార్ హోటల్స్‌లో టమేటో సూప్ రు. 25 అంతకంటే ఎక్కువ వుంది. ఇంత వ్యత్యాసమా? పండించిన రైతుకు కిలోకి రూపాయి కూడా రాదు. వారు రోడ్డు మీద పారబోస్తున్నారు. సూప్ చేసిన వారికి కప్పుకు రు. 25 వస్తోంది. వరికి ధర వుండదు. సూప్ అంటే గంజి. కప్పు సూప్ రు. 30 నుండి రు. 40 వరకు వుంటోంది. గంజి లాంటి సూప్ అమ్మే వారికి రు. 40 వస్తూ వుంటే బియ్యం పండించే రైతుకు గిట్టుబాటు ధర లేదు. వారు పురుగుమందులు త్రాగి చనిపోతున్నారు. ఈ పరిస్థితి నుండి వ్యవసాయరంగాన్ని ఎలా కాపడగలరో ఆలోచించవలసిన అవసరం వుంది. మక్కలు పండిస్తే క్వింటాల్ రు. 500 కి కూడా కొనడం లేదు. అదే కిలో మక్కలను పది ప్యాకెట్స్ చేసి , పాప్‌కార్న్ అని అమ్ముతే రు. 100 వస్తోంది. రైతుకు కిలోకి రు.5 కూడా రావడం లేదు. వ్యవసాయ ఉత్పత్తులతో యిండస్ట్రీ పెట్టి తెలివైన వారు లాభాలను ఆర్జిస్తున్నారు. రోజుకు పిల్ల జెల్లతో సహా 16 గంటలు కష్టించే రైతుకు ఎకరానికి రు. 2000, రు.3000 కూడా లాభం వచ్చే పరిస్థితి లేదు. అటువంటి హీన పరిస్థితుల్లో రైతు వుంటే, పండించిన పంటకు మారు బేరం చేసే వారు మేడ మీద మేడ కడుతున్నారు. ఇలాంటివన్నీ ప్రభుత్వం చూస్తూ వూరుకుంటే ప్రజాస్వామ్యం సమతూకంలో ఎలావుంటుంది? మన దేశం రైతు దేశం ఎలా అవుతుంది? రైతు ఏవిధంగా దేశానికి వెన్నెముక కాగలడు? ఒకసారి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. వ్యవసాయాన్ని కూడా యిండస్ట్రీగా గుర్తించాలి. వ్యవసాయోత్పత్తులకు ఏవిధంగా గిరాకీ వుందో, ఏవిధరగా ఎక్స్‌పోర్ట్ చేసే పరిస్థితులు వున్నాయో వాటన్నింటిని ఉపయోగించి వ్యవసాయ రంగాన్ని ముందుకు తీసుకురావలసిన అవసరం వుంది.

వన మూలికలను పండించాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రపంచం మొత్తం మీద వనమూలికల మార్కెట్ 6100 కోట్ల డాలర్స్ కాగా, అందులో మనదేశం వాటా 100 కోట్ల డాలర్లు కూడా లేదు. ఇటువంటి పరిస్థితుల్లో మనం కొనసాగు.తున్నాము. చైనా దేశంలో వ్యవసాయ రంగంలో అనేక మార్పులు తెచ్చి, శాస్త్రీయ పద్ధతుల్లో ముందుకుపోతూ వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహిస్తున్నారు. అక్కడ వనమూలికల ద్వారా రు. 600 కోట్ల డాలర్ల మార్కెట్ సాధించి ముందుకు దూసుకుపోతున్నారు. మన వాటా ప్రపంచ మార్కెట్‌లో 0.02 శాతంమాత్రమే. ఈ పరిస్థితుల్లో ఏవిధమైన వనమూలికలను, ఔషధ మొక్కలను పెంచగలము? ఒకసారి గత చరిత్రను చూసినట్లయితే , ప్రపంచంలో మిగతా దేశాల వారికి వనమూలికలు, ఔషధ మొక్కలను గురించి తెలియని కాలంలో , భారతదేశంలోని ఋషులు తపస్సు చేసి , అడవుల్లో శోధించి, ఏఔషధ మొక్క ప్రజలకు ఏవిధంగా ఉపయోగపడుతుందనేది పరిశీలించి, తమ అపారమైన విజ్ఞానాన్ని జాతికి అందించారు. ఆయా ఔషధ మొక్కలను ఇళ్ల పెరడులో తెచ్చిపెట్టారు. ఋషులు వేల సంవత్సరాల క్రితమే ఆ మొక్కల ద్వారా ప్రజలకు మేలు చేకూరుతుందనే వుద్దేశంతో చేశారు. కానీ నేటి వారికి గత సంస్కృతి పనికి రాదు. లేటెస్ట్ యిన్‌ఫర్మేన్ టెక్నాలజీతో ముందుకు పోవాలంటున్నాము. గత పరిజ్ఞానాన్ని నేడున్న పరిజ్ఞానంతో జోడించి సమాజాన్ని ముందుకు తీసుకుపోవాలి. ఆ రకంగా ఔషధ మొక్కలను పెంచడంలో రైతుకు తోడ్పాటును యిచ్చి, ప్రపంచ మార్కెట్‌లో మన వాటాను పెంచవలసిందిగా కోరుతున్నాను.

రోడ్లకు యిరువైపులా చెట్లు పెంచడం చూస్తున్నాము. వంద సంవత్సరాల క్రితమే రోడ్లకు యిరువైపులా చెట్లు పెట్టారు. రేల, మామిడి, వేప, నేరేడు మొదలైన చె ట్లు గతంలో పెట్టేవారు. కావలసిన నీడనివ్వడమే కాకుండా ఆ చెట్లు ప్రజలకు ఉపయోగపడేవి. ఇప్పుడు వేసే చెట్లు నీడను యివ్వడం లేదు. చెట్టు కొట్టినా ఒక్క కర్రపేడు పనికి రాదు. చైనాకు వెళ్లి అక్కడి వ్యవసాయ పరిస్థితులను గమనించి రమ్మని ప్రభుత్వం ఎంఎల్ఏలనందరినీ అక్కడికి పంపింది. అక్కడ రోడ్లకు యిరుప్రక్కలా చెట్లు ఎంతో బ్ర హ్మాండంగా వున్నాయి. చక్కటి నీడనిస్తున్నాయి. ఎంతో బ్రహ్మాండంగా పెంచుతున్నారు. వీటన్నింటిని గమనించకుండా యిక్కడ చేస్తున్నారు. వ్యవసాయ రంగం పరిస్థితి 'మూలిగే నక్కపై తాడిపండు పడినట్లుగా' వుంది. దీని

గురించి అడిగే నాథుడు లేడు. వారు సంఘటితంగా పోరాటం చేసి ' చలో అసెంబ్లీ' అనరు. వారు ఆ రకంగా వెడితే నారుకు నీరు కట్టేవారు లేక నిలువునా ఎండిపోతుంది. ఎద్దులకు మేత వేసి, నీరు పెట్టే వారు లేక నిలువునా చనిపోతుంది. అటువంటి పరిస్థితుల్లో వ్యవసాయ రంగం వుంది. దయచేసి వ్యవసాయ రంగాన్ని, వ్యవసాయదారులను కాపాడండి. మన రాష్ట్రంలోని 6 లేక 7 కోట్ల జనాభాలో ఉద్యోగులు కేవలం 12 లక్షల మంది మాత్రమే వున్నారు.

మ. 12.20

12 లక్షల పైచిలుకు ఉద్యోగస్తులు క్రింది స్థాయి నుండి పై స్థాయి వరకు మన రాష్ట్రంలో ఉన్నారు. దాదాపు ఏడు కోట్ల పైన జనాభా వ్యవసాయ రంగం మీద ఆధారపడి జీవిస్తున్నారు. ఇంత పెద్ద ఇండస్ట్రీ ఇన్ని కోట్ల మందికి జీవితాధారం కలిగించే వ్యవసాయ రంగాన్ని సరైన పద్ధతిలో ముందుకు తీసుకు వెళ్లకపోతే, ప్రోత్సాహం ఇవ్వకపోతే, వారిని ఆదుకోక పోతే వ్యవసాయదారులందరూ మనకు ఎందుకు వచ్చింది, మనం వ్యవసాయం చేయవద్దు అనే ఆలోచన ఏ రాత్రైనా వారికి కలలోకి వస్తే, వ్యవసాయం చేయడం బందు పెడితే, మన అందరి పరిస్థితి ఎలా ఉంటుందో ఒకసారి ఆలోచన చేయండి. వారంతా అసెంబ్లీ మీదకు, సెక్రటేరియేట్ మీదకు వచ్చి పడతారు. అప్పుడు మనం కూడా వుండము. ఈ పరిస్థితి రాకుండా కాపాడవలసిన అవసరం వుంది. వ్యవసాయదారులకు అన్ని రకాలుగా సహాయసహకారాలు అందించవలసిన అవసరం వుంది.

ఈనాడు రైతులు ఎన్నో ఇబ్బందులలో వున్నారు. వారిని దేవుడు కూడా కనికరించడం లేదు. బావులలో చారెడు నీళ్ల వుంటే తీసుకొని ఎకరమో, అర ఎకరమో పంట వేసుకుంటే ప్రకృతి కన్నెర్ర చేసింది. రెండు మూడు రోజుల నుంచి వడగళ్ల వాన పడి వేసిన పంట అంతా రైతులు నష్టపోయారు. దీనిని టి.వీలలో కూడా చూపిస్తున్నారు. నల్గొండ జిల్లాలో రెండు, మూడు కిలోల బరువు వున్న వడగళ్లు పడి రెండు అడుగుల లోతుకు గుంటలు పడుతున్నాయి. నేను రాత్రి మా స్వంత ఇంటి నుండి బయలుదేరి వచ్చాను. పరిస్థితి కళ్లారా చూశాను. ఇళ్ల మీద పడి ఇళ్లు కూలి పోతున్నాయి. పొలాలలో పడి పంటలు నాశనం అవుతున్నాయి. మామిడి కాయలు రాలిపోతున్నాయి. ఇటువంటి పరిస్థితుల నుండి రైతులను కాపాడాలని వడగళ్ల వాన వల్ల ఇబ్బందుల పాలవుతున్న వారిని ఆదుకోవాలని కోరుతున్నాను. సర్వే చేసి, రిపోర్టులు తెప్పించుకొని నష్టపోయిన రైతాంగానికి తక్షణ సహాయం అందించాలని కోరుతున్నాను. అక్కడి రైతులు వలసలు పోకుండా రైతు కూలీలుగా మారకుండా ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితుల నుండి కాపాడవలసిన అవసరం వుంది. ఎక్కడైనా ఏదైనా ప్రమాదాలు జరిగినప్పుడు ఆ కుటుంబం దగ్గరకు ముఖ్యమంత్రి గారు, మంత్రిగారు వెళ్తారు. తాత్కాలికంగా పదివేలో, ఇరవై వేలో ఆర్థిక సహాయం ప్రకటిస్తారు. రైతుల పొలాలలో వడగళ్లు పడి ఇళ్లు, పొలాలు నష్టపోయిన వారికి గొర్రెలు, మేకలు, పశువులు దీని వల్ల కోల్పోయిన వారికి ఇటువంటి పరిస్థితులలో ఆదుకోవడానికి 5 వేలో, 10 వేలో ఎక్స్‌గ్రేషియాగా చెల్లించవలసిన అవసరం వుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

పంటల భీమా పథకం అంటారు. భీమా పథకం గురించి పుస్తకాలలో చెప్పారు. కరవుకాటకాలు వచ్చినప్పుడు, తుఫాను వచ్చినప్పుడు విపత్కర పరిస్థితులు వచ్చినప్పుడు ఈ బీమా పథకం వర్తిస్తుందని చెప్పారు. ఈ సంవత్సరం రాష్ట్రమంతటా కరవు వుంది. గత సంవత్సరం కూడా వుంది. ప్రభుత్వమే రాష్ట్రమంతటా కరవు వుందని ప్రకటించింది. పంటల భీమా పథకం వర్తింపచేయాలంటే, ఎం .ఆర్.ఓ సర్టిఫికేట్ ఇస్తే అగ్రికల్చర్ ఆఫీసర్స్ దానిని రికమండ్ చేస్తేనే బీమా పథకం వర్తిస్తుందని అన్నారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ వారు ఇచ్చిన సర్వే రిపోర్ట్స్‌ను ఆధారంగా చేసుకొని ఇన్సూరెన్సు ఇస్తామని ఇన్సూరెన్సు కంపెనీ వారు చెబుతున్నారు . విచిత్రమైన పరిస్థితులు వున్నాయి. ఎం .ఆర్.ఓ సర్టిఫికేటు ఇచ్చినప్పుడు అగ్రికల్చర్ ఆఫీసర్స్ సర్టిఫై చేయగానే భీమా పథకం వర్తించేలా చర్యలు తీసుకోవాలి.

భీమా పథకం వల్ల రైతులకు లాభం కంటే నష్టమే ఎక్కువ జరుగుతుంది. ఇన్సూరెన్స్ కంపెనీ వారికి ఏమి వివరాలు కావాలో ఆ వివరాలు ప్రభుత్వం వారు పంపడానికి చర్యలు తీసుకోవాలి. సహకార పరపతి సంఘాలు ఏవైతే వున్నాయో, అవి

నాలుగైదు గ్రామాలకు కలిపి వున్నాయి. 80 శాతం రైతులు పంట పూర్తిగా పోయినప్పుడు , అగ్రికల్చర్ ఆఫీసర్స్, ఎం .ఆర్.ఒలు దానిని ధృవీకరించినప్పుడు వెంటనే ఇన్సూరెన్స్ డబ్బు రైతులకు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. సర్వే నెంబరు వారీగా ఇన్సూరెన్స్ పాలసీని అమలు చేయవలసిన అవసరం వుంది. మండలాన్ని ఒక యూనిట్‌గా తీసుకుంటున్నారు, ఇది సరైన పద్ధతి కాదు. భర్త రెండు లక్షలకు ఇన్సూరెన్స్ చేసి అతను చనిపోతే అతని భార్య వెళ్లి నా భర్త చనిపోయాడు ఇన్సూరెన్సు ఇప్పించమని దరఖాస్తు పెడితే, వెంటనే పైసలు ఇస్తారు. నీ భర్తే కాదు, ఇంకో 80 మంది భర్తలు చనిపోయిన తరువాత అందరికీ కలిపి ఇన్సూరెన్సు ఇస్తాము అని చెప్పరు కదా. ఇదీ అలాంటిదే. అసలే ఇబ్బందులు పడుతున్న రైతాంగానికి ఇన్సూరెన్సు పేరు చెప్పి, పాలసీలు తీయించి ఇంకా మోసము చేసి వారు దివాళా తీసే పరిస్థితి కల్పిస్తున్నారు. ఆ పరిస్థితి నుండి రైతులను కాపాడవలసిన అవసరం వుంది. గత పది సంవత్సరాల నుండి ఇన్సూరెన్సు రైతుల వద్ద నుండి వసూలు చేస్తున్నారు. దాని వల్ల ఎక్కడా కూడా రైతు లాభ పడలేదు. లాభం జరగాలి, దీనివల్ల రైతులు ఇబ్బందులు పడకూడదు అంటే ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవాలి. పంటలలో మార్పిడి విధానం రావాలి. ఎక్స్‌పోర్ట్ క్వాలిటీ తీసుకోవాలంటే మంచి విత్తనం వేయాలి.

మత్స్య పరిశ్రమ శాఖ వుంది. మంచి నీళ్ల రొయ్యల పెంపకం నెల్లూరు, ఉత్తర కోస్తా, ఆంధ్రాలో వేసి మంచి ఫలితం పొందుతున్నారు. చాలా లాభాలు గడిస్తున్నారు. ఈ మంచి నీళ్ల రొయ్యల పెంపకాన్ని రాష్ట్రమంతటా విస్తరింప చేయడానికి నీళ్ల వసతి వున్న ప్రాంతాలలో దీనిని విస్తరింప చేయాలని కోరుతున్నాను. ఉత్తర తెలంగాణా జిల్లాలలో, ఎస్.ఆర్.ఎస్.పి ప్రాజెక్టు వున్న కరీంనగర్, వరంగల్, నిజామాబాద్, అదిలాబాద్ జిల్లాలలో మంచి నీటి సౌలభ్యం వున్న జిల్లాలలో కూడా మంచి నీటి రొయ్యల పెంపకాన్ని ప్రోత్సహించవలసిన అవసరం వుంది. పంటల మార్పిడికి రైతులను ప్రోత్సహించవలసిన అవసరం వుంది. ఆ రకంగా చర్యలు తీసుకుంటే రైతుకి తప్పకుండా ఎకరానికి రు.50 వేల వరకు ఆదాయం వస్తుంది. వరి పంట మొక్కజొన్న పంట, ప్రత్తి పంట వేసి నష్టపోయి అవమానాల పాలై ఆత్మహత్యలు చేసుకునే రైతులను కాపాడడానికి అవకాశం వుంటుంది. పంట మార్పిడి విధానం వల్ల రైతు నష్టపోడు. ఎక్కడైతే నీళ్ల వసతులు వున్నాయో, ఇంతకు ముందు నేను చెప్పినట్లు మూడు రకాల వ్యవసాయ భూములు వున్నాయో, వాటిని మూడు ప్రాంతాలుగా విభజించి ఆ ప్రాంతాలలో ఏ రకమైన పంట వేస్తే ఎక్కవ ఆదాయం వస్తుందో, పరిశీలించి దానికి తగు విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. మంచినీటి రొయ్యల సీడ్ ఉత్పత్తిని పెంచి దానిని పండించడానికి రైతులకు ట్రైనింగ్ ఇప్పించి అది సాగు చేసుకునే విధంగా రైతులను ప్రోత్సహించాలని కోరుకుంటున్నాను. ఉత్తర ఆంధ్రాలో రొయ్యలు సాగుచేస్తున్నారు. ఉత్తర ఆంధ్రా ఏరియాలకు తెలంగాణా ప్రాంత రైతులను తీసుకు వెళ్లి అక్కడ ట్రైనింగ్ ఇప్పించి వారిని ప్రోత్సహించవలసిన అవసరం వుంది. ఆ రకంగా పంటల మార్పిడికి శ్రీకారం చుట్టవలసిన అవసరం వుంది. గ్రామీణ ప్రాంతాలలో మంచినీటి చెరువులలో రైతులు పండించిన రొయ్యలను ఎక్స్‌పోర్టు చేసినందు వల్ల డాలర్స్ వచ్చి విదేశీ మారక ద్రవ్యం రావడమే కాకుండా రైతులు ఎంతో ఆర్థికాభివృద్ధి చెందే అవకాశాలు వున్నాయి. పౌల్ట్రీ రైతులు చాలా ఇబ్బందులలో వున్నారు. గత నాలుగైదు సంవత్సరాల నుండి రాష్ట్రంలో వేలాది మంది పౌల్ట్రీ ఫారమ్స్ పెట్టుకొని అనేక ఇబ్బందుల పాలవుతున్నారు. కోళ్లకు దాణా లేదు. దాణా ధర పెరిగి పోవడం వల్ల, ఉత్పత్తి అయిన కోడిగుడ్డుకు ధర లేకుండా పోవడం వల్ల, మాంసం ధర కూడా పడిపోవడం వల్ల అనేక ఇబ్బందుల పాలవుతున్నారు. ప్రభుత్వం పౌల్ట్రీ పరిశ్రమను ఆదుకోవలసిన అవసరం వుంది. వారికి అన్ని రకాల వసతులు కల్పించవలసిన అవసరం వుంది. ఆ రకంగా వసతులు కల్పించనట్లయితే వారు బజారున పడే పరిస్థితి వస్తుంది. చివరకు, కోడిగుడ్లను కూడా దిగుమతి చేసుకునే పరిస్థితి వస్తుంది. కోళ్ల దాణా మీద సేల్స్‌టాక్స్ ఉపసంహరించుకోవాలి. సేల్స్‌టాక్స్ వేయడం సరైన పద్ధతి కాదు. ఈ సంవత్సరం తీవ్రమైన కరవుపరిస్థితులు వున్నాయి. జొన్న, మొక్కజొన్నలు కాని సోయా కేకులు కాని కొరత ఏర్పడడం వల్ల దాణా దొరకడం లేదు. దీనికి ప్రత్యామ్నాయంగా రాష్ట్రప్రభుత్వం కేంద్రప్రభుత్వం ద్వారా గోధుమలను తెప్పించి ఇక్కడ ఇప్పించవలసిన అవసరం వుంది. కోళ్ల పరిశ్రమను ఆదుకోవలసిన అవసరం వుంది. ఇటువంటి పరిస్థితులలో వీరిని కాపాడకపోతే వారందరూ రోడ్డున పడే పరిస్థితి వస్తుంది.

కోఆపరేటివ్ వారు లోన్స్ ఇస్తున్నారు. కోఆపరేటివ్ రంగంలో బ్రహ్మాండంగా మనం ఉత్పత్తులను చేస్తున్నాము. నాబార్డ్ కోఆపరేటీవ్ వ్యవస్థ రైతుకు వున్న ఏకైక సహకార పరపతి వ్యవస్థ. ఇవాళ ఈ కోఆపరేటివ్ వ్యవస్థను మొత్తం దివాళా తీసే పరిస్థితి తెస్తున్నారు. బ్యాంకులను ఒక సెక్షన్ క్రిందకు తీసుకు వస్తున్నారు.

మ.12.30

ఆ సెక్షను కిందకు వారిని తోసేసి, మేము ఋణాలు ఇవ్వలేమని అంటున్నారు. ఎందుకు ఇవ్వలేమంటున్నారు? ఈవేళ కోఆపరేటివ్ బ్యాంక్సు విషయంలో గత నాలుగైదు సంవత్సరాల క్రితం జగదీష్ కపూర్ కమిటీ చేసిన సూచనలను, సలహాలను ఏ మేరకు అమలు చేస్తున్నారు? ఈ సూచనలను పట్టించుకోకుండా రెండంచెల వ్యవస్థను కోఆపరేటవ్ బ్యాంక్సు సెక్టారులో అమలు చేయకుండా ఈ కోఆపరేటివ్ వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారు.

అధ్యక్షా, వడ్డీ విషయానికి వస్తే, బెంజి కారు వంటి విలాస వస్తువులను కొనుక్కునే వారికి బ్యాంకులు 5 లేక 6 శాతానికి ఋణాలు ఇస్తామని అంటున్నారు. కాని రైతులు ఏ ట్రాక్టరో కొనుక్కోవాలనుకుంటే కోఆపరేటివ్ బ్యాంక్సుకు దరఖాస్తు చేసుకుంటే వారు 12 శాతం వడ్డీకి ఋణాల నిస్తున్నారు. ఇంత వ్యత్యాసమా? ఇంత అన్యాయమా? ఈ విధంగా రైతులను దోచుకుంటే రైతు రోడ్డున పడడా? కాబట్టి, కోఆపరేటివ్ వ్యవస్థలో లోపాలను గురించి ఆలోచించాలి. నాబార్డు 5 శాతం వడ్డీకి ఆప్కాబ్‌కు లోన్సు ఇస్తున్నారు. ఆ ఆప్కాబ్ డిసిసిబిలకు 7 శాతానికి ఇస్తున్నారు. వారు సొసైటీ లకు 9 శాతానికిస్తే వారు రైతుకు 12 శాతానికి ఇస్తున్నారు. నాలుగంచెల దళారీ వ్యవస్థ అవసరమా? జగదీష్ కపూర్ కమిటీ సూచించిన రెండంచెల విధానాన్ని అమలు చేసి నేరుగా ఆప్కాబ్ నుంచి ఋణాలిచ్చేలా చూడాలి. ఒక్కొక్క మండలానికి 4 నుంచి 10 వరకూ సహకార సంఘాలున్నాయి. అది అవసరమా? మండలానికి ఒక్క పరపతి సంఘం తీసుకురండి. నేరుగా ఆప్కాబ్ నుంచి లోన్స్ ఇప్పించండి. అక్కడ నుంచి 5 శాతం లోన్సు తీసుకుని రైతులకు 8 లేక 9 శాతానికి అప్పు ఇవ్వండి. దానివల్ల రైతులకు 4 శాతం భారం తగ్గుతుంది. రైతులను ఆదుకున్న పరిస్థితి వస్తుంది. ఆ రకంగా ప్రయత్నం చేయాలి.

ఈవేళ డిసిసిబిలు దివాళా తీశాయి. వాటిని ఆప్కాబ్‌లో విలీనం చేయాలి. వాటిని ఇట్లాగే కొనసాగిస్తూ రాజకీయ అవసరాలు తీర్చుకుంటూ, కార్యకర్తలను ఆ పదవులలో నింపడానికి పోస్టులను క్రియేట్ చేయడం వంటివి రైతులపై భారం మోపడమే. నాబార్డు 5 శాతానికి ఇస్తున్న ఋణం రైతు వద్దకు వచ్చేసరికి 12 శాతం అవుతోంది. రైతుపై ఎందుకింత కోపం? కోఆపరేటివ్ బ్యాంకుల వారికి రైతులపై ఇందుకింత ఆగ్రహం? నిన్న నా నియోజకవర్గంలో ఒక ఇంటికి పోయి, తాళం పెడితే, అతడు ఎండ్రిన్ తాగి చనిపోయాడు. కావాలంటే న్యూస్ పేపర్సు చూడండి. ఇంత అన్యాయమైన పరిస్థితులుంటే ఎలా? నాబార్డు నుండి వచ్చే ఋణాలను రైతుకు 7 నుంచి 8 శాతానికి ఇవ్వండి. మీరు వ్యాపారం చేసినందుకు 2 లేక 3 శాతం తీసుకుంటే తీసుకోండి. కాని దానిని 12 శాతం చేసి రైతాంగం మీద ఆ భారం తోసేసి, కట్టమంటే, రైతు కోలుకోలేని పరిస్థితి అని మనవి చేస్తున్నాను.

మన కోఆపరేటివ్ సొసైటీలన్నీ దివాళా తీశాయని ప్రభుత్వం నివేదిక ఇచ్చింది. సెక్షను 51 కింద రైతులకు ఋణాలిచ్చే పరిస్థితి లేదన్నారు. కాని మా వద్ద ముల్కనూరు కోఆపరే టివ్ బ్యాంకు గాని, గట్టు దుద్దలపల్లి కోఆపరేటివ్ బ్యాంకు గాని బ్రహ్మాండమైన పరిస్థితిలో ఉండి, లాభాలలో నడుస్తున్నాయి. అన్ని కోఆపరేటివ్ బ్యాంక్సులో రాజకీయాలకు అతీతంగా,

అవసరం లేకుండా పోటీ చేసే వారికి సభ్యత్వం ఇవ్వకుండా రైతులకే ఇచ్చి, ఋణాలు తీసుకున్న రైతులకు సభ్యత్వం ఇచ్చి, జ్ఞానం ఉన్న వాళ్లను సభ్యులుగా చేర్చాలి.

రైతులు పంటలు వేస్తున్నాడు. మార్కెట్‌కు తీసుకువెడితే దళారులు, రైసు మిల్లర్లు అనేక ఇబ్బందుల పాలు చేస్తున్నారు. కాని ముల్కనూరు, గట్టు దుద్దలపల్లి ప్రాంతాలలో రైతు పండించిన పంటను కోఆపరేటివ్ సొసైటీల వారే కొంటున్నారు. వాళ్లే మిల్లింగ్ చేస్తున్నారు. వాళ్లే అమ్ముతున్నారు. ఆ విధంగా అనేక లాభాలు తెచ్చి, దేశంలోనే బెస్ట్ కోఆపరేటివ్ సొసైటీగా నిలిచి, రూ.100 కోట్లతో నడుపుతున్నారు. కాని మనవి దివాళా తీస్తున్నాయి. వాటిని కాపాడటానికి కేంద్ర ప్రభుత్వం 802 వేల కోట్లు కోఆపరేటివ్ సొసైటీలను నడపడానికి ఇచ్చారు. మన రాష్ట్రానికి రూ.835 కోట్లు కోఆపరేటివ్ బ్యాంక్సు నడపడానికి ఇస్తే, స్టేట్ గవర్నమెంటు అజమాయిషీ చేస్తున్నారు కాబట్టి దానిలో 40 శాతం ఇవ్వాలని వాళ్లు రాష్ట్ర ప్రభుత్వం మీద వేశారు. వాణిజ్య బ్యాంకులు దివాళా తీయకుండా, సక్రమంగా ఉండటానికి రూ.25 వేల కోట్లు ఇచ్చారు. వారు నడిపిస్తున్నారు. కాని మన వాణిజ్య బ్యాంకులలో క్రాప్ లోన్సు రూ.25 వేలు ఇస్తే, మన కోఆపరేటివ్ బ్యాంక్సు రూ.12 వేలు మాత్రమే ఇస్తున్నారు. ఇన్ని రకాలైన వ్యత్యాసాలుంటే ఎట్లా? అది వాణిజ్య సంస్థ కాదు. లాభాలతో పనిచేసేది కాదు. రైతులకు సేవ చేసే సహకార సంస్థ. దీనిని కాపాడవలసిన అవసరం ఉంది. రైతులకు అన్ని రకాల ఋణాలు ఇవ్వడానికి అన్ని సేవలు చేయడానికి సేవాభావంతో వచ్చిన సంస్థ ఇది. 107 సంవత్సరాల క్రితం ఏర్పడిన సహకారోద్యమ సంస్థ ఇది. ఇటువంటి వ్యవస్థలో అనేక దేశాలు ముందుకు పోతున్నాయి. ఇజ్రాయిల్, జపాన్, జర్మనీ వంటి అభివృద్ధి చెందిన దేశాలు సహకారం రంగంతో ముందుకు పోతూ వుంటే, మన వద్ద ఈ వ్యవస్థ ఛిన్నాభిన్నం అయిపోయి, క్లోజ్ అయ్యే పరిస్థితికి వచ్చి, ఎవరికీ సహకారం అందించలేని బ్యాంకు వ్యవస్థగా కొనసాగుతోంది. దీనిని కాపాడుకోవలసిన అవసరం ఉంది. జగదీష్ కపూర్ కమిటీ సిఫార్సులను అమలు చేసి, రెండంచెల విధానాన్ని తీసుకురావాలని కోరుతున్నాను. దీనిలో ఏదైనా ఇబ్బంది ఉందా? నాలుగంచెల విధానం రైతులను ముంచడానికే ఉన్నందున అటువంటి ఇబ్బందికర పరిస్థితులను విరమించుకుని ముందుకు పోవాల్సిన అవసరం ఉంది.

గత సంవత్సరం రైతులకు మూడున్నర శాతం రిబేటు ఇచ్చాము. ఆ విధంగా ఇచ్చినందుకు సంతోషంగా ప్రభుత్వాన్ని అభినందించారు. లోన్సు కట్టారు. అయితే ఇప్పటికి కూడా ఆ మూడున్నర శాతం రిబేటు రైతుల పేర జమ కాలేదు. మధ్యలో విడుదల చేశామని అంటున్నారు. సంవత్సరం తర్వాత తీసుకున్న లోన్సు మళ్లీ కట్టేరు. కాబట్టి వెంటనే రైతుల ఖాతాలో దానిని జమ చేయాలని కోరుతున్నాను. ఈ విధంగా జాప్యం జరిగితే రైతుల తరపున అడిగే పరిస్థితి లేదు. ఈ సంవత్సరం కరువు విలయతాండవం చేయడం వల్ల ఊళ్లకు ఊళ్లు ఖాళీ చేసి, వలసలు పోతున్నారు. కాబట్టి రైతాంగానికి 5 శాతం రిబేటు ఇవ్వవలసిన అవసరం ఉంది. వడ్డీ మాఫీ చేయడానికి ప్రయత్నం చేయాలి. ముందు లోను కట్టండి, తర్వాత చూద్దాం అనకుండా ముందే రిబేటు శాతాన్ని తగ్గించి లోన్సును తీసుకునే పరిస్థితి రావాలి.

గత సంవత్సరం రైతులకు మూడున్నర శాతం రిబేటు ఇచ్చాము. ఆ విధంగా ఇచ్చినందుకు సంతోషంగా ప్రభుత్వాన్ని అభినందించారు. లోన్సు కట్టారు. అయితే ఇప్పటికి కూడా ఆ మూడున్నర శాతం రిబేటు రైతుల పేర జమ కాలేదు. మధ్యలో విడుదల చేశామని అంటున్నారు. సంవత్సరం తర్వాత తీసుకున్న లోన్సు మళ్లీ కట్టేరు. కాబట్టి వెంటనే రైతుల ఖాతాలో దానిని జమ చేయాలని కోరుతున్నాను. ఈ విధంగా జాప్యం జరిగితే రైతుల తరపున అడిగే పరిస్థితి లేదు. ఈ సంవత్సరం కరువు విలయతాండవం చేయడం వల్ల ఊళ్లకు ఊళ్లు ఖాళీ చేసి, వలసలు పోతున్నారు. కాబట్టి రైతాంగానికి 5 శాతం రిబేటు ఇవ్వవలసిన అవసరం ఉంది. వడ్డీ మాఫీ చేయడానికి ప్రయత్నం చేయాలి. ముందు లోను కట్టండి, తర్వాత చూద్దాం అనకుండా ముందే రిబేటు శాతాన్ని తగ్గించి లోన్సును తీసుకునే పరిస్థితి రావాలి.

అధ్యక్షా, ఇక సివిల్ సప్లయిస్ విధానం. ఈ విధానంలో అనేక రకాలైన ఇబ్బందులున్నాయి. సివిల్ సప్లయిస్ లో గత సంవత్సరాలలో పచ్చ కార్డు, ఎల్లో కార్డు ఇచ్చారు. తర్వాత కాంగ్రెసు గవర్నమెంటు వచ్చాక తేడా వచ్చిందని దానిని పింక్ కార్డు, తెల్ల

కార్డు గా చేశారు. తర్వాత 1991-92 లో కొన్ని కార్డ్సు ఇష్యూ చేశారు. అప్పటి నుంచి అనేకమంది కుటుంబాలు పెద్దవి గా కావడం, పిల్లలు పెరిగి పెద్దవాళ్లయి పెళ్లిళ్లు చేసుకోవడం, వారికి మళ్లీ పిల్లలు కలగడం వంటివి జరిగాయి. వారికి రేషను కార్డులు లేవు. మీరు ప్రతిదానికీ రేషను కార్డుతో ముడి పెట్టారు. ఈ విధంగా రేషను కార్డులు లేని పరిస్థితులలో పలు ఇబ్బందుల పాలవుతున్నారు.

మ 12 . 40

కొత్త రేషన్‌కార్డులు ఇవ్వడానికి సివిల్‌సప్లయిస్ ఏ మన్నా ప్రయత్నం చేస్తున్నారా ? చేయకపోత పేదలు, అణగారిన వర్గాల వారు మనం జన్మభూమి కార్యక్రమానికి వెళ్లినపుడు రేషన్‌కార్డు ఇవ్వడంలేదనీ, బియ్యం ఇవ్వడంలేదు, ఇబ్బంది అవుతున్నది అని చెబుతున్నారు . వారికి బియ్యం, రేషన్ కార్డులు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తారా ? దీనిపై ఎటువంటిచర్యలు తీసుకోబోతున్నారు తెలియజేయాలని కోరుతున్నాను . దీనిపై కొన్ని సూచనలు చేయదలచుకున్నాను . బియ్యం విషయానికి వస్తే కార్డులు లేని పరిస్థితి ఉంది . ఇప్పుడు ఉన్న పరిస్థితిలో రేషన్‌షాపు డీలర్లు పూర్వం మాదిరిగా దొంగ బియ్యం అమ్ముకోడానికి అవకాశం లేక, మార్కెట్లో అంతకంటే తక్కువధరకు వసున్నందున వారికి ధర పడడం లేదని , లాభం లేదని చెప్పి డీలర్లు రేషన్‌బియ్యం తెచ్చి అమ్మడంలేదు . దీనికి ఆల్టర్నేటివ్ ఆలోచన చేసి సామాన్యప్రజలకు తప్పకుండా బియ్యం అందించేవిధంగా , లేకపోతె రెవిన్యూ అధికారులు తెచ్చి నేరుగా అమ్మేవిధంగా, గతంలో రెవిన్యూ అధికారులు నెల కోటా డబ్బులు కట్టకపోతే వారు వచ్చి అమ్మేవారు . దానిని తిరిగి పునరుద్ధరించుతారా ? రేషన్‌కార్డుల మీద కంటే బయట చక్కెర ధర తక్కువగా ఉంది . రేషన్ కార్డుల మీద ఎక్కువగా ఉంది . బ్లాక్‌లో రేటు ఎక్కువగా ఉందని రేషన్‌కార్డులు పెట్టాము . మన రేషన్‌కార్డుల మీద ఇప్పుడు బ్లాక్ రేటు కంటే ఎక్కువ అవుతున్నది కాబట్టి దీనిపై పునరాలోచించాలని కోరుతున్నాను . వైట్ మార్కెట్ కంటే తక్కువ ధరకు రేషన్‌కార్డుల మీద ఇచ్చే ప్రయత్నం చేయాలి . ఇది కూడా ప్రస్తుతం 1 కిలో ఇస్తున్నందున దీనిని కూడా పెంచాలని కోరుతున్నాను . గోధుమల సరఫరా నిలిపివేశారు . చాలామంది తక్కువ రేటులో ఉంటుంది కాబట్టి గోధుమలు తినే పరిస్థితి ఉంది . దీనిని కూడా పునరుద్ధరించి గతంలో మాదిరిగా రేషన్‌కార్డుల ద్వారా గోధుమల సప్లయి చేయాలని కోరుతున్నాను . మా పని ఎట్లా ఉందంటే అధ్యక్షా, మమ్ములను కూడా మీతో కలుపుకుని పోవాలని కోరుతున్నాను . కరంటు కోత ఎక్కువగా ఉంది . మన గ్రామాలలో ఇబ్బందికరంగా కరంటు లేక దీపాలు పెట్టుకోలేని పరిస్థితిలో కిరోసిన్ దీపం వెలుగుతో భోజనం చేసే పరిస్థితి ఉంది . పేదవాడికి ఫ్యాన్ అవసరం లేదు . కనీసం తిండి తినేప్పుడు వెలుతురులో కావాలి కాబట్టి కిరోసిన్ ప్రస్తుతం గ్రామాలలో ఇస్తున్నదానిని పెంచాలనీ, కనీసం భోజనం తినేవారు వెలుతులో తినేట్లు, చీకటి జీవితాలలో, దరిద్రంలో వున్న పేదవారికి ఇంకొక గంటసేపు అదనంగా దీపం పెట్టుకునే పరిస్థితి తేవాలనీ, దీనికి కిరోసిన్ కోటా పెంచాలని కోరుతున్నాను . ఈ రోజు కరంటు విషయానికి వస్తే రైతాంగం అనేక ఇబ్బందులు పడుతున్నారు . ఒక వైపు మన ప్రభుత్వం చెబుతున్నది . కరంటు బిల్లులు జబర్దస్తీ వసూలు చేయవద్దని అంటున్నారు . మరి అధికారులు బిల్లులు వసూలు చేస్తున్నారు, బ్యాంకు అధికారులు అప్పులు వసూలు చేస్తున్నారు . బ్యాంకు వాళ్లు తాళం వేస్తే నా కానిస్టిట్యుయెన్సీలో రైతు ఆత్మహత్య చేసుకుని చనిపోయారు . కరంటు కొరకు ఈ విధమయిన ఇబ్బంది ఉంటే, కాంగ్రెస్‌వాళ్లు ఉచితంగా కరంటు ఇస్తామని చెబుతున్నారు . అధికారపక్షం వారు కుదరదు అంటున్నారు . ఉచితంగా ఇస్తామని చెబితే ప్రజలు వోటువేసి గెలిపించాక కుదరదు అని చెప్పారు . తమిళనాడులో మళ్లీ కరంటు చార్జీలు పెట్టారు . అయితే తమిళనాడు ఒక మంచిని చేశారు . అక్కడ వున్న 9 లక్షల 41 వేల రైతాంగానికి , చిన్న సన్నకారు రైతులకు రు 1000 సబ్సిడీ ఇస్తున్నారు . ఆరు మాసాలకు ఒకసారి రు 500 ఇచ్చి ఆదుకోడానికి ప్రయత్నిస్తున్నారు . యూనిట్ 20 పైసలకు ఇస్తున్నారు . ఆ రకంగా మెట్టప్రాంతాలలో ఉన్న రైతాంగం, కరంటుమీద ఆధారపడి ఇబ్బంది పడుతున్న సన్న చిన్నకారు రైతాంగం ఇబ్బందులలో పాలు పంచుకోడానికి ఈ ప్రభుత్వం ఆలోచించాలని మనవిచేస్తున్నాను . కరంటు మంత్రిగారు ప్రస్తుతం సభలో లేరు గాని ఎవరన్నా రాసుకుంటారో లేదో మాకు తెలియదు . ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు ఎక్కడయతే కరంటు మోటారు వాడడంలేదో ఎవరికయితే ఉపయోగం లేదో వారు దరఖాస్తు చేసుకుంటే, వారి కనెక్షన్ వాపసు తీసుకుంటామని చెబుతునారు . ఇప్పుడు వాపసు తీసుకున్నా, మళ్లీ

రైతు కరంటు కావాలని దరఖాస్తు పెడితే ఎన్ని రూపాయలు అడుగుతారో అని భయపడుతున్నారు . కరువు ప్రాంతాలలో, మెట్టప్రాంతాలలో కమాండ్ ఏరియా కాకుండా ఏదయితే ఉందో అక్కడ రైతాంగం కరంటు బకాయిల విషయం ఆలోచించి, యూనిట్‌ధర తగ్గించాలని, సబ్సిడీ ఇవ్వాలని కోరుతున్నాను . తమిళనాడు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల మాదిరిగా తీసుకోవాలని కోరుతున్నాను . ఇన్ని రకాల ఇబ్బందులను ఎదుర్కొంటూ వ్యవసాయం కొనసాగిస్తున్న పరిస్థితులలో వారికి ప్రోత్సాహం లేని పరిస్థితులలో రైతులతో చెలగాట మాడే పరిస్థితులలో పార్టీలు కొనసాగుతున్నాయి . ఈ పరిస్థితి మన నోముల నర్సింహయ్యగారు – కమ్యూనిస్ట్ పార్టీవారు రైతాంగం, గ్రామీణ వ్యవస్థ ఛిన్నాభిన్నం కావడానికి, రైతులు, రైతు కులీల మధ్య చిచ్చుపెట్టి వాళ్లు సమిస్టిగా ఆలోచించనివ్వకుండా ఛిన్నాభిన్నం చేసిన ఘనత మార్కిస్ట్ పార్టీదే . అటు రైతును రెచ్చగొడతారు . ఇటు కూలీని కొట్టమంటారు . ఈ రకమైన పద్ధతి అటు రైతుకు గానీ , రైతు కూలీగా గానీ, గ్రామీణవ్యవస్థకు, రైతాంగానికి మంచిది కాదని తెలియజేస్తున్నాను . అప్పుడు ప్రధానమంత్రిగా వున పి వి నరసింహా రావుగారు కాంగ్రెస్ హయాంలో రాత్రికి రాత్రి యూరియా బంద్ చేస్తే , ఎద్దు ఏడ్చిన ఎగుసం నిలబడదు, రైతు ఏడ్చిన రాష్ట్రం నిలబడదు అని ఒక సామెత ఉంది . ఆ విధంగా రు 5000 వేల కోట్లు సబ్సిడీ ఉపసంహరించి రైతులను ఏడిపించింది కాంగ్రెస్‌పార్టీయే . వారికి ఆ పాపం తగిలి అటువైపు కూర్చున్నారు . ఇప్పుడు అధికారం ఎప్పుడు వస్తుందా అని బల్లలు కొడుతున్నారు . ఏ పరిస్థితిలోనూ కాంగ్రెస్‌పార్టీ రైతులతో చెలగాటం అడవద్దు . ఇబ్బంది పెట్టే పరిస్థతులు కల్పించవద్దు . ప్రభుత్వం అన్నిరకాలుగా రైతులను ఆదుకోవాలి, పండ్ల తోటలు, పూలతోటలు పెంచడానికి చర్యలు తీసుకోవాలనీ, రైతులకు కరంటు ఇచ్చేవిషయం, సివిల్ సప్లయిస్ కు వచ్చి అన్నపూర్ణ పథకం ఇస్తున్నారు . కేంద్రంలో కూడా ఇపుడు అంత్యోదయ పథకం ఉంది .

మ.12.50

కేంద్ర ప్రభుత్వం పేదల కోసం 'అంత్యోదయ అన్న పథకం' అనే పథకాన్ని మనకు ఇస్తోంది. అటువంటి పథకాలను అన్నిటినీ పేదలకు అందించాలని కోరుతున్నాను.

( శ్రీ సి.కృష్ణయాదవ్‌చే అంతరాయం )

కృష్ణయాదవ్ గారికి మా జిల్లాలో 4, 5 ఎకరాల భూమి కొని ఇస్తాము, ఆయనను అక్కడకు వచ్చి వ్యవసాయం చేయమని కోరుతున్నాను. ఎందుకంటే ఆయన హైదరాబాదులో వున్నారు కాబట్టి వ్యవసాయమంటే తెలియదు. వారు ఎన్ని రకాల ఇబ్బందులు పడుతున్నారో తెలియాలంటే ఆయన వ్యవసాయం చేయాల్సిందే. అధ్యక్షా, నేను రెండు నిమిషాలలో ముగిస్తాను.

ఈ చట్టసభలో మన అశోక్ గజపతి రాజు గారికి ఒక ఆలోచన వచ్చింది. 18 సంవత్సరాలలోపు వయసు గల వారికి పెళ్లిళ్లు చేయకూడదని. గతంలో 18 సంవత్సరాలుంటే ఇప్పుడు దానిని 21 సంవత్సరాలకు పెంచారు. మనమే ఆ రకంగా శాసనం చేసాము. అయితే ఊళ్లల్లో, వ్యవసాయ కుటుంబాలలో వుండే యువతకు పెళ్లిళ్లు కాని పరిస్థితులలో వున్నారు. చాలా మంది ఇబ్బందులలో వున్నారు. వ్యవసాయదారుని పెళ్లి చేసుకుంటే ఒక పూట సినిమా చూడలేము, ఒక పూట స్కూటర్ ఎక్కి పోలేము అని ఆడపిల్లలు వ్యవసాయ దారుని పెళ్లి చేసుకోము అని భీష్మించుకుని కూర్చుని వుండడం వల్ల వ్యవసాయ కుటుంబాలలో పుట్టిన మగ పిల్లలకు పెళ్లిళ్లు కావడం లేదు. కట్నాలు ఇచ్చి ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేసే శక్తి లేక ఆడ పిల్లలకు పెళ్లిళ్లు కావడం లేదు.

అందుచేత వ్యవసాయ కుటుంబాలలోని వారు అనేక రకాలైన అవస్తలు పడి వ్యవసాయం చేయడం మా నేరం, మహా పాపం, పూర్వ జన్మలో పాపం చేసుకోవడం వల్ల ఈ జన్మనెత్తామని ఆందోళనలో వున్నారు. అటువంటి ఆందోళనలో వుండే వ్యవసాయదారులను కాపాడాలని, ఆ రకంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఒక మంచి ప్రయత్నం చేయాలని, మీరు వారిని ఆ రకంగా

ఆదేశించాలని కోరుకుంటూ, నాకు ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు మీకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

జై కిసాన్, జైహింద్.

جناب سید سجاد- مجھے ایک منٹ بات کرنے کا موقع دیجیے-

جناب ڈپٹی اسپیکر- مجھے آپ نے جو نوٹس دیئے ہیں وہ 10 دن پہلے نوٹس دینا چاہیے تب ہی اس نوٹس پر بات کر سکتے ہیں-

جناب سید سجاد- مجھے صرف ایک منٹ وقت دیجیے- آج امریکہ نے عراق پر جو حملہ کیا ہے اس کی مذمت کرتے ہوئے ایک resolution پاس کر کے سنٹرل گورنمنٹ کو بھیجا جائے- امریکہ جو دہشت پسندی کرتے ہوئے بے قصور عوام کی جان و مال کو نقصان پہونچا رہا ہے اس کے خلاف اس ایوان میں سارے پارٹیاں ملکر ایک مزاحمتی ریزولیشن پاس کر کے گورنمنٹ آف انڈیا کو بھیجا جائے- گورنمنٹ آف انڈیا کو بھی چاہیے کہ ایک مزاحمتی ریزولیشن پاس کر کے U.N.O. کو بھیجا جائے-

-- ——————

శ్రీ ఎస్.చంద్రమోహన్ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన విషయానికి సంబంధించి, ఆల్‌రెడీ కేంద్ర ప్రభుత్వం యుద్ధానికి వ్యతిరేకంగా ఒక తీర్మానం పాస్ చేసింది. ఆ విషయం గౌరవ సభ్యులకు తెలిసినట్లు లేదు.

*డా. జి.చిన్నారెడ్డి (వనపర్తి): అధ్యక్షా, వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ డిమాండ్స్‌పై తమరు నాకు మాట్లాడడానికి వారం రోజుల క్రితం అవకాశం ఇవ్వడం జరిగింది. పోయిన బేస్తవారం రోజు ఈ డిమాండ్‌పై చర్చ మొదలుపెట్టి, ఆ రోజు సమయం అయిపోవడం వల్ల అర్థాంతరంగా ముగించడం జరిగింది. దాని తరువాత అవకాశం ఈ రోజు రావడం జరిగింది. ఇది ఎట్లా వుందంటే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వ్యవసాయ రంగం ఒక స్థాయికి వచ్చి నిలిచిపోయి ముందుకు పోకుండా, కదలకుండా ఏ మాదిరిగా వుందో, నా ఉపన్యాసం కూడా అదే మాదిరిగా వుండిపోతుందేమోననే భావనతో వున్నాను. ఈ రోజు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు నా కృతజ్ఞతలు.

అధ్యక్షా, ఈ రోజు వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ప్రతి వ్యక్తికీ కనీసం 300 కిలోల ఆహారధాన్యాలు ఒక సంవత్సరానికి కావాలనే మాట చెప్పడం జరుగుతోంది. ఆ ప్రకారంగా మనకు వున్న జనాభా 7.5 కోట్ల మంది అనుకుంటే, 230 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను మన రాష్ట్రంలో పండించాలి. కరువు కాటకాలు వుండే సంవత్సరాలను ఒదిలిపెడితే, మన సాధారణ ఉత్పత్తి ఈ రాష్ట్రంలో 160 లక్షల టన్నుల ఆహారధాన్యాలు మాత్రమే వుంది. అందుకనే కనీస ఆహారధాన్యాల అవసరాలను తీర్చడానికి మన ఉత్పత్తిని ఇంకా 70 లక్షల టన్నులకు పెంచుకోవలసిన అవసరం వుందని తమద్వారా గౌరవ సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

ఆ ప్రకారంగా మనకు వుండే వనరులు పూర్తిగా మనం వినియోగించుకోవడం జరుగుతోంది. మనకు వుండే ఒకే ఒక అవకాశం, 'పెర్ యూనిట్ ఈల్డ్'ను మాత్రమే మనం పెంచుకోవలసిన అవసరం వుంది. దాని మీద మన ప్రణాళిక వుండాలి. ఆ ప్రకారంగా ప్రభుత్వం ఆలోచన చేయవలసిన అవసరం వుందని నేను మనవి చేస్తున్నాను. అందుకు ప్రత్యేకంగా 'బయోటెక్నాలజీ' మీద కాని, 'జెనెటిక్ ఇంజనీరింగ్' మీద కాని ఆధారపడితేనే మనకు కావలసిన మినిమమ్ ఆహారధాన్యాలు పండించుకోవడానికి అవకాశం వుంటుంది.

* An asterisk bebore the name indicates confirmation by the Member.s

అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోంది. వ్యవసాయ రంగానికి కావలసిన పెట్టుబడులను కూడా ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం అందించే పరిస్థితులలో లేదు. ఈనాడు వ్యవసాయం ఉమ్మడి జాబితాలో వుండడం వల్ల మనకు కేంద్రం ప్రతిపాదించిన అనేక స్కీమ్స్ దేశంలో వుండే అన్ని రాష్ట్రాలకూ, అలాగే మన రాష్ట్రానికీ రావడం జరుగుతోంది. కేంద్రం 75 శాతం ఇస్తే, రాష్ట్రం 25 శాతం తన వాటాగా డబ్బు ఇవ్వవలసిన అవసరం వుంది. అటువంటి స్కీమ్స్ ఎన్నో వున్నాయి. కొన్ని స్కీమ్స్‌కు మన రాష్ట్రం 10 శాతం నిధులను ఇస్తే, కేంద్రం 90 శాతం ఇస్తోంది. మనం ఇవ్వవలసిన 25 శాతం కాని లేక 10 శాతం కాని నిధులను ఇవ్వకపోవడం వల్లనే కేంద్రం నుంచి వచ్చే 75 శాతం కాని, లేక 90 శాతం కాని నిధులు మనకు రాకుండా పోతున్నాయి.

మనం ఒక్కసారి 1999-00, 2000-01, 2001-02 సంవత్సరాలలో ఈ గణాంకాలను చూస్తే, మనం ఎంత నిర్లక్ష్యం చేస్తున్నామో అర్థమవుతుంది. మనకు ఇచ్చిన బడ్జెట్ ప్రొవిజన్ చూస్తే, 1999-00 సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం ఇవ్వవలసిన షేర్ రు.50.89 కోట్లు. స్టేట్ గవర్నమెంట్ తన వాటాగా ఇచ్చే మొత్తం రు.8.74 కోట్లు. మొత్తం కలుపుకుంటే రు.56.94 కోట్లు.
మ.1 .00

వాస్తవంగా మన రాష్ట్రప్రభుత్వం 8 కోట్ల 74 లక్షలు ఇవ్వవలసినచోట కేవలం 3 కోట్ల 19 లక్షలు మాత్రమే ఇచ్చారు . రాష్ట్రప్రభుత్వం తన వాటా తగ్గడం వల్ల కేంద్రం నుంచి రావలసిన 50.89 లక్షలు రాకుండా కేవలం 13 కోట్ల 93 లక్షలు మాత్రమే రావడం జరిగింది . 1999 - 2000 కు కేవలం 17 కోట్ల 11 లక్షలు మాత్రమే మనం వినియోగించడం జరిగింది . 20-1-2002 కు వస్తే , కేంద్రప్రభుత్వం నంచి 60 కోట్లు 12 లక్షలువుంది . రాష్ట్రం యొక్క వాటా 10 కోట్ల 14 లక్షలు వున్నాయి . ఈ రెండు కలిపితే 70కోట్ల 24 లక్షలు బడ్జట్ ప్రవిజన్ వుంటె, రాష్ట్రప్రభుత్వం విడుదల చేసింది 10 కోట్ల 14 లక్షలు జఇవ్వవలసిన చోట కేవలం 8.15 లక్షలు ఇజవ్వడం వల్ల కేంద్ర ం మంచి రావలసిన 60.12 లక్షలుకు బదలుసగా కేవలం 30 కోట్ల 82 లక్షలు రావడం జరిగింది . ఆ ప్రకారంగా 2001కి 38 కోట్ల 98 లక్షలు మాత్రమే వినియోగించడం జరిగింది . 2001-2002 బడ్జెట్ ప్రొవిజన్‌లో 54 కోట్ల 94 లకక్షలు వుంటె, రాష్ట్రప్రభుత్వం యొక్క వాటా 10 కోట్ల 15 లక్షలు మాత్రమే . మొత్తం కలిపితే 65 కోట్ల 9 లక్షలు పైగా విడుదల అయింది . కేంద్రం నుంచి మనకు 54 కోట్ల 93 లక్షలుబదులుగా కేవలం 24 కోట్ల 99 లక్షలు మాత్రమే రావడం జరిగింది . దీనికి ప్రధాన కారణం రాష్ట్ర వాటలో 10 కోట్ల డ5 లక్షలు ఇవ్వవలసిన తరుణంలో కేవలం 5 కోట్ల 23 లక్షలు ఇవ్వడం వల్ల కేంద్రం వాటా కూడా తగ్గిపోయింది . ఈవిధంగా 30 కోట్ల 22 లక్షలు మాత్రమే వినియోగించడం జరిగింది . అందుకని, రాష్ట్రప్రభుత్వం వ్యవసాయానికి ఇవ్వవలసిన బడ్జెట్ కేటాయింపులు చాలా తక్కువగా వుండడమే కాకుండా కేంద్రం నుంచి వచ్చే సహాయం 90 శాతం నుంచి 75 శాతానికి తగ్గిపోయింది . ఇవ్వవలసిన 10-20 శాతం కూడా రిలీజ్ చేయడం లేదు . అనేకసార్లు కేంద్రప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వం కలిసి చేస్తున్న స్కీములు నత్తనడకగా వున్నాయి . పూర్తిస్థాయిలో వాడుకోవడం లేదు . అలాంటి పద్ధతిలో వ్యవసాయం ముందుకు పోయె పరిస్థితి లేదు . 1960 ప్రాంతంలో పెద్ద ఎత్తున వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడం జరిగింది . డ బ్లుహెచ్‌వొ . చెప్పినట్లుగా 300 గ్రాములు ప్రతి వ్యక్తికి అందించవలసిన అవసరం వుంది . ఆ ప్రకారంగా 70 మెట్రిక్ టన్నులు ఆహారధాన్యాలు కొరత వుందో దానిని అధిగమించడానికి అవకాశం వుంటుంది . లేకుంటె కష్టమైన పని . వ్యవసాయ అధికారుల విషయంలో చైనాలో 200 హెక్టార్లకు ఒక వ్యవసాయ అధికారి వుంటె, మన దేశంలో 70 శాతం పైగా ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి మహరాష్ట్రలో వెయ్యి హెక్టార్లకు ఒక వ్యవసాయ అధికారి వుంటె, మన రాష్ట్రంలో 5 వేల హెక్టార్లకు ఒక వ్యవసాయ అధికారిగా మనం ఏర్పాటు చేసుకోవడం జరిగింది . 2,070 పోస్టులలో 600 -700 పోస్టులు ఖాళీగా వున్నాయి . విత్తనాలు రైతు వాడడానికి వ్యాట్ కడుతున్నారు . ఎక్కడ పోతున్నది వ్యవస్థ? వ్యవసాయం చేస్తున్న రైతు అనేక ఇబ్బంధులు ఎదుర్కొంటున్నాడు . రైతు పరిస్థితి చాలా హృదయ విదారకంగా ఉన్నది. విత్తనాలపై వ్యాట్ వేసే

ఉద్దేశ్యాన్ని ప్రభుత్వం మానుకోవాలి . ఈ మధ్య కేంద్రప్రభుత్వం కేల్కర్ అనే అతనితో ఒక కమిషన్‌ను ఏర్పాటు చేసి, వ్యవసాయంపై ఇన్‌కం టాక్సు వేస్తామనే విషయం చెప్పడం విచారించదగ్గ విషయం . కేంద్రప్రభుత్వానికి ఆ రిపోర్టు సబ్‌మిట్ చేయడం జరిగింది . వ్యవసాయంపై ఇలాంటి తప్పుడు ఆలోచన చేయవద్దు అని కోరుతున్నాను . అటువంటి ఆలోచన వున్నా కూడా వెనక్కు తీసుకోవాలి . ఈనాడు మన భారతదేశం యొక్క ఇంపోర్ట్సు చూస్తే మనకు అందులో 70 శాతం ఎడిబుల్ ఆయిల్స్ కు పోతున్నది . దాదాపుగా 1.8 బిలియన్ డాలర్లు ఈరోజు ఎడిబుల్ ఆయిల్సుకు ఖర్చు చేస్తున్నాము . ఇది చాలా పెద్ద మొత్తంలో విదేశీమారకద్రవ్యం వెచ్చిస్తున్నాము . కాబట్టి, అయిల్ సీడ్స్‌లో స్వయం సమృద్ధి కావడానికి తప్పకుండా ఈరోజు ప్రయత్నం చేయవలసిన అవసరం వుంది . రామకృష్ణారెడ్డిగారు మాట్లాడుతూ, మెడిసినల్ ప్లాంట్సు విషయంలో కూడా పెద్ద ఎత్తున ప్రయత్నం చేయాలి . వీటి వల్ల మనకు ఇంటర్‌నేషనల్ మార్కెటు వుంటుంది . ఈ మధ్య హైదరాబాదులో కూడా ప్రెసిడెంటు ఆఫ్ ఇండియా డా . అబ్దుల్ కలాం గారు వచ్చి ప్రారంభోత్సవం చేయడం జరిగింది . శ్రీ పి .వి. నర్సింహారావుగారి అధ్వర్యంలో మెడిసినల్ ప్లాంట్సు సెమినార్ జరిగింది . వాటిని ఆధారంగా చేసుకుని, ఈ మెడిసినల్ ప్లాంట్సు ఎరొమాటికః ప్లాంట్సును ఎక్కువగా పెంచడానికి ప్రయత్నం చేయాలి . మన రాష్ట్రంలో వుండె, ఎగ్రో క్లైమాటిక్ జోన్సు వున్నాయి . అనేక మెడిసినల్ ప్లాంట్సుకు సరిపోయే వాతావరణం అందుబాటులో వుంది . కాబట్టి, వాటి విషయంలో ప్రయత్నం చేయాలి . మొన్నటివరకు కరువు అన్నారు . రేపు కూడా అంటున్నాము . మధ్యలో వర్షాలు వచ్చి వడగండ్లు పడి రైతాంగం విలవిలలాడుతున్నదని మనవిచేస్తున్నాను . రబీ వరిపంట 15– 20 రోజులలో కోతకు వస్తుంది అనుకుంటె వడగండ్ల వాన పడి చాలా పంట నష్టం అయింది . కొన్ని వేల ఎకరాలు పంట నష్టం అయింది . పండ్ల తోటలు కూడా చాలా దెబ్బతిన్నయి . వ్యవసాయం బాగా జరిగినప్పుడు ఎలాంటి ఇబ్బంది లేదు . కాని కరువు వచ్చినప్పుడు రైతును ఆదుకోవడానికి ఈరోజు కావలసిన కార్యక్రమాలు రెవిన్యూ డిపార్టుమెంటు తరఫున అమలు చేయడం జరుగుతా వుంది . ప్రాపర్ కోఆర్డినేషన్ లేదు . ఈ కరువు కాటకాలు కొత్త కాదు . ఆనాడు మౌర్యుల సామ్రాజ్యంలో కౌటిల్యుడు అర్థశాస్త్రవేత్త వుండేవాడు . ఆనాడు ఈకరువు కాటకాల గురించి , వ్యవసాయం గురించి ఆయన వ్రాయడం జ రిగింది . అందులో ఏమి చెప్పారంటె, వర్షాలు బాగా పడినప్పుడు వ్యవసాయ మంత్రి వ్యవసాయం చూస్తారు . కరవు వచ్చినప్పుడు ఆ వ్యవసాయ మంత్రి కరవు మంత్రి అవుతారని వ్రాయడం జరిగింది . దాదాపుగా 2,300 సంవత్సరాల క్రితం ఇంత గొప్ప ఆలోచన చేశారు. ఇవన్ని మళ్లీ ఒకసారి పరిశీలిస్తే, బాగా వుంటుంది . వర్షాలు బాగా వున్నప్పుడు వ్యవసాయ మంత్రి, కరవు వున్నప్పుడు మాత్రం ఆయన కరువు మంత్రిగా చేయవలసిన అవసరం వుందని సవినయంగా మనవి చేస్తున్నాను .

మ. 1.10

ఈ రోజు ఇచ్చే గణాంకాలన్నీ వ్యవసాయశాఖే ఇవ్వాలి. ఇచ్చిన గణాంకాలు రెవెన్యూ శాఖ కి వెళ్లిన తరువాత వారు అంటీ ముట్టనట్లు ఉంటున్నారు. కరువు బారిన పడిన రైతులకు సరైన న్యాయం జరగడం లేదు. వ్యవసాయం, కరువు రెండూ సైమల్టేనియస్‌గా పోవాల్సిన అవసరం ఉంది. నిన్న మా కాంగ్రెస్ పార్టీ నేత వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు, రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో వడగళ్ల వానతో సంభవించిన పంటనష్టాన్ని సభలో తెలియజేస్తుంటే, రెవెన్యూ మంత్రి గారి స్పందన ఆశ్చర్యకరంగా ఉంది. ఆ తపన, ఆ భావన వ్యవసాయ శాఖ చూస్తున్న మంత్రికే అప్పగిస్తే ,రిలీఫ్ గానీ, సౌకర్యం కానీ, సక్రమమైన కో–ఆర్డినేషన్‌తో ఉంటుందని మనవి చేస్తున్నాను. ఈ విషయంలో ప్రభుత్వం దృష్టిసారించాలని కోరుతున్నాను.

1980వ సంవత్సరంలో వ్యవసాయరంగంలో పెట్టుబడులు పెరిగి అభివృద్ధి ఆరు శాతం ఉన్నది. 1990వ దశకంలో పెట్టుబడులు తగ్గి అభివృద్ధి కేవలం 1.5శాతానికి పడిపోయింది. ఆంధ్ర ప్రదేశ్‌లో వ్యవసాయం కాలువల క్రింద, చెరువుల క్రింద

చేస్తున్నారు. సాగు విస్తీర్ణం తగ్గుతోంది. కోట్లాది రూపాయలు ఖర్చు చేశామని ప్రభుత్వం చెపుతున్నా విస్తీర్ణం తగ్గుతోంది. బావుల క్రింద వ్యవసాయ విస్తీర్ణం పెరుగుతోంది. మెట్ట ప్రాంతంలో వ్యవసాయం చేసే రైతులు కరెంటుని వినియోగించి బోర్ల ద్వారా నీటిని తీసుకొని చేస్తున్నారు. నేడు కరెంటు ఛార్జీలు బాగా పెరిగాయి. మోయలేని భారం రైతుపై పడుతోంది. రైతుకి ఎక్కువగా సబ్సిడీ ఇచ్చి, ఈ మెట్ట ప్రాంత రైతులను ఆదుకోవాలని, ఈ విషయమై ఆలోచించాలని కోరుతున్నాను.

వ్యవసాయానికి లోన్ ఫెసిలిటీల విషయం గమనించాలి. ప్రభుత్వ రంగ సంస్థలైన, కో-ఆపరేటివ్ బ్యాంకులు, నేషనలైజ్డ్ బ్యాంకులు రైతాంగానికి అవసరమైన మొత్తంలో కేవలం 25శాతం మాత్రమే ఇస్తున్నాయి. మిగతా 75 శాతం రైతు ప్రయివేటుగా వడ్డీ వ్యాపారుల నుండి తెచ్చుకొంటున్నాడు. కరువు కాటకాలు సంభవించినప్పుడు, పంట చేతికి రాకపోవడం వల్ల, అప్పు ఇచ్చిన ఆసాముల వత్తిడి వల్ల, చేసిన అప్పు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకొంటున్నాడు. ఈ పరపతి సౌకర్యం ప్రభుత్వం తరఫున పూరి స్థాయిలో ఇవ్వడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

ప్రాంతీయ అసమానతలన్న భావన రాకూడదని ప్రభుత్వం పదే పదే చెపుతోంది. రాష్ట్రంలో 'కృషి భవన్'లను ఏర్పాటు చేస్తున్నారు. అనంతపూరు లో 'అనంత కృషీ భవన్' పేరుతోనూ, ఏలురు లో ' సర్ ఆర్థర్ కాటన్ కృషి భవన్' అన్న పేరుతోనూ 20 లక్షల రూపాయలు వ్యయం చేసి భవనాలను కట్టారు. తెలంగాణా ప్రాంతంలో ఏ ఒక్క కృషి భవన్ నిర్మాణం కూడా జరగలేదని ఈ సభ దృష్టికి తెస్తున్నాను. తెలంగాణా ప్రాంతంలోనూ ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. తెలంగాణా ప్రాంతంలో చాలా వెనుకబడిన ప్రాంతమైన మహబూబ్‌నగర్ జిల్లాలో 20 లక్షల రూపాయలతో ఒక కృషి భవన్‌ని కట్టడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

700 అగ్రికల్చరల్ ఆఫీసర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రిటైర్డ్ ఎంప్లాయిస్‌నే మరలా తీసుకొంటున్నారు. గుంటూరు జిల్లాకు చెందిన శంకరరావు, జె.డి.ఏ. గా 2001వ సంవత్సరంలో రిటైరైన పిమ్మట, మంచి ఉన్నతమైన పోస్ట్ ఇచ్చి రీ ఎంప్లాయిమెంట్ చేశారు. ఆయన నేటికీ కొనసాగుతున్నాడు. ఈ శంకరరావు గార్కి ప్రత్యేకమైన క్వాలిఫికేషన్స్ ఏమైనా ఉన్నాయా అంటే ఆయన కేవలం గ్రాడ్యుయేట్ మాత్రమే. ఇటువంటివి జరుగుతున్నప్పుడు నిరద్యోగ గ్రాడ్యుయేట్స్‌లోకి తప్పుడు సంకేతాలు పోతాయి. ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని తెలియజేస్తున్నాను.

వ్యవసాయ విశ్వవిద్యాలయానికి వస్తే, ఆంధ్రా ప్రాంతమైన శ్రీకాకుళం జిల్లాలోని నైరా లోనూ, రాయలసీమ ప్రాంతంలోని నంద్యాలలోనూ, తెలంగాణా ప్రాంతమైన ఖమ్మం జిల్లాలోని అశ్వరావుపేటలో బి.ఎస్‌సి. అగ్రికల్చర్ కాలేజీలను ఏర్పాటు చేశారు. కానీ ఖమ్మం జిల్లాలోని అశ్వరావు పేటలో ఏర్పాటు చేసిన వ్యవసాయ కాలేజీ మూత పడింది. ప్రారంభోత్సవాలను ప్రాంతాల వారిగా చేస్తున్నారు. కానీ, మూసివేసేప్పుడు చూడడం లేదు. ప్రాంతీయ అసమానతలు రాకూడదని చెప్పి, అన్ని ప్రాంతాలను సమానంగా చూడకపోతే ప్రాంతీయ భావాన్ని మీరే రెచ్చగొడుతున్నారనే భావన అందరిలో కలుగుతోంది.

వ్యవసాయ విశ్వవిద్యాలయ ఆధ్వర్యంలో హోమ్ సైన్స్ కాలేజీని గుంటురు జిల్లాలోని బాపట్లలో ఏర్పాటు చేశారు. దీనికి 35లక్షల32వేల రూపాయలు సంవత్సరానికి ఖర్చు అవుతుంది. 5కోట్ల రూపాయల విలువైన భవనాలు కట్టడం జరిగింది. ఒక్క విద్యార్థి కూడా ఈ కాలేజీల్లో చేరడం లేదు. తప్పలు ఉంటే సరిచేయాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. యూనివర్శిటీలోని ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్‌లో అవినీతి పూర్తి స్థాయిలో ఉంది. డబ్బు ప్రక్కదారి పడుతోంది. అదుపులేకుండా పోతోంది. ప్రభుత్వం ఖచ్చితమైన చర్యలు తీసుకోవాలి. ఆర్. అండ్ బి పంచాయితీరాజ్ శాఖల్లో ఒక ఎస్ఇ. క్యాడర్ వ్యక్తిని డెప్యుటేషన్‌పై వేయాల్సి ఉంటుంది. ఇంజనీరింగ్ సెక్షన్‌లో ఎస్టేట్ ఆఫీసర్స్ ఉంటారు. కానీ ఆ పోస్టు చాలా కాలంగా వేకెంట్‌గా

ఉంది. యూనివర్శిటీలో పనిచేస్తున్న కంట్రోలర్‌గారికే ఎస్టేట్ ఆఫీసర్ బాధ్యతలను అప్పగించడం వల్ల ఇంజనీరింగ్ శాఖలో అవినీతి జరుగుతోంది. దీనిని అరికట్టాలి.

యునివర్సిటీలో జరుగుతున్న రిసెర్చ్ విషయాల గురించి ఆలోచించాల్సిన అవసరం ఉంది. కేవలం డిగ్రీ బేస్‌డ్ రిసెర్చ్ కాకుండా, నేను థిసిస్ సబ్మిట్ చేస్తే నాకు పి.జి. డిగ్రీ వస్తుందనో, లేక అంతకంటే ఉన్నతమైన థిసిస్ సబ్మిట్ చేస్తే డాక్టరేట్ డిగ్రీ వస్తుందనో కాకుండా ఆంధ్ర ప్రదేశ్‌లో ఉన్న ఫీల్డ్ ప్రాబ్లమ్స్ ఉంటాయో డిఫరెంట్ రైతులకు క్రాప్స్‌లో ఉండే ప్రాబ్లమ్స్‌ని పిర్యాడికల్‌గా ఎవాల్యుయేట్ చేసి, ఆ ఫీల్డ్ ప్రాబ్లమ్స్ యునివర్శిటీకి అందజేసి, రిసెర్చ్ చేస్తే, రైతులకు ఉపయోగపడి ప్రయోగ ఫలితాలు వస్తాయి. అలా చేయడానికి ప్రభుత్వం తప్పకుండా ప్రయత్నం చేయాలి. యునివర్శిటీకి ఇచ్చే ప్రతి పైసా ప్రజలకు సబంధించింది. ఈ రిసెర్చ్ వల్ల వచ్చే ఫలితాలు రైతులకు అందేట్లు ఉండాలి. ఆ విధంగానే అభివృద్ధి చెందిన ప్రతి దేశంలోనూ జరుగుతోందని తెలియజేస్తున్నాను.

అగ్రికల్చర్ ఆఫీసరుగా అప్పాయింట్ అయిన వారు , అసిస్టెంటు డైరెక్టర్‌గా, డిడి.ఎ.లుగా జె.డి.ఎ. లుగా, అడీషనల్ డైరెక్టర్లుగా వస్తున్నారు. వీరు సర్వీసులో 20 సంవత్సరాల క్రితం చేరి ఉంటే, వారు చదివిన సిలబస్, సబ్జెక్ట్‌లు చాలా పెద్దఎత్తున అప్‌డేట్ అయిపోయాయి. కాబట్టి ఈ డిపార్ట్‌మెంట్‌లో ఉన్న అధికారులకు ఓరియెంటేషన్ క్లాసెస్ పెట్టాలని కోరుతున్నాను. మేము చదువుకొన్నప్పుడు, అయిల్ పామ్ క్రాప్, సోయాబిన్ క్రాప్ లేదు. సోయాబిన్ క్రాప్ నేడు అదిలాబాద్‌లొ ఎక్కువగా ఉంది. ఆయిల్ పామ్ కూడా కొన్ని ప్రాంతాల్లో వస్తోంది. 15,20 సంవత్సరాల క్రితం నియమించబడిన అధికారులకు వీటి గురించి తెలుసుకొనే అవకాశం లేకుండా పోయింది.

మ. 1.20

అందువల్ల నాలెడ్జ్ అప్‌డేట్ చేయడానికి కూడా డిపార్ట్‌మెంటులో మనం తప్పకుండా అవసరమైతే కొంత కాలం వారిని యూనివర్శిటీకి పంపించి వారు ఈ సబ్జెక్ట్ ఎక్స్‌పర్టయిజ్ కావడానికి అవకాశం ఇచ్చినట్లయితే దాని వల్ల రైతులకు లాభం ఉంటుందని మనవి చేస్తున్నాను. కొన్ని దేశాలలో అయితే యూనివర్శిటీకి డిపార్ట్‌మెంటుకు ఎలాంటి భేదం లేకుండా డిపార్టుమెంట్‌లో ఉన్న వ్యక్తి యూనివర్శిటీలో రీసర్చ్ కండక్ట్ చేయడానికి ఇక్కడ నుంచి యూనివర్శిటీకి డెప్యుటేషన్ పోవడానికి అవకాశం ఉంటుంది. యూనివర్శిటీలో టీచింగ్‌లో ఉన్న ప్రొఫెసర్స్ కూడా డిపార్ట్‌మెంట్‌లో పని చేయడానికి ఇష్టపడితే వారిని అక్కడకు కూడా పంపిస్తే మంచి అవకాశం ఉంటుంది. ఈ విధంగా ఈ ఇంటర్ డిసిప్లినరీ ఎక్ఛేంజ్ ఉంటే దానివల్ల యూనివర్శిటీ ప్రొఫెసర్ ఫీల్డ్ లెవల్‌కు వస్తే ఫీల్డ్ ప్రాబ్లెమ్స్ వారికి బాగా అర్థం కావడానికి అవకాశం ఉంటుంది. అదే విధంగా డిపార్ట్‌మెంట్‌లో ప్రతి రోజూ రైతులతో కలిసి తిరిగే వ్యక్తికి కూడా ఈ సబ్జెక్ట్ ఎక్స్‌పర్టయిజ్ మనం అప్‌డేట్ చేయగలిగితే దాని వల్ల రైతాంగానికి లాభం ఉంటుంది. ఈ విషయంలో ప్రభుత్వం దృష్టి సారించాలని మనవి జేస్తున్నాను.

అదే విధంగా హార్టీకల్చర్ విషయంలో ఈ రాష్ట్రంలో చాలా గొప్ప అవకాశాలు ఉన్నాయి. కానీ ప్రభుత్వ ఆదరణ లేక చాలా కష్టపడవలసి రావడమే కాకుండా, ఈ రంగంలో చాలా వెనుకబడుతున్నాము. మన ప్రక్కన ఉన్న మహారాష్ట్ర హార్టీ కల్చర్‌లో చాలా పెద్ద ఎత్తున ముందుకు పోతున్నది. మహారాష్ట్రలో ఉన్న కొంతమంది రైతులు ఒక్కొక్క రైతు 100 ఎకరాలలో దానిమ్మ తోట వేసుకుంటున్నాడు. ఆ విధంగా వారు వేసుకోవడం మూలంగా, ఒక్క ఎకరం దానిమ్మ తోటకు లక్ష రూపాయలు లాభం పొందుతున్నాడు. ఆ విధంగా వంద ఎకరాల భూమిలో ఈ తోట వేయడం ద్వారా సంవత్సరానికి రైతు కోటి రూపాయల లాభం పొందుతున్నాడు.

హైదరాబాదు ఒకప్పుడు ద్రాక్ష తోటలకు చాలా ప్రసిద్ధి. అలాంటిది ఈ రోజు ఇక్కడ వాతావరణ కాలుష్యం వల్ల, ఇండస్ట్రియల్ పొల్యూషన్ మూలంగా ద్రాక్ష తోటలన్నీ పూర్తిగా మహారాష్ట్రకు షిఫ్ట్ చేయబడ్డాయి. కనుక వీటిపై ప్రభుత్వం తప్పని సరిగా తగు శ్రద్ధ వహించాలి. అగ్రికల్చర్ యూనివర్శిటీలో ద్రాక్ష రీసర్చ్ స్టేషన్ ఉండేది. ఆ స్టేషన్‌లో ఈ కాటేదాన్ వల్ల ఇండస్ట్రియల్ పొల్యూషన్ వల్ల రీసర్చ్ చేయలేమని , రీసర్చ్ స్టేషన్‌ను ఇంకో చోటికి మార్చే పరిస్థితి ఇక్కడ ఏర్పడింది. అందువల్ల వాతావరణ కాలుష్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఇండస్ట్రీస్‌కు అనుమతి ఇవ్వవలసి ఉంది. అలా కాకపోవడం వల్ల ఈ నాడు కాటేదాన్ ఉన్న గ్రేప్ తోటల రైతులు చాలా నష్ట పోతున్నారు. ఆ చెట్ల ఆకులు మాడిపోతున్నాయి. వాతావరణ కాలుష్యమే దీనికి కారణం .

డ్రిప్ ఇరిగేషన్ గురించి చాలా పెద్ద ఎత్తున ప్రచారం చేయడం, దానిని పాపులరైజ్ చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. గతంలో ఈ ఆలోచన ఉండి ఉంటే చాలా బాగుండి ఉండేది. నేను ఇంత క్రితం మనవి చేసినట్లు సెంట్రల్ గవర్నమెంట్, స్టేట్ గవర్నమెంట్ ఇద్దరూ కలసి అమలు చేసిన స్కీమ్స్‌లో ఈ డ్రిప్ ఇరిగేషన్ ఒకటి. 2000 సంవత్సరం వరకు దీని కొరకు 90 శాతం సబ్సిడీని కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది. రైతులు 10 శాతం మాత్రమే కాంట్రిబ్యూట్ చేసే వారు. అటువంటిది ఈ నాడు కొంత కాలం 50 శాతం, కొంత కాలం 25 శాతం సబ్సిడీ రావడం జరిగిందని మనవి చేస్తున్నాను. డ్రిప్ ఇరిగేషనలో చాలా పెద్ద ఎత్తున మనం కేంద్రం నుంచి డబ్బును పొందినా కూడా దానిని ఇంప్లిమెంట్ చేయలేకపోయాం . 2000 సంవత్సరానికి రైతులకు మనం ఈ డ్రిప్ ఏర్పాటు చేయండని శాంక్షన్ చేయడం జరిగింది. వాటికి కూడా మనం డబ్బులు రిలీజ్ చేసే పరిస్థితిలో లేము. అలాంటి బకాయిలు ఈ రాష్ట్రంలో చాలా ఉన్నాయని మనవి చేస్తున్నాను. ఆ ప్రకారం రంగారెడ్డి జిల్లాలో ఈ బకాయిలు చెల్లించాలని కోరుతున్నాను. మీరు కూడా కేంద్ర ప్రభుత్వంలో సెక్రటరీ మోహన్ కందా గారికి ఉత్తరం రాశారు. దానికి జవాబు ఉత్తరం కాపీ నా వద్ద ఉందని మనవి చేస్తున్నాను. కొన్ని కోట్ల రూపాయలకు ఇప్పటికే బకాయిలో మనం ఉన్నాము. వాటిని తక్షణమే మనం తీర్చవలసిన అవసరం ఉంది. ఈ నాడు ఈ డ్రిప్ ఇరిగేషన్ ఎవరు ఏర్పాటు చేశారో వారు 3 సంవత్సరాల నుంచి వారు బాధ పడుతున్నారు. కొన్ని కోట్ల రూపాయల వెచ్చించినా ఈ సబ్సిడీలోని వ్యత్యాసం మూలంగా వారికి రావలసిన డబ్బు మాకు రావడం లేదు. మాకు వడ్డీ పెరుగుతున్నదని వారు చెబుతున్నారు. కాబట్టి దాదాపు ఇప్పుడు రూ. 1120 కోట్లు కేటాయించాము. అందులో 50 శాతం సబ్సిడీ ఇస్తున్నాము. రూ. 560 కోట్లు ఈ రోజు నాబార్డ్ ఇస్తున్నది . మిగతా రూ. 560 కోట్లు బ్యాంకు నుంచి అప్పు ఇప్పిస్తున్నామని మీరు చెప్పారు. దాదాపు 6 లక్షల 25 వేల ఎకరాలలో ఈ డ్రిప్ ఇరిగేషన్‌ను ఏర్పాటు చేస్తామని చెబుతున్నారు. వాస్తవం చూసినట్లయితే మనం ఈ డ్రిప్ ఇరిగేషను 1992-93 సంవత్సరం నుంచి 2002-03 వరకు చూసినట్లయితే , దాదాపు ఈ 11 సంవత్సరాలలో కేవలం 70 వేల హెక్టార్లలో మాత్రమే రాష్ట్ర వ్యాప్తంగా డ్రిప్ ఇరిగేషన్ చేయడం జరిగింది. కానీ మీరు రాబోయే ఒకటి రెండు సంవత్సరాలలో 6 లక్షల 25 వేల ఎకరాలకు చేస్తామని చెబుతున్నారు. ఇది మీరు ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పెద్దపెద్ద ఆలోచనలు చేస్తున్నారు తప్ప ఆచరణ సాధ్యంకానిదని నేను మనవి చేస్తున్నాను. కాబట్టి వీటిని పూర్తిగా డీసెంట్రలైజ్ చేసి ఎక్కడైతే ముఖ్యంగా వర్షాభావ పరిస్థితులు ఉన్నాయో, డార్క్ మండలాలు ఉన్నాయో, గ్రే మండలాలు ఉన్నాయో, దాదాపు 450 - 480 వర్షాభావ మండలాలు ఉన్నాయి. వాటికి ప్రయారిటీ ఇచ్చి ఆ ప్రకారం వాటికి డబ్బులు కూడా ఈక్వల్‌గా ఇస్తే అందరు రైతులకు సక్రమంగా అందజేసినట్లయితే అవినీతి లేకుండా మనం దీనిని చేయడానికి అవకాశం ఉంటుంది. అలాగే మనం పెద్ద ఎత్తున ఆర్డర్స్ పెట్టబోతున్నాము. కాబట్టి ఇందులో కూడా ఎలాంటి అవినీతి లేకుండా క్వాలిటీ కాంప్రమైస్ లేకుండా మనం డ్రిప్ ఇరిగేషన్ తీసుకుని రావాలి. ముఖ్యంగా 60 శాతం మెట్ట రైతులకు ఇది ఒక గొప్ప మేలు కలుగ జేస్తుందని మనవి చేస్తున్నాను. అలాగే ఫీల్డ్ కవరేజ్ పెరుగుతుంది. గ్రీనరీ కవరేజ్ పెరిగే అవకాశం ఉంది కాబట్టి హార్టీకల్చర్‌ను పెద్ద ఎత్తున ప్రోత్సహించాలి. డ్రిప్ ఇరిగేషన్‌ను పెద్ద ఎత్తున ప్రోత్సహించాలి. తప్పులు జరగకుండా చూడవలసిన అవకాశం ఉంది. దాని తర్వాత రేపు మార్చి తర్వాత రాబీ పంట అయిపోతుంది. కాబట్టి దాని తర్వాత కరెంటు ఇవ్వబోమని మీరు చెబుతున్నారు. మీరు ఫీల్డ్ క్రాప్స్‌కు కరెంటు ఇవ్వకపోయినా ఎవరూ బాధ పడరు. ఎలాంటి ఇబ్బందీ ఉండదు. కానీ ఈ రోజు ఉన్న తోటలు ఏమి కావాలి? ప్రతి తోటకూ

ఏర్పాటుగా ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయబడలేదు. ఈరోజు మామిడి, ఆరంజ్ మొదలైనవి అనంతపురం జిల్లాలో మడకశిర, రాయదుర్గం, కళ్యాణదుర్గం, హిందూపురం వంటి ప్రాంతాలు కొంచెం చల్లగా ఉండే ప్రాంతాలు ఆ ప్రాంతాలలో చాలా చోట్ల అరేకా చెట్లు చాలా పెద్ద ఎత్తున ఉన్నాయి. కాబట్టి వాటికి వారం పది రోజులు నీరు ఇవ్వకపోతే పంటంతా ఎండిపోతుంది. ఆరెంజ్‌కి కూడా వారం, పది రోజులు నీళ్లు ఇవ్వకపోతే తోటలు ఎండిపోయే పరిస్థితి ఉంది. నేడు మామిడి కాయ వస్తున్నది. నీరు లేకపోయినట్లైతే , కాయల సైజు పెరగదు, వెయిట్ రాదు. తోట యజమాని నష్టపోతాడు. కాబట్టి మీరు ఫీల్డ్ క్రాప్‌లకు నీరు ఇవ్వడంలో నియంత్రించినా ఫర్వాలేదు. తోటలకు మాత్రం 9 గంటలూ కరెంటు ఇవ్వాలి. ఎందుకంటే వర్షాభావ పరిస్థితులలో పోయిన సంవత్సరం కూడా గ్రౌండ్ వాటర్ తగ్గిపోయింది. దీనిని దృష్టిలో పెట్టుకుని కరెంటు ఇవ్వవలసిందిగా మనవి చేస్తున్నాను.

పశు సంవర్ధక శాఖలో చూసినట్లయితే మెట్ట ప్రాంతాలలో, మన రాష్ట్రంలో దాదాపు రెండు కోట్ల పశు సంపద మనకు ఉంది. పోయిన సంవత్సరం, ఈ సంవత్సరం కూడా వర్షాభావం కరువు ఏర్పడింది. నీరు లేక మనకు చాలా ఇబ్బందిగా ఉంది. మొన్న ప్రభుత్వం ఇచ్చిన కరువు నివేదికలో రాష్ట్రంలో 19 లక్షల మిలియన్ టన్నుల గడ్డి ఈ రోజు డెఫిసిట్ ఉందని వారు తెలియజేశారు. అలాంటి సందర్భంలో మేము గ్రామానికి పోయాము. నేను గ్రామానికి వెళ్లినపుడు ఒకామె నన్ను ఈ విధంగా అడిగింది. ' అయ్యా పశువులకు మేత , త్రాగడానికి నీరు కావాలి. ఎన్ని మార్లు అడిగినా మీరు దాని గురించి పట్టించుకోవడం లేదు. ఏమిటి సంగతి ' అని అడిగింది. ఆమె ఇంకోటి కూడా అంది. ఏమందంటే, ముఖ్యమంత్రి గారికి ఓట్లంటే చాలా ప్రేమ. ఈ మధ్య వారు కలెక్టర్స్ కాన్ఫరెన్స్ పెట్టినపుడు మీరు కనుక బాగా పని చేయకపోతే నాకు ఓట్లు పోతాయి ' అంటున్నారు. ఎవరైనా కలెక్టరుకు మీరు పని చేయకపోతే నా ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందన్న మాట చెప్పాలి. కానీ మీరు పని చేయకపోతే నాకు ఓట్లు పోతాయి అన్న స్థాయిలో ముఖ్యమంత్రి గారు ఉన్నారు.

డా. ఎన్. జనార్ధన రెడ్డి :- అధ్యక్షా, గౌరవనీయులైన చిన్నారెడ్డిగారు మాట్లాడుతూ, కలెక్టర్‌లతో మాట్లాడుతూ ఓట్లు పోతాయని మేము అన్నామనడం సరియైంది కాదు. వాస్తవానికి ఆయనే ఏదో ఊహించుకుని మాట్లాడుతున్నారు. అది కరెక్ట్ కాదు. ఈనాడు కరువు విషయంలో ఏ ప్రభుత్వాలూ చేపట్టని విధంగా మేము చర్యలు చేపట్టడం జరిగింది. పశువులకు నీళ్ల ఇవ్వడానికి మేము మా జిల్లాలలో దాదాపు 800 గ్రామాలలో సోర్సెస్ ఐడెంటిఫై చేసి తొట్లు కట్టించడానికి దాదాపు రూ.10,000 చొప్పున ఖర్చు పెట్టడం జరిగింది. పశుగ్రాసానికి ఎక్కడా ఇబ్బంది లేదు. ఈనాడు క్యాటిల్ క్యాంప్స్ నిర్వహించడానికి సిద్ధంగా వున్నాము. ఈ విధంగా సత్యదూరమైన ప్రకటనలు చేయవద్దని వారిని కోరుతున్నాను. చంద్రబాబు నాయుడు గారు చేపట్టిన, చేస్తున్న కార్యక్రమాల వల్ల మాకు ఏమైనా అధికారం ప్రజలు ఇస్తారు కాని, మీరు చేస్తున్న సత్యదూరమైన ప్రచారాలూ, మాటలతో జరిగేదేమీ వుండదు.

మ.1.30

డా. జి. చిన్నారెడ్డి : ముఖ్యమంత్రిగారు మొన్న కలెక్టర్సు కాన్ఫరెన్సులో మీరుపనిచేయకపోతే ఓట్లు పడతాయా అని అనలేదా ?

(అంతరాయం)

మనుష్యులకు ఓట్లు ఉన్నాయి కాబట్టి పనికి ఆహార పథకం అంటున్నారు. గ్రామగ్రామానికి నీరు అంటున్నారు, రైతుకు కరువు సహాయం అంటున్నారు. పశువులగురించి ఏమి మాట్లాడడం లేదు. మా పశువులకు ఓట్లు లేవు కాబట్టి వాటి గురించి

మాట్లాడడం లేదని కొద్దోగొప్పో చదువుకున్న మహిళ ఈ ఆలోచన చేస్తావుంది. అందుకని ఓట్లు వుంటేనే పనిచేస్తారు, ఓట్లు లేకపోతే పనిచేయరు అనే భావన తెలుగుదేశం ప్రభుత్వం, ఆ పరిస్థితిలలో వుందనే మాట భావన వచ్చింది.

(షేమ్, షేమ్ అని కాంగ్రేస్ సభ్యుల నుంచి నినాదాలు)

మానవతా దృక్పదంతో మనకు పశు సంపద గొప్ప సంపద, ఆ సంపదను కాపాడుకోవలసిన అవసరం వుంది. వాటికి కావలసిన పశుగ్రాసం, మంచినీరు ఇవ్వవలసిన అవసరం వుందని సవినయంగా మనవిచేస్తున్నాను. ఈ రాష్ట్రంలో వెటర్నరీశాఖ చాలా అన్యాయంగా వుంది. ఈ రాష్టంలో మొత్తం వెటర్నరీ డాక్టర్సు శాంక్షన్డు స్ట్రెంథ్ 2011 పోస్టులు వుంటే అందులో 600 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మహబూబ్‌నగర్ జిల్లాలో 103 శాంక్షన్ పోస్టులు ఖాళీగా 62 పోస్టులు ఉన్నాయి కేవలం 41 మంది మాత్రమే పనిచేస్తున్నారు. రాష్ట్రంలో ప్రాంతాల వారిగా వస్తే కోస్తా ఆంధ్ర ప్రాంతంలో 799 పోస్టులు వుంటే 154 పోస్టులు ఖాళీగా ఉన్నాయి, రాయలసీమ ప్రాంతంలో 407 పోస్టులు వుంటే 87 పోస్టులు ఖాళీగా ఉన్నాయి, తెలంగాణా ప్రాంతంలో 820 పోస్టులు వుంటే 360 పోస్టులు ఖాళీగా ఉన్నాయని మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొనివస్తున్నాను. వెనుకబడిన ప్రాంతంలో ఈ రోజు పాల ఉత్పత్తి పైన, గొర్రెల పెంపకంపైన, కోళ్ల పరిశ్రమ పైన ఎక్కువగా ఆధారపడి ఉన్నారు. పంటలేకపోయినా, పొలం నుంచి ఎలాంటి ఆదాయం లేకపోయినా వీటిపైన ఆధారపడే ప్రయత్నం చేస్తావుంటే ఇలాంటి మెట్ట ప్రాంతాల లోపలనే ఎక్కువ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. చాలా సార్లు చెప్పడం కూడా జరిగింది. ఈరోజు 350 మంది చదువుకున్న వెటర్నరీ డాక్టర్సు ఎన్‌రోల్ అయి ఉన్నా కూడా రిటైర్డు అయిన వెటర్నరీ డాక్టర్సునే మేము తీసుకుంటాము అనే మాట చెబుతున్నారు. శాంక్షన్ అయిన మొత్తం పోస్టులకు ఈ అసెంబ్లీలో బడ్జెటు కేటాయింపు చేస్తున్నాము. పోస్టులను భర్తీ చేయకుండా బడ్జెటు కేటాయింపులు సద్వినియోగం చేయకుండ పోతున్నారు. రిటైర్డు ఎంప్లాయిస్‌ను తీసుకోవద్దని ఏప్రియల్, 1999లో జి.ఒ. ఇవ్వడం జరిగింది.
ఆ నాడు నిరుద్యోగ యువకులకు ఆశపెట్టడానికి ఎన్నికల ముందు మీకే అవకాశం ఇస్తామని చెప్పినారు. మళ్లీ రిటైర్ అయిన డాక్టర్సును తీసుకొచ్చి చుట్టు ప్రక్కల 3,4 ఆసుపత్రులలో ఒక్కరినే ఇన్‌చార్జ్ చేస్తే ఎంతవరకు న్యాయం అని సవినయంగా మనవిచేస్తున్నాను. 600 పోస్టులకు 350 మంది చదువుకున్న నిరుద్యోగ యువకులు అందుబాటులో ఉన్నారు, వాళ్లకి తక్షణమే ఉద్యోగావకాశాలు కల్పించవలసిన అవసరం వుంది. వెటర్నరీ డిస్పెన్సరీస్ బడ్జెటు ఎలాట్‌మెంటు ఎంత అద్వాన్నంగా వుందో ఎక్కడిపోయినా కూడా మందులు దొరకవు, డాక్టరు వుంటే మందులు లేవు, మందులు వుంటే డాక్టరు లేని పరిస్థితి. గ్రామీణ ప్రాంతాలలో రూరల్ లైవ్ స్టాక్ యూనిట్ వుంది. కాంపౌండర్ వుండే ఆసుపత్రికి సంవత్సరానికి 9 వేల రూపాయలు ఇస్తున్నారు. ఈ 9 వేల రూపాయలకు ఏమి వస్తుంది. వెటర్నరీ డాక్టరు వుండే ఆసుపత్రికి సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తున్నారు. Earthwhile తాలుకా హెడ్ క్వార్టర్సులో ఆసుపత్రికి సంవత్సరానికి 40 వేల రూపాయలు ఇస్తున్నారు. ఇది ఎప్పుడో 10,12 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన బడ్జెటు దీనిని పెంచుకోకపోవడం వల్ల ఈ రోజు కావలసిన మందులు, వ్యాక్సిన్, టీకాలు ఏవీ దొరకకుండా పోతున్నాయి, తక్షణమే బడ్జెటు పెంచవలసిన అవసరం వుందని చెప్పి మనవిచేస్తున్నాను. గాలికుంటు వ్యాధికి ఎలాంటి వ్యాక్సిన్ కాని మందులు కాని దొరకడం లేదు. గొర్రెలకు కావలసిన వ్యాక్సిన్ ఎక్కడకు పోయినా దొరకుండాపోతున్న విషయం వందలాది వేలాది గొర్రెలు చనిపోవడం జరుగుతావుంది. గడ్డి విత్తనాల పేరుతో పి.సి. 23 విత్తనాలు సరఫరా చేస్తున్నారు. ఈ విత్తనం సబ్సిడీ క్రింద 2,3 కోట్ల రూపాయలు విడుదల చేసి విత్తనాలు సప్లయి చేస్తున్నారు. అది కూడా పూర్తి నాసిరకం విత్తనాలు సప్లయి చేస్తున్నారు. అంటే గడ్డి విత్తనాలు మొలకెత్తని పరిస్థితి మన రైతు చూస్తున్నాడు. ఆదరాబాదరాగా కొనడంవల్ల క్వాలిటిపై కంట్రోల్ లేక రైతు ఇబ్బంది పడుతున్నాడు, ప్రభుత్వం యొక్క డబ్బు ఖర్చు అవుతుంది అవినీతికి చోటు ఇస్తున్నాము కాని రైతుకు మాత్రం న్యాయం జరగడం లేదు. అందుకని పి.సి. 23వల్ల ఎలాంటి లాభం వుండదు ఈ విత్తనాన్ని మనం విత్‌డ్రా చేసుకోవలసిన అవసరం వుంది. ఎక్కువగా మల్టీకట్ వచ్చేటటువంటి హైబ్రీడ్స్ ఉన్నాయి. ఎస్.ఎస్.జి. ఫాడర్ జవ్వార్ విత్తనాలు మహారాష్ట్ర, పంజాబ్ ప్రాంతాల నుంచి తెచ్చుకోడానికి అవకాశం వుంది. వాటిని తెచ్చుకొని రైతాంగానికి ఇవ్వగల్గితే బాగుంటుంది. ముఖ్యమంత్రిగారు కరువుపైన చర్చ జరిగినప్పుడు సమాధానం ఇస్తూ 40 కోట్ల రూపాయలు కరువు బారిన పడిన

పశువులను ఆదుకొనడానికి గడ్డి గురించి కేటాయిస్తున్న మాట చెప్పడం జరిగింది. 40 కోట్ల రూపాయల కేటాయించినా కూడా డిపార్టుమెంటులో చలనం లేదని పేపర్లో కూడా పెద్ద, పెద్ద వ్యాసాలు వచ్చాయి. ఈ గడ్డిని తెప్పించడానికి ప్రయత్నం చేయాలి. కేంద్ర ప్రభుత్వం గడ్డి సరఫరాకు, మంచినీరు సరఫరాకు వ్యాగన్లు ఫ్రీగా ఇస్తామన్నారు. డిపార్టుమెంటులో చలనం లేకపోతే మనల్ని ప్రజలు క్షమించరనే మాట కూడా నేను సవినయంగా మనవిచేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ డయిరీ డెవలప్‌మెంటు కార్పొరేషన్ పరిస్థితి గురించి మీకు పెద్దగా చెప్పవలసిన అవసరం లేదు. ఈరోజు హెరిటేటీని పెంచాలనే ఉద్దేశ్యంతో డయిరీ డెవలప్‌మెంటు కార్పొరేషన్‌ను పూర్తిగా నాశనం చేశారు. చిత్తూరు డయిరీకి ప్రపంచంలోనే గొప్పగా పేరుండేది ఈ రోజు పూర్తిగా మూలపడిందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. 5 శాతం వెన్న ఉన్న పాలకు 8 రూపాయల ధర కూడా ఇవ్వడం లేదు. 10 శాతం వెన్న ఉన్న పాలకు 12 రూపాయలని చెబుతున్నారు. రైతుకు మాత్రం 8,9 రూపాయలకు మించి ఇవ్వడం లేదు. పాల సేకరణ లక్ష్యం చాలా చోట్ల తగ్గించడానికి ప్రయత్నం చేస్తున్నారు. త్రాగే మినరల్ వాటర్ బాటిల్ 10, 12 రూపాయల వుంటే లీటరు పాలు అమ్మితే 8,9 రూపాయల రాని పరిస్థితి వుంది. చాలా దయనీయమైన పరిస్థితిని రైతాంగం ఎదుర్కొంటున్న విషయాన్ని మీ ద్వారా మనవిచేస్తున్నాను. మార్కెటింగ్ డిపార్టుమెంటులో దాదాపు సంవత్సరానికి 250 కోట్ల రూపాయలు ఆదాయం వుంటుంది. మార్కెటింగ్ డిపార్టుమెంటులో వచ్చే డబ్బు రైతు సంక్షేమానికి కాకుండా అనేక ఇతర కార్యక్రమాలకు డైవర్టు చేయడం జరుగుతోంది. భూసారా పరీక్ష ప్రయోగశాలలను 56 పరీక్షా కేంద్రాలను మార్కెట్ యార్డులలో ఏర్పాటు చేసుకోవడం జరిగింది. 6కోట్ల రూపాయల ఖర్చు పెట్టి కావలసిన సామగ్రి కొనుక్కోవడం జరిగింది. కాని పరిక్ష చేసే ఫీల్డుస్టాఫ్ లేకపోవడంవల్ల అవి అన్నీకూడా వృధాగా పడిఉన్నాయి. అందుకని భూసారా పరిక్షా ప్రయోగశాలలను వ్యవసాయ డిపార్టుమెంటు ఆధ్వర్యంలో మనం నిర్వహిస్తే బాగుంటుదనే మాట కూడా మనవిచేస్తున్నాను.

మ.1.40

అదేవిధంగా మెట్టప్రాంతంలో ఉండే రైతాంగానికి ఉపయోగపడేవిధంగా విద్యుచ్ఛక్తి ఇవ్వాలి. అందుకు అవసరమైన సబ్సిడి ఇవ్వాలి. మెట్టప్రాంతాల్లో బోరుబావులద్వారా వ్యవసాయం చేసుకునే రైతుకు రూ.2000 కరెంట్ బిల్లు వస్తోంది. మార్కెటింగ్ డిపార్ట్‌మెంట్‌కు రైతు చెల్లించిన డబ్బును ఇందుకొరకు కేటాయించి కరెంట్ బిల్లులలో రాయితీలు ఇవ్వటానికి ప్రయత్నించాలి.

మత్స్యశాఖ విషయానికి వస్తే మన రాష్ట్రానికి సుమారు వెయ్యి కిలోమీటర్ల కోస్టల్ లైన్ ఉన్నది. ఇన్‌ల్యాండ్ ఫిషింగ్‌కుగాని, ఫ్రెష్ వాటర్ ఫిషింగ్‌కుగాని చాలా గొప్పఎత్తున అవకాశం ఉన్నది. ఈ శాఖకు చేయూతనిచ్చి ముందుకుతీసుకుపోయినట్లయితే ఫారిన్ ఎక్స్ఛేంజ్ కూడా వస్తుంది. ప్రాన్ కల్చర్‌ను ఇంప్రూవ్‌చేసినట్లయితే ఎక్స్‌పోర్టింగ్ ద్వారా ఫారిన్ ఎక్స్ఛేంజ్ రావటానికి అవకాశం ఉంది. ప్రభుత్వం మత్స్యకారుల కొరకు స్థలాలు, ఇళ్లు కేటాయించాలి. 'ఆదరణ' పేరుతోనే కాకుండా ప్రభుత్వం ముందుకువచ్చి నెట్స్ కూడా వారికి ఇప్పించాలి. ప్రమాదభీమా కూడా వారికి పూర్తిస్థాయిలో కల్పించాలి.

పట్టుపరిశ్రమ విషయానికి వస్తే 'సెరికల్చర్' ను 'సిరికల్చర్' అన్నారు. ఈరోజు 'సిరి' లేదు 'కల్చర్' లేదు. ఏదైనా 'కల్చర్' ఉందంటే అది 'కరప్షన్ కల్చర్' తప్ప మరొకటి కాదు. అది అవినీతిమయం అయిపోయినది. బయట ఎవరైనా ఉద్యోగి తమ శాఖలో తప్పులు జరుగుతున్నాయని చెబితే డిపార్ట్‌మెంట్‌నుండి గెంటివేస్తున్నారు. రాష్ట్రంలో 1.20 లక్షల ఎకరాల్లో మలబరీ తోటలు ఉన్నాయని చెబుతున్నారు. వాస్తవంగా ఫీల్డ్‌లో సుమారు 50,000కు మించిలేవు. అనంతపురంలో 20,000, చిత్తూరులో 15,000, మిగిలిన అన్ని జిల్లాల్లో కలిపి సుమారు 10,000 ఎకరాల్లో మాత్రమే ఈ సెరికల్చర్ ఉన్నది. 1.20 లక్షల ఎకరాల్లో ఉన్నట్లు తప్పుడు గణాంకాలు చెప్పడం జరుగుతోంది. సెరికల్చర్‌ను పెంచుకోవటానికి చాలా అవకాశం ఉన్నది. ఒక్క ఎకరం సెరికల్చర్ ఉంటే కుటుంబంలో ఉండే అయిదుమందికి సంవత్సరం పొడుగునా పని దొరుకుతుంది. ఒక ఎకరాకు కనీసం రూ.25,000 పొందే అవకాశం ఉన్నది. సెరికల్చర్‌ను ఇంప్రూవ్‌చేయటానికి డ్రిప్ ఇరిగేషన్‌ను ఇస్తున్నామని ముఖ్యమంత్రిగారు అన్నారు. తక్కువ నీటి లభ్యత ఉన్నచోట్ల ఈ డ్రిప్ ఇరిగేషన్ సహాయంతో సెరికల్చర్‌ను ప్రోత్సహిస్తే చిన్న, సన్నకారు రైతులకు

లాభం ఉంటుంది. అనంతపురం జిల్లాలో చాలా గొప్పగా సెరికల్చర్ జరుగుతోంది. సిమిలర్ కండిషన్స్‌లో ఉన్న మహబూబ్‌నగర్‌లో ఏమీ జరగడం లేదు. ఈవిధంగా వర్షాభావ పరిస్థితులు ఎక్కువగా ఉన్న జిల్లాలలో సెరికల్చర్‌ను ఎక్కువగా అభివృద్ధిచేయటానికి ప్రయత్నించాలి. హైదరాబాద్‌కు దగ్గరలోనే ఉన్న మహబూబ్‌నగర్ జిల్లా అభివృద్ధికి నోచుకోలేదు. దానికి అనేక కారణాలు ఉన్నాయి. వాటన్నింటినీ అధిగమించి సెరికల్చర్‌ను డెవలప్‌చేయాలి. ఈ డిపార్ట్‌మెంట్‌లో ఉండే అడిషనల్ డైరెక్టర్ బి. వెంకటేశ్వర్లు గారు దాదాపు రూ.18 కోట్ల అవినీతికి పాల్పడ్డారని గతంలో రిపోర్ట్స్ వచ్చాయి. విజిలెన్స్ కమిషన్ రిపోర్ట్ కూడా ఇచ్చింది. వారిని సస్పెండ్ చేశారు. మరలా రీఇన్‌స్టేట్ చేశారు. కనీసం వారిని అక్కడనుండైనా తప్పించటానికి ప్రయత్నించటంలేదు. అవినీతి చాలా పెద్దయెత్తున జరుగుతోంది. సెరికల్చర్ డెవలప్‌మెంట్ కోసం కేంద్రప్రభుత్వం గ్రాంట్ ఇస్తున్నది. కేంద్రప్రభుత్వంద్వారా ఇచ్చే గ్రాంట్, బీద రైతులకు ఉపయోగపడాల్సింది గ్రాంట్ కేవలం అధికారులు బాగుపడటానికే ఉపయోగపడుతోంది. పేపర్లలో అనేక వార్తలు, ప్రకటనలు వస్తున్నాయి. ''పట్టుపురుగులను డబ్బుగా మార్చేసుకుంటున్నారు'', వెంకటేశ్వర్లు పేరుమీద వచ్చింది. ''సెరికల్చర్‌లో అవినీతి పంట''. ఇంత పెద్దయెత్తున రిపోర్ట్స్ వచ్చినా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తోంది. వీరి మీద చర్యలు తీసుకోకపోవడటంవల్ల ప్రభుత్వానికి, మంత్రులకు కూడా ఇందులో వాటా ఉందనే మాట బయటకు వస్తోంది. ఇటువంటి తప్పుడు సంకేతాలు బయటకు పంపకూడదు. ట్రాన్స్‌పరెంట్‌గా ఉంటామని, అవినీతికి ఆమడదూరంలో ఉంటామని ప్రభుత్వం చె బుతోంది. వారిమీద చర్యలు తీసుకుంటేనే ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం కలుగుతుంది.

కోఆపరేషన్ డిపార్ట్‌మెంట్ చాలా నాన్‌కోఆపరేటివిగా ఉంది. 1994లో నేను అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన తరువాత సింగిల్‌విండోకు పోటీచేసి గెలిచాను. అప్పుడు నా టర్మ్ 3 సంవత్సరాలు మాత్రమే. ఆ మూడు సంవత్సరాలు తరువాత 5 సంవత్సరాలకు, అనగా 2000 సంవత్సరం వరకు పొడిగించబడింది. 2003 వస్తున్నప్పటికీ ఇప్పటికీ ఎన్నికలు మాత్రం జరగటంలేదు. కారణం నేను చెప్పగలను, మీరు చెప్పలేరు. ఈనాడు రైతులు ఓట్లు వేయాలి. మీరు రైతాంగానికి ఏవిధమైన సహాయం చేయటంలేదు కాబట్టి రైతులవద్దకు వెళ్లినా వారు ఓట్లు వేయరని ఎన్నికలు జరపటంలేదు.

అవినీతి గురించి ముందు మాట్లాడిన పెద్దలు చెప్పారు. ఆప్కాబ్ ఛైర్మన్ జనార్దనరావుగారు, డి.సి.సి.బి. బ్యాంక్‌లలో ఏమిజరుగుతుందో అందరకు తెలుసు. కోఆపరేటివ్ బ్యాంక్స్‌లో అప్పు మాత్రం వద్దనే పరిస్థితిలో రైతులు ఉన్నారు. రూ.5000 అప్పుతీసుకోవాలంటే 3, 4 నెలలు తిరగటంతోపాటు రూ.1500 వరకు ఖర్చుపెట్టాలి. అంత అవినీతి అక్కడ ఉంది. రామకృష్ణారెడ్డిగారు మాట్లాడుతూ చెప్పారు. ఎవరైనా డబ్బున్న వ్యక్తి క్రొత్త మోడల్ కారు కొనాలంటే 4% వడ్డీకి ఇస్తాము, 3.5% వడ్డీకి ఇస్తామని ఆయన వెంటపడి తిరుగుతున్నారు. అదే గ్రామీణప్రాంతంలో ఉండే రైతు ఒక ట్రాక్టర్ కొనాలంటే 18% తీసుకుంటారు తప్ప తగ్గించటంలేదు. వ్యవసాయంపైన, రైతులపైన ఎంతో ప్రేమ చూపిస్తున్నామని చెబుతున్నారు. ఈ సంవత్సరం మనకు కరువు వచ్చింది. ఈ దేశంలో ఉండే 12, 13 రాష్ట్రాలను కరువు రాష్ట్రాలుగా ప్రకటిస్తున్నామని, కరువు రాష్ట్రాల్లో వడ్డీ మాఫీ చేస్తామనే మాట కేంద్రం చెప్పగానే మేమంతా సంతోషపడ్డాము. అయితే ఆ సంతోషం ఎంతోసేపు నిలువలేదు. ఆ వడ్డీని 5 భాగాలుగా విభజించి సంవత్సరానికి 20% చొప్పున చెల్లించాలని ఇప్పుడు చెబుతున్నారు. కేంద్రప్రభుత్వం మొదట ప్రకటించిన దాని ప్రకారం మన రాష్ట్రానికి రూ.2,500 కోట్ల రాయితీ రావటానికి అవకాశం ఉండగా మార్పు చేసినదానివల్ల కేవలం రూ.20 కోట్ల లాభం మాత్రమే మన రాష్ట్రానికి ఒనగూరింది.

రైతాంగంనుండి వసూళ్లు ఎంత విపరీతంగా చేస్తున్నారంటే రైతులు గ్రామాల్లో ఉండే పరిస్థితే లేదు. మీరు వసూళ్లు చేయకపోతే, మీ టార్గెట్స్ ఎఛీవ్ చేయకపోతే మీకు జీతాలు లేవని కోఆపరేటివ్ బ్యాంక్స్ యాజమాన్యం వారికి చెబుతున్నారు. ప్రభుత్వం అసెంబ్లీలో చెబుతున్నది ఒకటి, ఉపన్యాసాలలో చెబుతున్నది ఒకటి, చేసేది మరొకటి. ఫీల్డ్‌లో వారు చెప్పిన దానికి భిన్నంగా జరుగుతున్నది. రైతును ఇబ్బందిపెట్టవద్దు. రేపటి రోజున వర్షాలుపడితే పంట వచ్చిన తర్వాత తప్పకుండా

వసూలుచేసుకోండి. రైతు కరువులో కొట్టుమిట్టాడుతున్నాడు. తినడానికి తిండి లేదు. కుటుంబాన్ని పోషించుకునే పరిస్థితులు కూడా లేవు. బలవంతపు వసూళ్లవల్ల రైతుకు ఆత్మహత్య తప్ప వేరేది శరణ్యం లేకపోయినది. వన్ టైమ్ సెటిల్‌మెంట్ మార్చ్ 30వ తేదీతో ముగుస్తుంది. దీనిని కనీసం వచ్చే సంవత్సరానికి పొడిగించండి. తినటానికి రైతువద్ద ఏమీ లేదు. అటువంటి రైతును మార్చ్ 30వ తేదీ లోపల కట్టమంటే కట్టే పరిస్థితిలో లేడు. తనవద్ద ఉంటే కట్టగలడు. వచ్చే వర్షాకాలం బాగుంటే అప్పుడ తిరిగి వారివద్దనుండి రాబట్టుకోవచ్చు.

కోఆపరేటివ్ సెక్టార్‌లో చార్మినార్ బ్యాంక్, కృషి బ్యాంక్ వంటి అర్బన్ బ్యాంక్‌లు వైట్ కాలర్ నేరాలకు పాల్పడుతున్నాయి. చాలామంది మధ్యతరగతి కుటుంబీకులు కష్టపడి, చెమటోడ్చి సంపాదించిన డబ్బును ఈ బ్యాంక్‌లలో దాచుకుంటే సెక్యూరిటీ లేకుండా, బోగస్ సెక్యూరిటి తీసుకుని పెద్దపెద్దవారికి కోట్లాది రూపాయల అప్పులిచ్చి దివాళా తీశాయి. ఇటువంటి వైట్ కాలర్ క్రైమ్స్ అరికట్టాలి.

సివిల్ సప్లైస్ డిపార్ట్‌మెంట్ విషయానికొస్తే వారు బాధ్యత పూర్తిగా మరచిపోయారు. వాస్తవానికి పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌ను ఆనాటి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీగారు 20 సూత్రాల పథకంలోభాగంగా తీసుకొనిరావటం జరిగింది. అటువంటి సిస్టమ్‌ను పూర్తిగా తుడిచిపెట్టటానికి ఈ ప్రభుత్వం కంకణం కట్టుకున్నది. రేషన్ కార్డ్‌ల విషయంలో ముఖ్యమంత్రిగారు చాలా గర్వంగా చెప్పుకుంటారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉండేవారు దేశం మొత్తంలో 26% ఉండగా మన రాష్ట్రంలో కేవలం 11% మాత్రమే ఉన్నారని వారు మనవిచేస్తున్నారు.
మ. 1.50

మన రాష్ట్రంలో ఇచ్చిన తెల్లకార్డులు దాదాపు 98 లక్షలకు పైబడి వుండగా వాటిని ప్రపంచ బ్యాంకు వత్తిడి మేరకు కూపన్ల పేరుతో పూర్తిగా తగ్గించివేయడం జరిగింది. కూలీలు పనుల కోసం వలస వెళ్లితే ఆ కార్డును క్యాన్సిల్ చేసేసి మళ్లీ వచ్చి అడిగితే ఇవ్వకుండా వుంటున్నారు. ఈవిధంగా సగానికి సగం తెల్ల కార్డులను ప్రపంచ బ్యాంకు షరతుల మేరకు కూపన్ల పేరుతో తగ్గించడం జరిగింది. కాబట్టి పనుల కోసం వలస వెళ్లి మళ్లీ తిరిగి వచ్చిన బీద కుటుంబాల వారికి తెల్ల కార్డులను తిరిగి ఇవ్వవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను. ఇక కిరసనాయిల్ ధర చూసినట్లయితే లీటర్ మూడు రూపాయల చొప్పున మన రాష్ట్రంలో దొరికేది. అదే ధర వద్ద దాదాపు ఐదారు సంవత్సరాల పాటు నిలకడగా వున్నది. కాని ఈ మధ్య కాలంలో దాని ధర ఒక్కసారిగా రు.9.25 పైసల నుండి రు.9.50 పైసలకు చేరుకుంది. ఈ ధరకు కిరసనాయిల్ కొనడానికి బీద ప్రజలకు ఏవిధంగా సాధ్యమవుతుందో ప్రభుత్వం ఆలోచించాలి. ఎందుకంటే ఈనాడు కరెంటు కోత వల్ల విద్యార్థులు దీపాలు పెట్టుకొని చదువుకోవడానికి గాని, ఇళ్లల్లో వంట చేసుకోవడానికి గాని ఈ కిరసనాయిల్ అందరికీ అత్యవసర వస్తువుగా మారిపోయిన ఈ పరిస్థితుల్లో ఇంత ధర పెట్టి కొనడానికి సామాన్య, మధ్య తరగతి మరియు బీద ప్రజలకు ఎంతో కష్టంగా మారింది. అందువల్ల ఈ సామాన్య, మధ్య తరగతి మరియు పేద ప్రజలను దృష్టిలో పెట్టుకుని వారికి సహాయం అందించడానికి ఈ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌ను పెద్దయెత్తున స్ట్రెంగ్తెన్ చేయవలసిన అవసరముంది. ఈ సిస్టమ్ ద్వారా ఈ వర్గాలకు మరీ ముఖ్యంగా బిలో పావర్టీ లైన్‌లో వున్న వారికి సహకరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఈనాడు వ్యవసాయాన్ని పక్కన పెడదాము, వ్యవసాయంపై ఆధారపడకుండా ఇతర రంగాలపై దృష్టి పెడదామని ప్రభుత్వం ఏదైతే చెబుతున్నదో ఆ మాట సరియైనది కాదు. మనకు ఒక సేయింగ్ వున్నది. ఆ సేయింగ్ ఏమిటంటే "Anything can wait, but not agriculture." ఏదైనా నిలబడుతుంది కాని వ్యవసాయం నిలబడదనే మాట . దేనినైనా ఆపగలమేమో కాని వ్యవసాయాన్ని ఆపలేమనే మాట కూడా చెప్పడం జరిగింది. అదేవిధంగా దేరీజ్ నో కల్చర్ వితౌట్ అగ్రికల్చర్ అనే మాట కూడా వుంది. కాబట్టి మన కల్చర్ అగ్రికల్చర్ అని కూడా గర్వంగా చెప్పుకోవలసిన అవసరముంది. ఈ సభలో దాదాపు 90 శాతానికిపైగా

సభ్యులు వ్యవసాయ కుటుంబం నుండి వచ్చిన వారే వుంటారు. ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్న వ్యవసాయదారుణ్ణి ఆదుకోకుండా చూస్తు వూరుకుంటే మనందరినీ క్షమించరు. ఈ రోజు రైతు అప్పుల్లో పుట్టి, అప్పుల్లో పెరిగి, అప్పుల్లోనే చస్తున్నాడు. ఆ అప్పులనే తమ వారికి వారసత్వంగా ఇస్తున్నాడు. అలాంటి పరిస్థితుల్లో వున్న వ్యవసాయదారుణ్ణి ఆదుకోవడానికి ప్రభుత్వం పెద్ద పెద్ద పథకాలను తీసుకురావలసిన అవసరముంది. ఆ విధంగా తీసుకువస్తేనే దాదాపు 70 శాతానికి పైగా ప్రజలు ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసిన వారమవుతామని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ డిమాండ్ల మీద చర్చించడానికి అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను. జైతెలంగాణా.

MR. DEPUTY SPEAKER: The House is adjourned to meet again at 8.30 a.m. tomorrow, the 21st March, 2003.

(The House adjourned at 1.53 p.m. to meet again at 8.30 a.m. on Friday, the 21st March, 2003)